దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు గాలి నాణ్యత క్షీణిస్తుంది. గాలి నాణ్యత వాతావరణ అంచనా పరిశోధన వ్యవస్థ (సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్కాస్టింగ్ అండ్ రీసెర్చ్-సఫార్) రియల్ టైమ్ డేటా ప్రకారం గాలి నాణ్యత సూచిక (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ - ఎక్యూఐ) 21 అక్టోబర్ ఉదయం 8 గంటలకు 317 వద్ద ఉంది. గాలి నాణ్యత చాలా పేలవమైన స్థితిలో ఉందని దీనర్థం. ఊపిరితిత్తులను అడ్డుకుని అనేక వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ ధూళి కణాలు పర్టిక్యులేట్ మీటర్ (పిఎం) 2.5 స్థాయి 306గా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో ఢిల్లీ రోజువారీ సగటు ఎక్యూఐ చాలాపేలవమైన స్థితిలో ఉంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి)అంచనా వేసింది. ఎక్యూఐ అనేది ఒక ప్రాంతంలో గాలి నాణ్యతను తెలియజేసే సూచిక. ఇది ఆ ప్రాంతంలో ఉండే గాలి ఎంత కలుషితమై ఉందనే విలువను తెలియజేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువల బట్టి తెలుసుకోవచ్చు. గాలిలోఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవటం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు. వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తించబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతాప్రమాణాల ఆధారంగా వాయునాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మీటర్ (పిఎం)అనేది గణనీయమైన కాలుష్యకారకం. గాలిలో పిఎం 2.5, పిఎం 10లను కొలవటం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు ఉండే కణాల సాంద్రతను తెలియజేస్తుంది. 2.5 మైక్రోన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను పిఎం 2.5అని, 10 లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాలసాంద్రతను పిఎం 10అని అంటారు. ఈ కణాలు ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాల నుండి వెలువడి గాలిలో కలుస్తాయి. ఇవి గాలిలో ఘనకణాలు, ద్రవబిందువుల మిశ్రమం రూపంలో ఉంటాయి. ధూళి, పొగ, మసి వంటి కొన్ని కణాలు మన కళ్ళకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. 2021లో చట్టబద్ధమైన సంస్థగా స్థాపించబడిన వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సిఎక్యూఎం) నేషనల్ క్యాపిటల్ రీజియన్(ఎన్సిఆర్)పరిసర ప్రాంతాలలో వాయునాణ్యత నిర్వహణను పర్యవేక్షిస్తుంది. ఇది ఎక్యూఐ పరిమితుల ఆధారంగా నాలుగు దశలను కలిగి ఉంది. "పేలవమైన" గాలికి స్టేజ్ 1 (201-300), "చాలా పేలవమైన" (301-400) కోసం స్టేజ్ 2, "తీవ్రమైన" కోసం స్టేజ్ 3 (401-450), స్టేజ్4 "అతి తీవ్రమైనవి" (450కంటే ఎక్కువ)గా వర్గీకరించటం జరిగింది. వాయు నాణ్యత నిర్వహణా కమిషన్ అక్టోబర్ 22 ఉదయం 8గంటల నుండి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సిఆర్) అంతటా అక్టోబర్ 14నుండి ఉన్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్ఎపి) మొదటి దశ కార్యాచరణ ప్రణాళికతో పాటుగా పదకొండు అంశాలతో జిఆర్ఎపి రెండవ దశను కఠినంగా అమలుచేయాలని సూచించింది. దీనిలోభాగంగా జాతీయ రాజధాని ప్రాంతంలో బొగ్గు, కట్టెలు, డీజిల్ జనరేటర్ సెట్ల వాడకంపై ఆంక్షలు



విధించారు. నిర్దేశిత రోడ్లపై రోజూ యాంత్రికంగా ఊడ్చటం, నీరు చల్లటం, నిర్మాణ, కూల్చివేత స్థలాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు అమలుచేయాలి. ట్రాఫిక్‌రద్దీని తగ్గించటానికి, కీలక పాయింట్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి, ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించేందుకు పార్కింగ్ ఫీజులను పెంచనున్నారు. అదనపు బస్సు, మెట్రో సర్వీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ప్రజా రవాణాను ఉపయోగించాలని, వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించాలని, వాహన ఎయిర్ ఫిల్టర్లను క్రమం తప్పకుండా మార్చాలని, దుమ్మును ఉత్పత్తి చేసే నిర్మాణ కార్యకలాపాలను అక్టోబర్ నుంచి జనవరి వరకు పరిమితం చేయాలనిఅధికారులు సూచించారు. ట్రాఫిక్ రద్దీ పాయింట్ల వద్ద తగినంత సిబ్బందిని మోహరిస్తారు. పార్కింగ్ ఫీజులను పెంచి ప్రైవేట్ రవాణాను తగ్గించనున్నారు. బస్సు, మెట్రో సేవల ఫ్రీక్వెన్సీని పెంచారు. ఢిల్లీఎన్సిఆర్ అంతటా ఘనవ్యర్థాలు బయోమాస్‌ను బహిరంగంగా కాల్చటం పూర్తిగా నిషేధించబడింది. 97ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో అదనంగా 1,800మంది ట్రాఫిక్ సిబ్బందిని నియమించనున్నారు. కాలుష్య హాట్ స్పాట్లలో వాటర్ స్ప్రేయింగ్ పెంచటానికి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మరో 6,200 మంది కార్మికులను నియమించింది. హర్యానా, యూపి, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఢిల్లీలోకి డీజిల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయటమో లేదా పరిమితం చేయటమో చేయనున్నారు. వాటి నుండి వచ్చే ఉద్గారాలను నియంత్రించటానికి కఠిన నిబంధనలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఢిల్లీ పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో పంట వ్యర్థాలను కాల్చటం కాలుష్యానికి ప్రధానకారణం. పంట దహనానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవటంలో హర్యానా, పంజాబ్ విఫలమయ్యాయని అక్టోబర్ 16న సుప్రీంకోర్టు విమర్శించింది. ఇంకా గాలివేగం తక్కువగా ఉండటం, పండుగల సమయంలో టపాసులు పేల్చటం వంటి వివిధ కారణాలవల్ల గాలి ముఖ్యంగా విషపూరితంగా మారుతుంది. పవర్ ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్య కారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యల ద్వారా ప్రమాదకర రేణువులు ఉత్పత్తి అవుతున్నాయి. ఇంధన చెక్కముక్కలు, ఎండుగడ్డి, ఆకులు, పశువుల పేడ తడి మిశ్రమం నుండి తయారు చేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటటానికి భూమిని త్వరగా సిద్ధం చేయటానికి పంట కోత, తర్వాత అవశేషాలను కాల్చటం, బయోమాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్ ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటి వలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ఐదేళ్ళలోపు పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు, రోగనిరోధకత తక్కువగా ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమవుతారు. ఇంకా ఆటోడ్రైవర్లు, రిక్షాపుల్లర్లు, ట్రాఫిక్ పోలీసులు వంటివారికి ప్రమాదం. అలాగే వీధి వ్యాపారులపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తే విద్యార్థులు చాలా నష్టపోతారు. ఆరుబయట వెళ్లటం మానుకోవాలి. ఎన్ 95 మాస్కులు వాడాలి. ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించాలి. కారు కిటికీలను తెరవకూడదు. పరిశుభ్రమైన ఇంధనాలను వాడాలి. వంటకు బొగ్గు, కలపను ఉపయోగించకూడదు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లునాటాలి. కాగితాల నుండి డిజిటల్‌కు మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెష్‌నర్లు, డియోడరెంట్‌ల వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ఎనర్జీ స్టార్ సర్టిఫికేట్ పొందిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎంచుకోవాలి. కాలుష్య కారకాల ఉత్పత్తులను తగ్గించుకోవాలి. ●

# విషజ్వరాల ముట్టడిలో గిరిజనం!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరోపక్క కనీస వైద్య సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపు నిండ తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. భావి భారత పౌరులుగా ఎదగాల్సిన అటవీ బాలబాలికలు రేచీకటి, గ్లోకోమా, క్యాట్‌రాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారుతున్నారు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం దారిద్రం, ప్రకృతితోపాటు తోటిమానవుడి దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగో వంతు కూడా వారికి చేరడంలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు (ఐటిడిఎలు) ఏర్పాటు చేసినా ఆశించినన్ని ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ దేశంలో ఎన్నో గిరిజన గ్రామాలు రహదారి సౌకర్యాలు లేవు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సు ఎక్కనివారే కాదు, కనీసం ఈనాటి వరకు బస్సు చూడని వారెందరో ఉన్నారు. వేదికలెక్కి ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్లకోసం పాకులాడుతున్నారే తప్పనేతల్లో చిత్తశుద్ధి కన్పించడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా వైద్యం విష యంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. వాతావరణంలో ఇటీవల సంభవిస్తున్న మార్పులతో చికెన్‌గున్యా, డెంగ్యూ, డయేరియా, స్వైన్‌ఫ్లూ తదితర వ్యాధులు విజృంభించడం, పెద్దఎత్తున ఈ బారిన పడిన వారికి వైద్యసదుపాయం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. గిరిజన ప్రాంతాల్లో అంధత్వం పెరుగుతున్నదనే వార్తలు ఆందోళనే కాదు ఆవేదన కలిగిస్తున్నాయి. ఇతర విషయాలు ఎలా ఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులు అందేలా చూడడంలో ప్రభుత్వాలు నేటికీ విఫలమవుతూనే ఉన్నాయి. వాస్తవంగా 1970 ప్రాంతంలో అప్పటివరకు సాంఘిక సంక్షేమ శాఖలో ఉన్న గిరిజన సంక్షేమాన్ని విడదీసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా మూలనపడి ఉన్న హేమండర్ఫ్ నివేదికలోని సిఫారసులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటుచేశారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి యేటా ఎనిమిది వందల కోట్లతో కార్యక్రమాలు చేపట్టడం ఆరంభించారు. ఆదిలో గిరిజనప్రాంతాల్లోఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కొంతవరకు భవనాలను నిర్మించారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను ఏర్పాటు చేశారు. కానీ వారిని అక్కడికి పంపడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. గిరిజనులకు వైద్యులను అందుబాటులో ఉంచలేకపోతున్నారనే చెప్పొచ్చు. దీనికితోడు ఆయా ప్రాంతాలకు సరఫరా అవుతున్న మందుల్లో నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకో వడమే కాదు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అలాని ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. ప్రభుత్వాలు వెళ్లలేని గిరిజన ప్రాంతాల్లో వైద్య, విద్య సౌకర్యాలు కల్పించేందుకు 1977లో 'గ్రాంట్ ఇన్ ఎయిడ్ టు వలంటీర్ ఆర్గనైజేషన్ వర్కింగ్‌షెడ్యూల్డ్ ట్రైబ్స్' అనేపథకాన్ని కేంద్రప్రభుత్వం ఆనాడు అట్టహాసంగా ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఈ పథకంకింద కోట్లాదిరూపాయలు కేటాయించారు. ఇలాంటి పథకాలు ఎన్నో ఆ తర్వాత కూడా ప్రకటించారు. అయితే ఈ నిధులు దిగమింగేందుకు పుట్టగొడుగుల్లా స్వచ్ఛంద సంస్థలు పుట్టుకొచ్చాయి. అందులో సగానికిపైగా బోగస్ సంస్థలనే చెప్పొచ్చు. అధికశాతం కాగితాలకే పరి మితమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా చూసినా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉన్నది. జీవన విధానంలో సారూప్యత కన్పిస్తున్నది. భూమి వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంది. సంప్రదాయం, సంస్కృతి, తమచుట్టూ ఉన్న అడవి, వనరులతోనే పెన వేసుకొని ఉంటారు. 2001జనాభా లెక్కల ప్రకారం మన దేశజనాభాలో 8.2 శాతం (8.44కోట్లు) జనాభాఉంది. ఈ జనాభాలోనాలుగు వందల అరవై రకాల గిరిజన తెగలుండగా, వీరిలో 92 శాతంపైగా అటవీ ప్రాంతంలో వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇక అధికార లెక్కల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నితెగలకు సంబంధించిన గిరిజనులు దాదాపు యాభై, అరవై లక్షలకుపైగా ఉన్నారు. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల ప్రజాధనాన్ని గిరిజనాభివృద్ధికి వెచ్చిస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇందులో నాలుగోవంతు వారికి చేరినా ఈ పరిస్థితులు దాపురించే అవకాశం లేదు. రాజకీయాలకు అతీతంగా, వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్యం, విద్య కనీస సదుపాయాలు అందించాల్సిన బాధ్యత నేతలపైఉంది. దీనిని విస్మరిస్తేచరిత్ర క్షమించదు.

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.



సర్‌జె రొనాల్డ్స్

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

# పరీక్షల్లో అంతర్గత మూల్యాంకనానికి చోటేది?

**సి.వి.ప్రసాద్**

విద్యార్థుల మెదడులో ఉన్న నిపుణతను వెలికి తీయడం కోసమే పూర్వంనుంచి పరీక్ష విధానాన్ని గురువు ప్రయోగాత్మకతత్వాన్ని నిరూపింపచేసి, సైద్ధాంతిక వివరణ పొందేవాడు. రానురాను ఇది ప్రశ్నా, జవాబు పద్ధతికి చేరిపోయింది. దీంతో విద్యార్థుల్లో ఏం పరీక్షించాలని అనుకున్నామో అవి పరీక్షించుకోలేకపోతున్నాం. అందుకే పరీక్షా విధానంలో లోపాలు పరిశీలించి సంస్కరణలతో ముందుకు రావాల్సి ఉండగా మూసపద్ధతిలోనే పరీక్షలు జరిగిపోతున్నాయి. దీంతో విద్యార్థుల ప్రతిభాపాటవాలు శాస్త్రీయంగా గుర్తించే పరీక్షావిధానం రావాల్సి ఉంది. దీనికి తార్కాణం అత్యంత ప్రతిష్టాత్మకమైన పదవ తరగతి పరీక్షల విధానమే అని చెప్పవచ్చు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జరుగుతున్న 10వ తరగతి పరీక్షల విధానంలో అంతర్గత మూల్యాంకనానికి చోటేలేకుండాపోయింది. దీంతో బట్టివిధానంతో పోలి ఉన్న పరీక్షావిధానం అమలు అవుతూ ఉన్నది. దీంతో విద్యార్థుల్లో ఉన్న నిపుణత, నైపుణ్యాలను, తెలివితేటలను కచ్చితంగా కొలమానం చేయడానికి ప్రస్తుత పరీక్ష విధానాన్ని మార్చాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి పాఠశాలల్లో సిబిఎస్సీ పరీక్ష విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ఎస్ఎస్‌సి బోర్డు పరీక్ష విధానంలోకి ఈ విద్యాసంవత్సరం నుంచి మార్పు చేసిందే కానీ మూలాలను కదిలించలేకపోయింది. గతంలో 11వ తరగతిని ఎస్ఎస్ఎల్సిగా పిలిచేవారు. 1969 నుంచి దీన్ని ఎస్ఎస్‌సిగా మార్పుచేసి 10వ తరగతి నిర్ణయించారు. వార్షిక ఉత్తీర్ణతను వార్షికపరీక్షల్లో మార్కుల శాతాన్ని బట్టి మొదటి, ద్వితీయ, తృతీయ శ్రేణులుగా నిర్ణయించేవారు. తర్వాత ఎ,బి,సి,డి డివిజన్లుగా రూపాంతరం చెందింది. తర్వాత 2009లో గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మార్కుల సంఖ్యను బట్టి ఏ1, ఏ2, బి1, బి2, సి1, సి2, డి1, డి2, యి గ్రేడులుగా నిర్ణయించారు. ఈ విధానమే ఇప్పటి వరకు కొనసాగుతూ ఉన్నది. కొంతకాలం అంతర్గత మూల్యాంకనానికి 20 శాతం, బాహ్య మూల్యాంకనానికి 80 శాతం కలిపి 100 శాతానికి ప్రతిభాపాటవాలు గుర్తించే విధానం ఉండగా 2019లో రద్దుచేశారు. కానీ ప్రస్తుతం 11 పేపర్ల విధానానికి స్వస్తిపలికి ఏడుపేపర్ల విధానాన్ని ప్రవేశపెట్టి 100 బాహ్యమూల్యాంకనానికి పట్టంకట్టడంతో మరలా ప్రశ్న, జవాబు విధానానికే ప్రభుత్వం మొగ్గ చూపినట్లయింది. ప్రస్తుతం ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు సిసిఈ విధానంలో 80శాతం బాహ్య, 20శాతం అంతర్గత మూల్యాంకన పరీక్షా విధానం కొనసాగుతూ ఉన్నది. కానీ అంతర్గత మూల్యాంకనం ప్రాజెక్టులు, చదవడం, రాయడం అంశాలపై సాధన అంచనాలు తూతూ మంత్రాలుగానే కొనసాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం నిర్దిష్టమైన ప్రణాళికలు లేకపోవడం, పాఠశాలలో ల్యాబులు, లైబ్రరీ సౌకర్యాన్ని బలోపేతం చేయకపోవడమే. విద్యార్థుల్లో అంతర్గత మూల్యాంకాలని అంతర్గత శక్తులను పెంపొందించడానికి గణిత, సైన్సు లైబ్రరీ వ్యవస్థలను బలోపేతం చేయాల్సి ఉంది. కానీ పిఎంశ్రీ కింద ఎంపిక కాబడినటువంటి పాఠశాలల్లో మాత్రమే ల్యాబులు వ్యవస్థను బలోపేతం చేశారు. కొన్ని ప్రశ్నలకు మాత్రమే పరీక్ష నిర్వహించి ప్రతిభను లెక్కించడం వల్ల సంపూర్ణ మూర్తిమత్వాన్ని అంచనా వేయలేం. ప్రశ్నమూసలో పరీక్షించడంతో విద్యార్థి బట్టి విధానానికి అలవాటుపడిపోతున్నాడు. పాఠ్యాంశాలలో ముఖ్యమైన వాటిపైన మాత్రమే శ్రద్ధవహిస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత 10వ తరగతి చివరి మూల్యాంకన విధానంలో హాజరు, అసైన్మెంట్లు, విద్యార్థుల ప్రవర్తన మొదలగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తే విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. పాఠశాల తరగతిగదుల్లో విద్యార్థి ప్రవర్తన, నిరంతర మూల్యాంకన విధానంలో చొరవ, అసైన్మెంట్ ఎక్స్ట్రా కరికులం కృత్యాలు, ప్రయోగాత్మక నిపుణత మొదలగు అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకునేవిధంగా పరీక్షవిధానంమారాల్సి ఉంది. అప్పుడే విద్యార్థి ఆలోచన శక్తి పెరిగి ప్రవర్తన తీరు మార్పుతో అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడి సమగ్ర మూర్తిమత్వం పెంపొందుతుంది. పేపర్ల సంఖ్య తగ్గించి గ్రేడింగ్ విధానాలతో మూల్యాంకన ఫలితాన్ని ప్రకటిస్తే విద్యార్థుల్లో నైరాశ్యం పెరిగే అవకాశాలు లేకపోలేదు. పేపర్ల సంఖ్య తగ్గడం వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించవచ్చుఅన్నది అంచనా మాత్రమే. తలకు భారమైన సిలబస్ ప్రశ్న, జవాబు పద్ధతులకు స్వస్తిచెప్పి ప్రయోగ విధానంపట్ల ఆసక్తిని పెంపొందించాల్సి ఉంది. ఉపాధ్యాయుల బోధనవిధానం, పిల్లల అభ్యసన తీరులో మార్పులు తీసుకురావాల్సి ఉంది. విద్యార్థులు సమాజాన్ని, ప్రకృతిని పరిశీలించి తమ బతుకులకు తామే నిర్ణయించుకునే విధంగా విద్యాప్రణాళికలు ఉండాలి. కావున సరికొత్త విధానాన్ని రూపొందించడం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి మూడునెలల్లో నివేదిక అందేలా, తాజా 2025-26 విద్యా సంవత్సరం నుంచి మార్పులతో మూల్యాంకన విధానాన్ని అమలు చేస్తేనే విద్యార్థులకు చదువు, జీవన భద్రత పెరిగే అవకాశం ఉంటుంది. ●

# ప్రజావాక్కు



## ఉప ఎన్నికలు అనవసర వ్యయం

**మనదేశంలో**వివిధ స్థాయిఎన్నికల్లో ముఖ్యంగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో ఒక అభ్యర్థి ఒకటికి మించిన స్థానాల్లో పోటీ చేయడం ప్రజలపై అనవసర వ్యయాన్ని రుద్దడమే కాగలదు. అభ్యర్థుల్లో ఎక్కువగా అగ్రస్థాయి నాయకులే వాళ్ల గెలుపుపై నమ్మకం లేక రెండు చోట్లా పోటీ చేస్తున్నారు. రెండు చోట్లా పోటీ చేసి గెలిస్తే ఒక స్థానాన్ని మాత్రమే అట్టేపెట్టుకుని మరోదానికిరాజీనామా చేయాలి. అక్కడ ఆరు నెలల్లో ఉప ఎన్నికలు నిర్వహించాలి. అంటే నాయకులు, అభ్యర్థుల సౌకర్యం, గెలుపుకోసమే దేశ, రాష్ట్ర ప్రజలనెత్తిన అనవసరవయ్యాన్ని రుద్దుతున్నారనేది వాస్తవం. ధనమే కాకుండా అధికారోద్యోగుల ప్రజల విలువైన కాలంకూడా నష్టపోతున్నారనేది నిజం. నాయకుల సౌలభ్యం కోసం పెట్టిన ఈ వెసులుబాటు వల్ల ఈ అనవసర ఖర్చుకు బాధ్యు లెవరు, ప్రజలెందుకు భరించాలి.

-వీరుభొట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

## బస్సులకు అనుమతి ఇవ్వాలి

**హన్మకొండ** జిల్లా నయీమ్‌నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతో నిర్మితమైన బ్రిడ్జి పనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెల రోజుల నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ అధికారులు ఆర్టీసీ బస్సులను ఈ బ్రిడ్జి మీద నుండి నడపకపోవడం వల్లప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హనుమకొండ నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్, సిద్ధిపేట, సిరిసిల్ల, కరీంనగర్ వేములవాడకు వెళ్లే బస్సులు వయా ములుగు రోడ్డు పెద్దమ్మ గడ్డ హనుమాన్ నగర్ నుండి వెళ్లడం వల్ల అదనంగా డబ్బులు చెల్లించడంతోపాటు సమయం అంతా వృధా అవుతుంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నయీమ్ నగర్ బ్రిడ్జి మీద నుండి బస్సులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సీటు బెల్టు ధరించాలి

**వాహన** ప్రమాదాల కారణంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. డ్రైవర్లు, ప్రయాణికులంతా సీటు బెల్టు ధరిస్తే, దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించినా, మూడోవంతు మందిని కాపాడుకునే అవకాశం ఉంటుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి అందరూ సీటు బెల్టు ధరించాలి. ప్రాణాలు దక్కించుకోవాలి. నిబంధనలను పాటించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## కోచ్ ఫ్యాక్టరీతో ఉద్యోగ కల్పన

**కాజీపేటలో** కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుతో త్రినగరి మరింత ముందుకు వెళ్లనున్నది. చర్చలుకూడా అయిపోయిన దశలో అది ప్రారంభం కానుంది. అయితే దానికి ప్రధాన కారణం వందేభారత్, నమో రైళ్ల ప్రవేశమే కావొచ్చు. ఎందుకంటే అవి ప్రవేశపెట్టడం మూలంగా వాటికి కావాల్సిన కోచ్‌ల తయారీ అవసరం అవుతుంది. ఆ డిమాండ్‌ని తట్టుకోవడానికి పరిశ్రమల అభివృద్ధి చేయడం పరిపాటిగా మారింది. ఏదిఏమైనా పరిశ్రమల కల్పన వల్ల ఉద్యోగాలకల్పన సాధ్యంఅవుతుంది. తద్వారా కుటుంబాలు స్థిరత్వాన్ని అందుకుంటాయి. ఆర్థికప్రగతిని సాధిస్తాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న భారత్‌లోతయారీ విధానంలో వాటికి కావాల్సిన ఇన్పుట్ కూడా ఇక్కడే తయారుఅవ్వడం వల్ల మరింత మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రస్తుత** సమాజంలో ఊబకాయంఎంతో ప్రమాదకరంగా మారుతుంది. పలుఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది. మారుతున్న జీవన విధానం, ముఖ్యంగా ఆహారపుఅలవాట్లు మారుతుండడం ఊబకాయానికి ప్రధాన కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. బడి ఈడుపిల్లల్లో ఈసమస్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, పాఠశాల, కళాశాలల స్థాయిలో వ్యాయామ విద్యకు ప్రాధాన్యతనివ్వడం లాంటి చర్యలతో దీని నుంచి బయటపడవచ్చు.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

## మద్యం పాలసీలో మార్పులు చేయాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలోప్రస్తుతం అమలవుతున్నమద్యం పాలసీ ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీ రూపకల్పనపై ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పాలసీ రూపకల్పనలో మార్పులు చేస్తూ పూర్తి పారదర్శకత కలిగిన మద్యం పాలసీ తయారుచేసి నియమ నిబంధనలు వందశాతం అమలుజరిగేలా చూడాలి. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-రఘురామరాజు, నల్గొండజిల్లా

# ప్రభుత్వానికి గుదిబండగా మారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

**గుర్రం రాంమోహన్‌రెడ్డి**

ఆర్థిక ఇక్కట్లలో తెలంగాణ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుంది. అంతఅంత మాత్రమే ఆదాయం వస్తుండటంతో ఆర్థిక పరిస్థితి గుదిబండగా మారింది. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, నిర్వహణ భారాన్ని, ఖర్చులను తగ్గించుకొని రూపాయి రూపాయి వడిసి పట్టుకొని ప్రభుత్వాన్ని నడిపిస్తున్నప్పటికీ ఆర్థిక పరిస్థితి మాత్రం మెరుగుపడే పరిస్థితి కనిపించడం లేదు. నెలనెలకు కనీసంగా 25వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తే ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలనెలకు కనీసంగా 25వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తే ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలనెల సమకూరుతున్న ఆదాయానికి ఖర్చుకు వ్యత్యాసం కనిపిస్తోంది. ఆదాయం కోసం ప్రభుత్వం ఎన్ని మార్గాలను అన్వేషించినప్పటికి ఫలితాలు కనిపించని పరిస్థితినెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుతం నెలనెల 18వేల కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది. ఆదాయం మాట ఎలాఉన్నా ఖర్చులు, జీతభత్యాలు, సంక్షేమ పథకాల కోసం వచ్చిన ఆదాయాలఉ ఖర్చు అవుతున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ పాటించినప్పటికీ ఎప్పటికీ ఖజానా కాలికుండలా కనిపిస్తుంది. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ప్రస్తుతం ఆర్థికంగా చితికిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వానికి నెలకు వివిధ రకాల రూపేణ 18వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 3.50 లక్షల మంది ఉద్యోగులకు 2.50 లక్షల మంది పైగా పెన్షనర్లకు నెలకు ఆరువేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు ఆరువేల కోట్లు వడ్డీ చెల్లిస్తుండగా, మరో మూడువేల కోట్లు సంక్షేమ పథకాల అమలుకోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. మరో మూడువేల కోట్లు ప్రభుత్వ నిర్వహణ, పలు నిర్మాణ పనులకు బిల్లు చెల్లించడం, కొత్తగా రోడ్లు, సాగు, తాగు నీరు పథకాలకు ఖర్చు చేయడంతో ఖజాన పెట్టే ఖాళీఅవుతుంది. ఆదాయం మిగులు మాటఏమోకాని వచ్చిన ఆదాయం కంటే ప్రభుత్వంపై అదనంగా ఆర్థికభారంపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దాదాపు పది నెలల కాలంలో వివిధ బ్యాంకులోవివిధ ఆర్థికసంస్థలనుంచి దాదాపు 49వేల కోట్లరూపాయలు రుణాలు తీసుకొని ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీ కింద పదినెలల కాలంలో 60వేల కోట్లరూపాయలు తెలంగాణ ప్రభుత్వం వడ్డీకింద చెల్లించింది. గతప్రభుత్వం రమారమి రూపాయలు ఏడు లక్షలకోట్లు అప్పు చేయగా రోజుకు రూపాయలు 200కోట్లు వడ్డీరూపేణ చెల్లిస్తే నెలకు అక్షరాల ఆరువేల కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి



నాలుగు శాఖలనుంచి మాత్రమే ఆదాయంసమకూరుతుంది. మిగతా శాఖల నుంచి పెద్దగా ఆదాయం సమకూరే పరిస్థితి లేదని చెప్పాలి. అబ్కారిశాఖ, రవాణాశాఖ, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ, వాణిజ్య పన్నులశాఖ నుంచి మాత్రమే ఆదాయం వస్తుంది. అబ్కారీశాఖకు నెలకు మూడువేల నుంచి 3,500 కోట్లవరకు ఆదాయం సమకూరింది. వాణిజ్య పన్నులశాఖ నుంచి అధికంగా ఆదాయంవచ్చే అవకాశం ఉన్నప్పటికీ రాజకీయ జోక్యంతో పూర్తిస్థాయి పన్నులు వసూలు కావడం లేదు. ప్రభుత్వం నాలుగు శాఖలపై ఆధారపడి వచ్చే ఆదాయంతో ఖర్చు చేస్తున్నప్పటికి రుణాలు తీసుకోవడం అని వార్యమైంది. అన్ని రకాలుగా అన్వేషణ చేస్తున్న ఆదాయ మార్గాలు కన్పించడం లేదు. కేంద్రప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అంతంతమాత్రమే అని చెప్పాలి. బిజెపి, పాలిత రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఆర్థిక సహకారం అందిస్తూ, బిజెపి యేతర ప్రభుత్వాలకు ఆర్థిక సహకారం పూర్తిస్థాయిలో అందించడం లేదనిచెప్పాలి. కేంద్రానికి మద్దతు ఇస్తున్న ప్రాంతీయ, జాతీయ పార్టీల ప్రభుత్వాలకు కేంద్రం ఆర్థిక సహకారం అందిస్తుంది. ఇటీవల కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రభుత్వానికి 7500కోట్ల రూపాయలు ఆర్థిక సహకారం అందించగా తెలంగాణ ప్రభుత్వానికి 3,800కోట్ల రూపాయలు ఆర్థికసహాయంఅందించింది. 16 సీట్ల టిడిపి కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన మద్దతుగా నిలవడంతో ఎపికి అదనంగా కేంద్ర ఆర్థికంగా సహకారం అందిస్తుంది. గూడ్స్ సర్వీస్‌ట్యాక్స్, జిఎస్టీ పన్ను కింద రావల్సిన వాటాను కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో తెలంగాణకు చెల్లించకపోవడం వల్ల సంకటంగా మారింది. గతప్రభుత్వం ప్రభుత్వ భూములు విక్రయించి ఆదాయం సమకూర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేసేందుకు సుముఖంగా లేనట్టే కన్పిస్తుంది. వచ్చే 18వేల కోట్ల ఆదాయంలో ఆరు వేలకోట్లు జీతాలు, పెన్షన్లు, ఆరువేల కోట్లు వడ్డీలకు చెల్లిస్తుండటంతో ప్రభుత్వానికి ఆర్థికపరిస్థితులు తల నొప్పిగా మారాయి. రైతులకు రైతు భరోసా కింద రెండు విడతలు చెల్లించాలంటే రమారమి రూ.15వేల కోట్లు అవసరం అవుతాయి. విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకింద మరో ఏడువేల 700 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. రైతు భరోసాకు 15వేలకోట్లు, ఫీజు రీయిం బర్స్‌మెంట్‌కు 7,700కోట్లు అంటే దాదాపు 23వేల కోట్లు ఇప్పటికే రుణాలుతెచ్చి రైతురుణమాఫీ పథకం కింద రెండు లక్షలరుణాలున్న రైతులకు 20వేలకోట్లు రుణమాఫీ చేసింది. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా చేరుతున్న వారికి అదనంగా వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. వచ్చే ఆదాయం జీతాలకు, పెన్షన్లకు వడ్డీ చెల్లింపులకు, సంక్షేమ పథకాలకు ఖర్చు అవుతుండడంతో పెండింగ్‌ప్రాజెక్టులు పూర్తిచేయడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం, ఇతరసంక్షేమ పథకాలు రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్ మహిళలకు 2500 వంటి పథకం, సంక్షేమ పథకాలు అమలుచేయాలంటే ప్రభుత్వానికి రుణాలు తీసుకోవడం అనివార్యమని చెప్పాలి. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

25-10Pg5.qxd:25-10Pg5.qxd 1/1/02 6:26 AM Page 1



# కెనడా ప్రధాని ట్రూడోపై ఎగసిపడిన అసమ్మతి

## పార్టీ అధినేతగా దిగిపోవాలని 24 మంది ఎంపిల డిమాండ్



**ఒట్టావా, అక్టోబరు 24:** కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో రాజీనామాకు ఒత్తిడి పెరుగుతోంది. లిబరల్‌పార్టీ నేతగా ఆయన తక్షణమే రాజీనామాచేయాలని కొందరు లిబరల్ ఎంపిలు పార్లమెంట్ హిల్‌లో సమావేశం నిర్వహించారు. రహస్యంగా జరిగిన ఈ భేటీలో ఎంపిలు తమ ఫిర్యాదులను ట్రూడోకు తెలిపారు. పార్టీలో ట్రూడో అభ్యర్థిత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొంటున్నదని గుర్తుచేసారు. హౌస్‌ఆఫ్ కామన్స్ సెషన్ జరుగుతున్న తరుణంలో ఈ అసమ్మతి ఎంపిల సమావేశం కొనసాగడం ఇపుడు చర్చనీయాంశం అయింది. ఈ రహస్య భేటీతోనే జస్టిన్‌ట్రూడోకు నేరుగా తమ అసహనం, అసమ్మతిని తెలియజేసే అవకాశం ఉంటుంది. ట్రూడో ఇటీవలికాలంలో తన సొంతపార్టీనుంచే అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. అసమ్మతి లిబరల్ ఎంపిలు ఈనెల 28వ తేదీలోపు ట్రూడో తన నిర్ణయం ప్రకటించాలని కూడా అల్టిమేటమ్ ఇచ్చారు. పార్టీ విధాన నిర్ణయాలు తీసుకునే ఎంపిల బృందం సమావేశం జరగడం ఆపై తమ అభిప్రాయాలను కూడా జస్టిన్‌ట్రూడోకు తెలియజేయడం వంటివి చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 24 మంది ఎంపిలు ఈ ఒప్పందంపై సంతకాలుచేసి జస్టిన్‌ట్రూడో వెంటనే పార్టీ అధినేత స్థానంనుంచి దిగిపోవాలని డిమాండ్ చేసారు. లిబరల్‌పార్టీ నేతగా ఆయన కొనసాగితే పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. బ్రిటిష్ కొలంబియా ఎంపి ప్యాట్రిక్ వీలర్ ఒక డాక్యుమెంట్‌ప్రదర్శిస్తూ ట్రూడో రాజీనామా డిమాండ్‌నుచూపించారు.

అమెరికాలో డెమొక్రాట్లు రెండోసారి జోబైడెన్ పోటీచేయ వద్దని ఎలా సూచించారో ఇపుడు కెనడా ఎన్ని కల్లో కూడా అదేపరిస్థితి ట్రూడోకు ఎదురయింది. మూడునాలుగు గంటలపాటు జరిగిన రహస్య సమావేశంలో పాల్గొన్న ఎంపిలందరికీ మూడు నాలుగు నిమిషాలు సమయం మాట్లాడేందుకు ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లోపు ట్రూడో పార్టీ అధినేతగా దిగిపోవాలని చెపుతున్నారు. మరికొందరు ఎంపిలయితే ప్రధాని ట్రూడోకే మద్దతుఇచ్చారు. వలసవ్యవ హారాల మంత్రి మార్క్ మిల్లర్‌మాట్లాడుతూ కొందరు లిబరల్ ఎంపిలు ప్రధానికి మద్దతు ప్రకటించారని, అలాగే తమసమస్యలను నేరుగా ట్రూడోకు వివరించారన్నారు. ఈ తాజా అసమ్మతి రేగడానికి కారణం భారత్ కెనడాల మధ్య సంబంధాలు క్షీణిస్తుండటమేనని పరిశీలకులు చెపుతున్నారు. గత ఏడాది కెనడా పార్లమెంటులో ప్రధాని ట్రూడో మాట్లాడుతూ ఖలిస్తానీ నేత హార్‌దీప్ సింగ్ నిజ్జర్‌హత్యలో భారత్ హస్తం ఉందని చేసిన ఆరోపణలతో రెండుదేశాల మధ్య సంబంధాలుదెబ్బతిన్నాయి. భారత్ ఆఆరోపణన్నీ అవాస్తవమని కల్పిత ఆరోపణలని కొట్టివేసింది. వాస్తవానికి కెనడా తీవ్రవాద, భారత్ వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తోందని ఆరోపించింది. ఎన్ఐఎ నిషేధిత ఉగ్రవాదిగా నిజ్జర్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడాది కెనడాలోని సర్రే వద్ద ఉన్న గురుద్వారాబయట ఆతడినికాల్చి చంపారు. నిజ్జర్ హత్యలో భారత్ హైకమిషనర్, ఇతర దౌత్యవే త్తలు కూడా విచారణకు రావాలని వీరిపై ఉన్న అనుమానాలను నివృత్తిచేయాలన్న ఆరోపణలు కూడాచేయడంతో రెండుదేశాలమధ్య సంబంధాలు మరింత క్షీణించాయి.

# ప్రియాంక ఆస్తులు 12 కోట్లు!



## చరాస్తులు రూ.4.24 కోట్లు, స్థిరాస్తులు రూ.7.74 కోట్లు

### ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచిన ప్రియాంక గాంధీ

**వాయనాడు, అక్టోబరు 24:** వాయనాడు పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రవేశిస్తున్న ప్రియాంక గాంధీ ఎన్నికల నామినేషన్‌పత్రాలతో పాటు తన ఆస్తి అప్పుల వివరాలను కూడా దాఖలుచేసారు. 12 కోట్ల రూపాయల విలువైన ఆస్తులున్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో తెలిపారు. వాటిలో రూ.4.24 కోట్ల విలువైన చరాస్తులు కాగా, స్థిరాస్తులు రూ.7.74 కోట్లుగా ఉన్నాయి. మూడు బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు మూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్నారు. తనభర్త వాద్రా బహుమతిగా ఇచ్చిన హోండా సిఆర్‌వి కారుతోపాటు రూ.1.15 కోట్ల విలువైన 4400 గ్రాముల బంగారునగలు కూడా ఉన్నాయన్నారు. కొత్తఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి, ఫామ్‌హౌస్ భవనంలో సగం వాటా ఉందని వెల్లడించారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో తనపేరిట ఒక నివాసభవనం ఉందని, ఆ భవనం విలువ రూ.5.63 కోట్లని తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరంలో తన మొత్తం ఆదాయం రూ.46.39 లక్షలని తెలిపారు. అద్దెలతోపాటు బ్యాంకులు ఇతర పెట్టుబడులపై వడ్డీరూపంలో ఈ ఆదాయాన్ని పొందినట్లు ఆమె వివరించారు. తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని వివరించారు. తన భర్త రాబర్ట్ వాద్రా ఆస్తుల నికరవిలువ సుమారు రూ.65.64 కోట్లు అనిప్రియాంక తెలిపారు. వాటిలో రూ.37.39 కోట్లకుపైగా చరాస్తులు కాగా రూ.27.64 కోట్లకుపైగా స్థిరాస్తులున్నాయన్నారు. ఈస్థానంనుంచి గత లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన ప్రియాంక సోదరుడు రాహుల్‌గాంధీ తన రెండో నియోజకవర్గం రాయ్‌బరేలినే కొనసాగించాలని నిర్ణయించుకోవడంతో వయనాడ్‌కు ఉప ఎన్నిక అనివార్యం అయింది. సంక్లిష్ట కాలంలో తమకు అండగా నిలిచిన వయనాడ్‌ను విస్మరించకూడదన్న లక్ష్యంతో వయనాడ్‌నుంచి ఇపుడు తన సోదరి ప్రియాంక గాంధీని రాహుల్ పోటీకి దించుతున్నారు. ఎఐసిసి కూడా ప్రియాంక అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎఐసిసి మల్లిఖార్జున్‌ఖర్గే ఆమె అభ్యర్థిత్వాన్ని ఆమోదించి నామినేషన్‌కు సైతం ఆమె వెంటవచ్చారు. గతలోక్‌సభ ఎన్నికలవరకూ కేవలం ప్రచారానికే పరిమితమయిన ఈ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారిగా ప్రత్యక్షరాజకీయాల్లోకి వస్తున్నారు



# ట్రంప్ నన్ను అసభ్యకరంగా తాకారు

## మాజీ మోడల్ ఆరోపణ



**వాషింగ్టన్, అక్టోబర్ 24:** అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై మాజీ మోడల్ ఒకరు తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ సందర్భంలో ట్రంప్ తనను అసభ్యకరంగా తాకినట్లు వెల్లడించారు. వారి మధ్య పరిచయం గురించి ఆమె తెలిపారు. స్టాసీ విలియమ్స్ అమెరికా మాజీ మోడల్. 1992లో ట్రంప్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ప్రముఖ ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టిన్‌తో డేటింగ్‌లో ఉన్న ఆమెను ఓ పార్టీలో ట్రంప్‌కు పరిచయం చేశారు. కొన్ని రోజుల తర్వాత ఓ రోజు జెఫ్రీ నన్ను న్యూయార్క్‌లోని ట్రంప్ కార్యాలయానికి తీసుకెళ్లాడు. నన్ను చూసి జెఫ్రీ, ట్రంప్ నవ్వుకున్నారు. అప్పుడే ట్రంప్ నన్ను తన వైపుకు లాక్కొని ఎంతో అసభ్యంగా తాకారు అని కమలాహారిస్ ప్రచార బృందానికి ఈ విషయాన్ని ఆమె ఫోన్ కాల్ ద్వారా తెలియజేసినట్లు పేర్కొంది. జెఫ్రీ, ట్రంప్ మంచి స్నేహితులని, వారిద్దరూ ఎంతో సమయం గడిపేవారని స్టాసీ విలియమ్స్ తెలిపారు. అతడు 20 మందికిపైగా మహిళలను లైంగికంగా వేధించాడని ఆరోపించారు. ఆమె ఈ విషయాలను హారిస్ బృందానికి తెలియజేస్తే వారు మీడియాకు తెలిపారు. దీనిపై ట్రంప్ ప్రచారబృందం స్పందిస్తూ ఇదంతా కట్టుకథ అంటూ కొట్టిపారేసింది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీకి సిద్ధమైన ట్రంప్ లైంగిక వేధింపుల కేసుల్లో దోషిగా తేలిన సంగతి తెలిసిందే. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కారోల్‌పై ట్రంప్ లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం వాస్తవమేనని న్యూయార్క్ కోర్టు తేల్చింది. ఆయనను దోషిగా పరిగణిస్తూ 5 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది. అంతేకాకుండా శృంగార తార స్టార్మీ డేనియల్‌తో ఏకాంతంగా గడిపారని దీనిపై ఆమె నోరు విప్పకుండా ఉండేందుకు ఆమెతో నైతిక ఆర్థిక ఒప్పందం కుదుర్చుకున్నారన్న కేసులోనూ దోషిగా తేలిన సంగతి తెలిసిందే. తాజాగా మాజీ మోడల్ ట్రంప్‌పై ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# మరో 95 విమానాలకు బాంబు హెచ్చరికలు

## కలవరపడుతున్న విమాన సంస్థలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశంలోని వివిధ విమానాశ్రయాలనుంచి బయలుదేరే విమానాలు సుమారు వందకుపైగా ఇప్పటికే హెచ్చరికలు అందుకోగా మరో 95 విమానాలకు తాజాగా బాంబు హెచ్చరికలు అందాయి. ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందుకు సంబంధించిన దోషులపై జీవితఖైదుసైతం ఉంటుందని, చట్టాలను కఠినతరంచేస్తామని పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. అలాగే ఈ హెచ్చరికలుచేసిన వారిని ఇకపై నోఫ్లై లిస్ట్‌లో చేరుస్తామని కూడా ప్రకటించారు. అయినప్పటికీ మరికొన్ని విమానసర్వీసులకు బాంబు బెదిరింపు కాల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఎయిర్ ఇండియా, విస్తారా, ఇండిగో సర్వీసులకు సంబంధించి ఒక్కోసంస్థలోని 20 విమానసర్వీసులకు ఇప్పటివరకూ బాంబు బెదిరింపులు అందాయి. ఆకాశ ఎయిర్‌కూడా 25విమానాలకు హెచ్చరికలు అందుకుంది. 11 రోజుల్లో సుమారు 250 విమానాలకు ఈతరహా హెచ్చరికలు అందడంతో ప్రయాణీకులుసైతం ఆందోళన చెందుతున్నారు. గురువారం నడుపుతున్న విమానాలకుసైతం ఈ హెచ్చరికలు అందుతునానయన్నారు. ఆకాశా ఎయిర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఇప్పటికే పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భద్రతా దళాలు, ఇతర డిజిసిఎ అధికారులతో టచ్‌లో ఉన్నారన్నారు. అన్ని సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పాటిస్తున్నామని, స్థానిక అధికారులతో కలిసి భద్రతా చర్యలు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ వచ్చిన ఈ బెదిరింపు కాల్స్‌లో 90శాతం వరకూ భూటకపు కాల్స్ అని తేలిందని, అల్లరి ఆకతాయిలు చేసిన పనులుగా నిర్ధారించినట్లు మంత్రి సైతం ప్రకటించారు. విమానయాన సంస్థల్లో ముందుప్రయాణీకుల భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని ఆయన చెప్పారు. హెచ్చరికలు చేస్తున్న సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల విపిఎన్ చిరునామాలు కూడా గుర్తించామని, ఈ అడ్రసులతో మరింతగా కార్యకలాపాలుచేస్తున్న దాఖలాలు లేవన్నారు. ఈహెచ్చరికలు అందుతున్న వాటిపై కేసులు కూడా నమోదవుతున్నాయి.

ఈనెల 16వ తేదీ మొట్టమొదటికేసు నమోదయిన సంగతి తెలిసిందే. గతవారంలోనే సుమారు 170 విమానసర్వీసులకు బాంబు హెచ్చరికలు అందాయి. వాటిలో అత్యధికంగా సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపైనే వచ్చినట్లు తేలింది. దీనితో ఈనెల 19వ తేదీ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీవిమానయాన సంస్థల సిఇఒలందరితోనూ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించింది. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌కు కూడా నోటీసులు జారీచేసి ఈపరిస్థితిపై మీరు తీసుకున్న చర్యలేమిటని నిగ్గదీసింది.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీచేయదు

## ఇండియా కూటమి సభ్యులకే మద్దతు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** కాంగ్రెస్ పార్టీ ఉత్తర ప్రదేశ్‌లో జరిగే తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లోజరిగే ఉప ఎన్నికలకు పోటీచేయడంలేదని, అయితే ఇండియా కూటమి సభ్య పార్టీల అభ్యర్థులకు తాము మద్దతిస్తామని ప్రకటించింది. ఉత్తరప్రదేశ్ చీఫ్ అజయ్‌రాయ్ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి అవినాష్ పాండేలు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇందుకు సమ్మతించారని, బేషరుతగా సమాజ్‌వాదిపార్టీ అభ్యర్థులకు మద్దతివ్వాలని లేదా ఇండియా కూటమి పార్టీల అభ్యర్థులకు మద్దతివ్వాలని నిర్ణయం కూడా ప్రకటించారని రాయ్ తెలిపారు. ఇపుడున్న పరిస్థితులు పార్టీని సంస్థాగతంగా పటిష్టంచేయాలని నిర్ణయించామని, అంతేకాకుండా ఈ నిర్ణయం పార్టీకోసం కాదని రాజ్యాంగ పరిరక్షణకోసమే ఈ నిర్ణయం ప్రకటించినట్లు అజయ్‌రాయ్ వివరించారు. ఇక్కడ సీట్లు ముఖ్యంగాకాదని, విజయం ప్రధానమని ఆయన అన్నారు. అలాగే పాండే మాట్లాడుతూ అజయ్‌రాయ్, కాంగ్రెస్ శాసనసభాపార్టీ నేత ఆరాధనా మిశ్రా, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్, ఇండియా కూటమి లోక్‌సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలతో చర్చించిన తర్వాతనే ఈనిర్ణయం ప్రకటించినట్లు తెలిపారు. అలాగే సమాజ్‌వాదిపార్టీ నాయకులను కూడా సంప్రదించామని ఆయన అన్నారు. సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థులు ఉప ఎన్నికల్లో తన సైకిల్ గుర్తుపై పోటీచేయవచ్చని ప్రకటించారు. ఇందుకు సంబంధించి పాండే మాట్లాడుతూ అభ్యర్థి, గుర్తు రెండూ కూడా సమాజ్‌వాదిపార్టీ లేదా మరే ఇతర ఇండియా కూటమి మిత్రపక్షం అయినా కూడా పర్వాలేదని, కాంగ్రెస్ అభ్యర్థి పోటీచేయరని వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఉప ఎన్నికలకు సీట్లషేరింగ్ ఫార్ములా లేదని కేవలం విజయమే ప్రధానంగా ఉన్నట్లు అఖిలేష్ తెలిపారు.

కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీలు సమైక్యంగా ఉన్నాయని, భుజంభుజం కలిపి పనిచేసి విజయాన్ని సాధిస్తాయని, ఈ ఉప ఎన్నికలతో ఇండియా కూటమి ఒక కొత్త రికార్డు నమోదు చేస్తుందని అఖిలేష్ అన్నారు. యుపిలో తొమ్మిది స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. కాటేహారి, కర్హాల్, మిరాపూర్, ఘజియాబాద్, మఝావాన్, సిసామౌ, ఖైయిర్, ఫుల్పూర్, కుందార్కి స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. వచ్చే నెల 13వ తేదీ ఈ ఎన్నికలపోలింగ్ జరుగు తుందని, ఫలితాలు అదే నెల 23వ తేదీ వెల్లడి అవుతాయని అన్నారు.

# గండీస్థానానికి కల్పనాసోరెన్ నామినేషన్

**రాంచి, అక్టోబరు 24:** జార్ఖండ్‌ముఖ్యమంత్రి సతీమణి కల్పనాసోరెన్ తాను గతంలో పోటీచేసి గెలిచిన గండీ అసెంబ్లీ స్థానానికి జెఎంఎం అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసారు. రాజ్యసభ ఎంపి సర్ఫరాజ్ అహ్మద్ ఆమెతోపాటు నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. జెఎంఎం ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ ఈస్థానంనుంచి రాజీనామా చేయడంతో ఈ సీటుకు ఖాళీ ఏర్పడింది. ఆయన రాజీనామా తర్వాత అహ్మద్ రాజ్యసభ ఎంపిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం కల్పనాసోరెన్ ఇదే నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడినుంచే మళ్లీ ఎన్నికయ్యేందుకు నామినేషన్ దాఖలు చేసారు. బిజెపి అభ్యర్థి దిలీప్‌కుమార్‌వర్మను ఇటీవలి ఉప ఎన్నికల్లో 27,149 ఓట్ల తేడాతో ఓడించారు. ఇపుడు బిజెపికి చెందిన మునియా దేవీనుంచి కల్పనాసోరెన్ ముఖాముఖి పోటీ ఎదుర్కొంటున్నారు. గిరిద్ జిల్లా మండలి ఛైర్మన్‌గా ప్రస్తుతం మునియాదేవి వ్యవహరిస్తున్నారు. నామినేషన్ దాఖలు అనంతరం కల్పనా సోరెన్ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పోస్టుపెట్టారు. జెఎంఎం చీఫ్ శిబుసోరెన్ ఆశీర్వాదాలు లభించాయని, ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ మద్దతు కూడా తనకు ఉందని ప్రకటించారు. గండీ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకుగాను తాను నామినేషన్ పత్రాలు దాఖలుచేసానని, ఈనియోజకవర్గ ప్రజల మద్దతు, ఆశీస్సులు తనకు నిరంతరం ఉన్నాయని అన్నారు. బాబా దిషోమ్‌గురూజీ, తల్లి ఆశీస్సులతో తనభర్త హేమంత్‌జీ తనకు ధైర్యం, బలం, తన నమ్మకమని అన్నారు. గండీలో తాను తప్పకుండా గెలుస్తానని ఆమె ధీమా వ్యక్తంచేసారు. జార్ఖండ్ గెలుస్తుందని, ఏక్‌హీ నారా, హేమంత్ దోబారా అంటూ ఆమె ఎక్స్‌లోపోస్టుపెట్టారు. జార్ఖండ్‌లోజరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె భర్త హేమంత్‌సోరెన్‌తోపాటు కల్పనాసోరెన్ కూడా పోటీచేస్తున్నారు. రాష్ట్రానికి ఎన్నికలు రెండుదశల్లో జరుగుతాయి. నవంబరు 13,20 తేదీల్లో పోలింగ్ జరుగుతాయి. 81 స్థానాల్లో 44 జనరల్ సీట్లు, 29 రిజర్వుసీట్లు ఉన్నాయి. 28 ఎస్టీ, తొమ్మిది ఎస్సీస్థానాల్లో పోటీచేస్తారని ఎన్నికల సంఘంప్రకటించింది.

# అజిత్‌పవార్ వర్గానికి సుప్రీం హెచ్చరిక

## పార్టీగుర్తుపై శరద్ ఎన్సీపీకి షాక్

**ముంబయి, అక్టోబరు 24:** మహారాష్ట్రలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన చీలికలు శరద్‌పవార్‌కు మరో షాక్ తెచ్చిపెట్టాయి. సుప్రీంకోర్టు గురువారం పార్టీ గుర్తు అజిత్‌పవార్‌వైపే ఉంటుందని తేల్చిచెప్పింది. అజిత్‌పవార్ వర్గం కూడా తమ పాత ఉత్తర్వులకే కట్టుబడి ఉండాలని, ఎన్నికల ప్రకటనలు ప్రచార ప్రకటనలు వంటివి ఆగుర్తుపైనే చేసుకోవాలని ఆదేశించింది. అయితే కోర్టు ఈ వ్యవహారంపై తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తమ ఉత్తర్వులను ఉల్లంఘించేందుకు చర్యలు చేపడితే సువోమోటోగానే కోర్టుధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్ దీపాంకర్ దత్తా, ఉజ్జల్‌భూయాన్‌లు పేర్కొన్నారు. అంతకుముందు శరద్‌పవార్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. ఎన్నికల కమిషన్ ప్రకటించిన నిర్ణయాలనే అనుసరించాలని పార్టీ పేరు, ఎన్నికల గుర్తుకూడా అజిత్‌పవార్ వర్గానికే చెందుతాయని స్పష్టంచేసింది. ఈసారి అజిత్ పవార్ వర్గం కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిందని, ఓటర్లలో గందరగోళం సృష్టించే కుట్రలు చేస్తోందని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలుచేసారు. దీనితో గురువారం బెంచ్ అజిత్‌పవార్ వర్గానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఎట్టిపరిస్థితుల్లోను అలజడి, గందరగోళం సృష్టించే పరిస్థితి తీసుకురావద్దని ఆదేశించింది.

ఇందుకోసం ప్రత్యే కించి మరో అండర్‌టేకింగ్ దాఖలు చేయాలని, కోర్టు మార్గదర్శకాలను ఎట్టి పరిస్థితుల్లోను ఉల్లం ఘించబోమని లిఖితపూర్వకంగా స్పష్టంచేయాలని, మా ఆదేశాలను పాటిస్తామని స్పష్టంగా పొందుపరచాలని సుప్రీంబెంచ్ ఆదేశించింది. అలాకాని పక్షంలో సువోమోటోగానే కోర్టుధిక్కార చర్యలుచేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించింది. అలాగే శరద్‌పవార్ వర్గానికి కూడా ఈ ఉత్తర్వులు షాకిచ్చాయి. పార్టీ గుర్తు, పేరు కూడా అజిత్‌పవార్ వర్గానికే కొనసాగుతాయని ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించింది. మార్చి 19, ఏప్రిల్ 24తేదీల్లో ఇచ్చిన సూచనల మేరకు అఫిడవిట్ దాఖలుచేయాలని అజిత్ పవార్ వర్గాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ ఆదేశాలకు కట్టుబడి ఉండకపోతే సువోమోటోగా ధికార చర్యలు ప్రారంభం అవుతాయని, శరద్‌పవార్ వర్గానికి నష్టం కలిగించకుండా వ్యవహరించాలని స్పష్టంచేసింది.

# ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు అవశ్యం

## బ్రిక్స్ వేదికగా భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్

**మాస్కో, అక్టోబరు 24:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు.

ప్రపంచ క్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి' అని ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్. జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు.

# మహా ఎన్నికల్లో ఫోకస్ అంతా 'మాహిమ్' పైనే!

## ఎంఎన్ఎస్, షిండేసేన, థాకరే సేనలమధ్యనే తీవ్రపోటీ



**ముంబయి, అక్టోబరు 24:** మహారాష్ట్ర అసెంబ్లీకి జరిగే ఎన్నికలు ఇపుడు దేశవ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అటు మహాయుతి సభ్యపార్టీలు, ఇటు మహావికాస్ అగాడి పార్టీల మధ్య ఈసారి జరిగే పోటీపైనే అందరి ఫోకస్ ఉంది. ఎందుకంటే అటు శివసేన, ఇటు ఎన్సీపీ రెండింటిలోను చీలికవర్గాలు పోటాపోటీగా కొనసాగుతూ బాహాబాహీకి దిగుతున్నాయి. పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఈ చీలిక తెచ్చిన పార్టీలు చతికిలపడి పాత వర్గానికే ఓటర్లు మద్దతు పలకడంతో బిజెపి ఈసారి వ్యూహాలు మార్చి వాటికిసైతం జవసత్వాలందించే బాధ్యతలు చేపట్టింది. అన్ని స్థానాలకంటే ఇపుడు ముంబయిలోని మాహిమ్ అసెంబ్లీ స్థానంపై అందరి ఫోకస్ నిలిచింది. త్రికోణపు పోటీ జరుగుతున్న ఈస్థానంలో వచ్చేనెల 20వ తేదీ పోలింగ్ జరుగుతుంది. అధికారంలో ఉన్న షిండే శివసేన థాకరే శివసేనతోపాటు రాజ్‌థాకరే ఆధ్వర్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేనలు ఇక్కడ పోటీలో ఉన్నాయి.

మాహిమ్ నియోజకవర్గంనుంచే అవిభక్తశివసేన ఆవిర్భవించింది. 1966లో అప్పటి ఎంఎన్ఎస్ 2006లో ప్రాచుర్యంలోకి వచ్చింది. రాజ్‌థాకరే తర్వాత తన సొంత కూటమి ఏర్పాటుచేసుకున్నారు. ఎంఎన్ఎస్ ఈసారి రాజ్‌థాకరే కుమారుడు అమిత్‌థాకరేను పోటీకి దించారు. ముంబయిలోని 36 శివసేన పట్టున్న అసెంబ్లీ స్థానాల్లో మాహిమ్‌కు ఎనలేనిప్రాధాన్యత ఉంది. ఇపుడు షిండే శివసేననుంచి ఎమ్మెల్యే సదా సర్వాంకర్‌ను పోటీకి దించింది. అలాగే థాకరే శివసేన కూడా ఇక్కడినుంచి మహేశ్ సావంత్‌ను పోటీకిదించింది. ఇలా పోటీచేయడంపై థాకరే శివసేన నాయకుడు సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఇప్పటికే తాము మాహిమ్ దాదర్ బెల్ట్‌లో పోటీచేస్తామని ప్రకటించామని, ఇపుడు పోటీ అనేది ప్రాధాన్యతాంశం కాదని అన్నారు. రాజ్‌థాకరే థాకరే శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేలు వరుసకు సోదరులు అవుతారు.

ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య థాకరే వోర్లినుంచి పోటీలో ఉన్నారు. అదేస్థానంనుంచి మళ్లీ పోటీకి దిగుతున్నారు. 2022 జూన్‌లో శివసేన చీలిక రావడంతో షిండే వర్గం ఎమ్మెల్యేలు థాకరేపై తిరుగుబాటుచేసి బిజెపితో చేతులు కలిపి పార్టీ మారారు. మాహిమ్ అసెంబ్లీ స్థానంలో ఎగువతరగతి మహారాష్ట్రీయులే అధికంగా ఉంటారు. కాస్మోపాలిటన్ జనాభా మైనార్టీ ఓటర్లు కూడా ఇక్కడ కీలకమే. ఇపుడు థాకరే శివసేన కేంద్ర కార్యాలయం ఈ ప్రాంతంలోనే ఉంది. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన కేంద్ర కార్యాలయం కూడా ఇక్కడే ఉంది. చరిత్రాత్మకమైన శివాజీ పార్క్‌గ్రౌండ్ కూడా ఇక్కడకు సమీపంలోని దాదర్‌లో ఉంది. ఎంఎన్ఎస్; సేనథాకరేలు ఇక్కడే తమ వార్షిక పద్వా, దసరా ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ నియోజకవర్గం అవిభక్త శివసేన లేదా ఎంఎన్ఎస్‌కే 1990 నుంచి వస్తోంది. 2009లో ఎంఎన్ఎస్ నేత నితిన్ సర్దేశాయి గెలిచారు.

# బిజెపి మాజీ ఎమ్మెల్యే సత్కర్‌కౌర్‌పై బహిష్కరణ వేటు

## డ్రగ్స్ కేసులో అరెస్టు

**చండీగఢ్, అక్టోబరు 24:** బిజెపి నాయకురాలి వద్ద డ్రగ్స్ లభించడంతో పోలీసులు అరెస్టు ఆమెను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధిష్ఠానం ఆమెపై చర్యలు చేపట్టింది. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెను ఆరేళ్లపాటు బిజెపి నుంచి బహిష్కరించింది.

బిజెపి నాయకురాలు సత్కర్‌కౌర్, ఆమె బంధువు జస్కీరత్‌సింగ్ బుధవారం హెరాయిన్ తరలిస్తుండగా మోహాలీ లోని ఖరార్‌లో పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరి నుంచి 128 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారి తెలిపారు.

కాగా, డ్రగ్స్ కేసులో సత్కర్‌కౌర్‌ను పోలీసులు అరెస్టు చేయడంపై బిజెపి స్పందించింది. మాజీ ఎమ్మెల్యే అయిన ఆమెను ఆరేళ్లపాటు పార్టీ నుంచి తొలగించింది. పంజాబ్ బిజెపి అధ్యక్షుడు సునీల్ జాఖర్ ఆదేశాల మేరు సత్కర్‌కౌర్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఆ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి అనిల్ సరిన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు.

# అపాచి సమస్యకుపరిష్కారం: పరిశ్రమ ఏర్పాటుకు పరుగులు


ఇనగలూరు వద్ద అపాచికి కేటాయించిన భూములను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్డీఓ భానుప్రకాష్‌రెడ్డి,తహశీల్దార్ లక్ష్మీనారాయణ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త** ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పరుగులు తీస్తుంది. ఎక్కడైతే భూ సమస్యలున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు గురువారం అపాచి పరిశ్రమ భూ వివాదాలను క్షేత్ర స్థాయిలో సమస్యను రైతులతో గ్రామ పెద్దల చర్చించారు.

**భూములు తీసుకున్నారు: పరిహారం చెల్లించలేదు:** శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు గ్రామం వద్ద కోట్ల రూపాయల విలువ చేసే భూములను గత ప్రభుత్వ హయాంలో అపాచి పరిశ్రమ ఏర్పాటుకు బలవంతంగా తీసుకున్నారని ఐదేళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు కొంత మందికి నష్టపరిహారం చెల్లించలేదని గురువారం ఈ ప్రాంతంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి ఆర్డీఓ. భాను ప్రకాష్‌రెడ్డిలకు తమ గోడును వినిపించారు.ఇక్కడ పరిశ్రమ వస్తుందని ఆశతో తమ భూములను అప్పగించామని కానీ ఇక్కడ పరిశ్రమ రాలేదు. తమ బిడ్డలకు తమకు ఉద్యోగావకాశాలు లేవు. చివరకు నష్టపరిహారం కూడా ఇవ్వలేదని ఫిర్యాదు చేసారు. ఇక్కడ భూ సేకరణలో ఇబ్బందులను పరిశీలించుటకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ ఆదేశాలతో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్‌రెడ్డిలు రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఇనగలూరు వద్ద బాధిత రైతుల ఆవేదనను విన్నారు. వారి బాధలను రికార్డు చేసారు. అయితే కోర్టులో వ్యాజ్యాలు ఉన్నాయి కదా అని అధికారులు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించి అపాచికి భూములు అప్పగించుటకు చొరవ చూపుతున్నారు.పారిశ్రామికరణతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎక్కడెక్కడ పెడింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో అపాచి పాదరక్షల పరిశ్రమ ఏర్పాటుకు భూములు అప్పగించేందుకు కలెక్టర్ ముందడుగు వేసారు.కాగా ఇక్కడ భూసమస్యలపై తెలుగుదేశం సీనియర్ నాయకులు పాపిరెడ్డి రెవెన్యూ అధికారులకు వివరించారు. ఓ మంచి పరిశ్రమ రావడానికి అభినందించారు. కాగా వాగేడు భూములకు సంబంధించి పరిశీలించారు. అక్కడ నుంచి పల్లం వద్ద టిటిడి ఉద్యోగులకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలు,ఇక్కడే తిరుపతిలోని జర్నలిస్టులకు అందించిన ఇంటి నివేశన స్థలాలు పరిశీలన జరిపారు. డికెడిసి ప్రాజెక్టుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.పల్లం వద్ద ఐసర్ సమీపంలోని కేటాయింపులు చేసిన27 ఎకరాల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఇక్కడ చిన్న చిన్న సమస్యలతో అభివృద్ధి కుంటుపడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సమస్యలను పరిష్కరించటానికి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులను జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు పరిశీలనలు జరిపారు. దాంతో ఏర్పేడు-వెంకటగిరి మార్గంలో మంచి పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గంలోని ప్రజలకు ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు.జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, డిఐ రాఘవయ్య, ఆర్ఐ నల్లయ్య రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

### పరిశ్రమకు భూములు తీసుకున్నారు! నష్టపరిహారం చెల్లించలేదు రెవెన్యూ అధికారులకు బాధితుల ఫిర్యాదు

# డ్రోన్ పాలసీతో రాష్ట్రంలో వివిధ రంగాల్లో అద్భుతాలు

**విజయవాడ అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాజధాని నగరం పరిధిలో విజయవాడ ప్రాంతంలో రెండు రోజుల పాటు నిర్వహించిన అమరావతి జాతీయ డ్రోనుల సమ్మిట్ ముగిసింది. రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసిన సమాచారం పత్రంలో వివరించారు.డ్రోన్ల రంగంలో పరిశోధన అభివృద్ధి కోసం స్టార్టప్‌లు నిధుల కొరత సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. డ్రోన్ల రంగంలో భారీగా పెట్టుబడులు, ఆదాయం వచ్చే మార్గం ఉన్నాంనిధుల సమస్య ఇబ్బంది పెడుతోంది. డ్రోన్ల స్టార్టప్ రంగానికి ఆర్థికంగా ఊతం అందిస్తే మెరుగైన సాంకేతికత అందించడం సాధ్యం. సర్వీస్, లాజిస్టిక్స్ వ్యవసాయ రంగాల్లో వినియోగం నానాటికీ పెరుగుతోంది. కానీ ప్రభుత్వాల నుంచి ఆశించినంత సహకారం లేదు. ఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు 2021 చట్టంలోని నిబంధనలను కేంద్రం సరళీకరించినా ఆశించిన ఫలితాలు రాకపోవడానికి ఇవన్నీ కారణాలు అని నిపుణులు అభిప్రాయపడ్డారు. అమరావతి డ్రోన్ సదస్సు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా డ్రోన్ల రంగం విస్తరణకు అనుకూల వాతావరణం కల్పించడానికి ఉన్న అవకాశాలు నిధుల కోసం పెట్టుబడిదారులకు సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన బృందచర్చలో నిపుణుల డ్రోన్ రంగం విస్తరణకు ఉన్న అడ్డంకులను వివరించారు. రాష్ట్రంలో డ్రోన్ రంగం విస్తరణకు అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలులో ఉన్న పారిశ్రామిక విధానం, డ్రోన్ల కోసం ప్రత్యేకవిధానం ద్వారా ఈ రంగం విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రైవేటు రంగం ద్వారా భారీ పెట్టుబడులను ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని తెలిపారు. బృందచర్చలో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా స్థిర మూలధన పెట్టుబడిపై ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోంది. ఈ వెసులుబాట్లు డ్రోన్ పాలసీలో పెట్టుబడి పెట్టేవారికి వర్తిస్తాయి. ఎఫ్‌సీఐపై 10% గరిష్ఠంగా 35% వరకు మూలధనంపై ప్రోత్సాహకాలు పొందే అవకాశం ఉంటుంది. ప్రైవేటు పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎకరాకు రూ.5 లక్షల వరకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. ప్రభుత్వమే పార్కులను అభివృద్ధి చేసి ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమలకు స్పేస్‌ను అందిస్తుంది. పెట్టుబడుల ఆకర్షణకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడంలో ఇవన్నీ కీలకం. ఈ తరహాలో డ్రోన్ టెక్‌జోన్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎండీ కె.దినేష్ కుమార్ అని పేర్కొన్నారు..ఇటీవల విజయవాడ వరదల సమయంలో బాధితులకు ప్రభుత్వం అందించే సహాయక చర్యల్లో డ్రోన్ల వినియోగం విజయవంతం కావడంపై కీలక పీపీటీని ప్రజెంట్ చేశారు. విపత్తుల నిర్వహణలో డ్రోన్ సాంకేతికతపై దార్శనికతను ఆవిష్కరించారు. వరద మ్యాపింగ్ పర్యవేక్షణ ముంపు నష్టాల సత్వర అంచనా , ఆహారం, ఇతర సామగ్రి సరఫరా, పారిశుద్ధ్య కార్యకలాపాల్లో డ్రోన్లను వినియోగించిన తీరును వివరించారు. 437 డ్రోన్లు, 846 మంది సిబ్బంది, 4073 ట్రిప్పుల ద్వారా ప్రజలకు అందించిన సేవలను వివరించారు.

గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో అమరావతి డ్రోన్ సదస్సు-2024 ను విజయవంతం కావడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# వైఎస్సార్సీ నాయకుల నుండి ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను కాపాడండి

### రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణ



**విజయవాడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** వైసిపి నాయకుల కబంధ హస్తాల్లో చిక్కుకున్న ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను రక్షించాలని ఆంధ్ర పదేశ్ ఫుట్‌బాల్ ఆసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోసరాజు గోపాలకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. విజయవాడలో ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు నిజమైన ఓటర్లతో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను అక్రమ పద్దతుల్లో చేజిక్కించుకున్న అప్పటి వైసిపి యంపి కోటగిరి శ్రీధర్ చేస్తున్న అరాచకాలు అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు. కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్‌లు శాప్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌లో సభ్యత్వం లేకుండానే వివిధ జిల్లాల్లో దొంగ సొసైటీలు రిజిస్ట్రేషన్ చేసారని ఆరోపించారు. మాజీ యంపి మిధున్‌రెడ్డి సహకారంతో తిరుపతిలోని ఓహోటల్‌లో అక్రమంగా సమావేశాలు ఏర్పాటు చేసారని ఆరోపణలు గుప్పించారు. తక్షణం రాష్ట్రఫుట్‌బాల్ అసోసియేషన్‌లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రాయిడు నాగేశ్వరావు, కార్యవర్గ సభ్యులు నెల్లూరి దీపక్‌రాజ్, దత్తారావు, మోటూరి సుబ్బరాజు, ఆనందలాల్, విఎస్ఎస్.రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పది లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్టు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరోగ్రండేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు ఆదేశాలతో జగ్గంపేట సిఐ ఆధ్వర్యంలో గండేపల్లి మండలంలో నాటుసారా విక్రయిస్తున్న ఓ వ్యక్తిపై దాడులు జరిపారు. ఎన్‌టి రాజాపురం గ్రామానికి చెందిన కె.శ్రీను అను వ్యక్తిని అక్రమంగా నాటుసారా తయారు చేస్తూ ఉండగా అతనిని అరెస్టు చేసి అతని వద్ద 10 లీటర్ల నాటు సారాయి, అతని ఆధీనంలో ఉన్న 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు తెలిపారు. కేసు నమోదు చేసి పెద్దాపురం



కోర్టులో హాజరు పర్చగా నవంబర్ 7వతేదీ వరకు రిమాండ్ విధించారని ఎస్సై తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పునరుజ్జీవం పేరుతో ఇళ్లను కూల్చివేస్తారా!

### కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మూసీ పునరుజ్జీవనం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూసి పునరుజ్జీవనం పేరుతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున అవినీతికి తెరదీస్తుందన్నారు. రూ.1.50లక్షల కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుల కాంగ్రెస్‌కు ఎటిఎంలా ఉపయోగించుకోవాలను కుంటుందన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమే గగనమైందన్నారు. గత పాలకులు చేసిన దాదాపు ఆరు లక్షల కోట్లపైలుచిలుకు అప్పులకు 10నెలల్లోనే రూ.60వేల కోట్ల వడ్డీలు చెల్లిస్తూ ప్రజాధానాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే నానా తంటాలు పడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో లక్షన్నరకోట్ల రూపాయల మేరకు అప్పులు చేసి మూసి పునరుజ్జీవనం పేరుతో పేదల ఇండ్లను కూల్చాలని అనుకోవడం దుర్మార్గం అన్నారు.

ఇప్పటికే మూసీ ప్రక్షాళన పేరుతో గత మూడు దశాబ్దాలుగా జైకా, జపాన్‌తో సహా ఇతర మార్గాల ద్వారా పెద్ద ఎత్తున నిధులు కూడా ఖర్చు చేశారన్నారు. మూసి సుందరీకరణ పేరుతో పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నిధులు ఖర్చు చేస్తున్నారే తప్ప మూసి పరిస్థితి ఏ మాత్రం మారలేదన్నారు. వాస్తవానికి బిజెపి మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కానేకాదు, కానీ తెలంగాణ రాష్ట్రం, ప్రజల ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తరుణంలో మళ్లీ లక్షన్నర కోట్ల రూపాయలకుపైగా అప్పులు చేసి మూసి పునరుజ్జీవం పేరుతో ప్రజలతో మోయలేని భారం మోయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తోంది. పేదల ఇండ్లను కూల్చివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేస్తున్నామన్నారు.

# ఫీజులకు బడ్జెట్ లేనప్పుడు మూసీకి రూ. 1.50 లక్షల కోట్లు అవసరమా?

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 12లక్షల మంది విద్యార్థుల ఫీజుల కట్టడానికి 4వేలకోట్లు ఇవ్వడం లేదు కానీ మూసీ సుందరీకరణకు 1.50లక్షల కోట్లు ఎక్కడినుంచి తెస్తారని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈమేరకు గురువారం కాచిగూడలో బిసిసంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గడిచిన 10నెలల కాలంలో వివిధ పన్నులు, గ్రాంట్లు ద్వారా లక్షకోట్ల ఆదాయం సమకూరినా 10నెలలకాలంలో 80వేల కోట్లు అప్పులు తెచ్చిందన్నారు. అయితే వాటితో పెద్దపెద్ద ప్రాజెక్టులకు కానీ, కొత్త పథకాలు కానీ ఏం ప్రారంభించలేదని కేవలం 16వేలకోట్లు రైతు రుణమాఫీకి ఖర్చుచేయడంతోపాటు ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. అయితే రాష్ట్రంలో ఫీజుల బకాయిలు ఇవ్వకపోవడంతో కాలేజీలు మూసివేస్తున్నారని..గురుకుల హాస్టళ్లకు అద్దెచెల్లించకపోవడంతో తాళాలు వేస్తున్నారని విద్యార్థుల ఫీజుల రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని అడిగితే అధికారులు బడ్జెట్ లేదని అంటున్నారని 4వేల కోట్లు చెల్లించలేని ప్రభుత్వం మూసీకి 1.50లక్షల కోట్లు ఎక్కడినుంచి తెస్తారని ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వం వద్దనున్న 1.80 లక్షల కోట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి నల్గొండజిల్లా బిసి జేఏసీ చైర్మన్‌గా పి.ధనుం జయ్‌కి నియామకపత్రం అందించారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, నందగోపాల్, అనంతయ్య, ఉదయ్, నరేందర్‌నేత, వనమాల నరేశ్, చాపల యాదయ్య, విజయ్‌యాదవ్, గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీని సందర్శించిన జర్మనీ పార్లమెంట్ సభ్యుల బృందం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** జర్మనీ దేశంలోని రెనిలాండ్ రాష్ట్ర పార్లమెంట్ సభ్యుల బృందం గురువారం తెలంగాణ అసెంబ్లీని సందర్శించారు. తెలంగాణ శాసనసభకు విచ్చేసిన రెనిలాండ్ రాష్ట్ర పార్లమెంట్ స్పీకర్ హెన్డ్రిక్ హేరింగ్ నాయకత్వంలోని 8మంది సభ్యుల బృందానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్,అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. జర్మనీ బృందం సభ్యులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో సమావేశమైన తెలంగాణ-జర్మనీ సభ్యుల బృందం వివిధ రంగాలలో సహకారంపై చర్చించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతం సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నతమైనవని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం 2014లో నూతనంగా ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ, శాసన మండలి ఉన్నాయని తెలిపారు. శాసనసభలో 119 మంది సభ్యులు, శాసన మండలిలో 40 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. శాసనసభ సభ్యులను ఎన్నికల ద్వారా నేరుగా ప్రజలు ఎన్నుకుంటారని, తెలంగాణ శాసనసభలో చర్చలు అర్థవంతంగా జరుపుతున్నామని తెలిపారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో అత్యాధునిక, సాంకేతిక టెక్నాలజీ ద్వారా అభి వృద్ధిని సాధిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పెట్టు బడులు పెట్టడానికి అన్ని దేశాలు ఆసక్తిని చూపిస్తున్నాయని, జర్మనీ దేశానికి కూడా అన్ని సహకారాలు అందిస్తామని తెలియజేశారు. తెలంగాణ అసెంబ్లీ, మండలి భవనాలు చారిత్రక కట్టడాలని,నిజాం హయాంలో నిర్మించిన పాత అసెంబ్లీ భవనాన్ని రూ.49కోట్లతో ఆధునీకరణ చేస్తున్నామని, త్వరలోనే శాసనమండలిని అందులోకి మార్చుతామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్,యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తోట లక్ష్మీకాంతరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నిర్మాత బి. శివరామకృష్ణ మళ్లీ అరెస్టు

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 24, ప్రభాతవార్త:** తప్పుడు పత్రాలతో వేల కోట్ల విలువ జేసే ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసినందుకు ఇటీవల అరెస్టు అయిన టాలీవుడ్ ప్రొడ్యూసర్ శివరామకృష్ణను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు గురువారం మరోసారి అరెస్టు చేశారు. ఇదిలా ఉంటే ఆరోజే అతని ఆరోగ్యం బాగలేదంటూ కోర్టులో బేయిలే వేశాడు. దీంతో ఇతని మాటలను నమ్మిన కోర్టు వెంటనే అతనికి బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాలతో బెయిల్ పొందిన శివరామకృష్ణ బెయిల్ రద్దు చేయాలని కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిగిపిన కోర్టు శివరామకృష్ణ బెయిల్ రద్దు చేశారు. దీంతో ఆయనను అరెస్టుచేసి గురువారం జైలుకు తరలించారు. రాయ దుర్గంలో 84 ఎకరాల ల్యాండ్ తనదేనంటూ శివరామకృష్ణ క్లయిమ్ చేశాడు.

అనంతరం ఆ భూమిలో బిల్డర్ మారగొని లింగంగౌడ్ సాయంతో పాగా వేశాడు. ఈ వివాదంపై 2003లో అప్పటి ప్రభుత్వం కోర్టులో కేసు వేసింది. నాటి నుంచి ఈ కేసు కొనసాగుతుంది. భూమి కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయపోరాటం చేసింది. పూర్తి వాద నలు, సాక్షాదారాలు పరిశీలించిన తరువాత శివరామకృష్ణ కోర్టుకు సమర్పించినవి నకిలీపత్రాల అని సుప్రీంకోర్టు తేల్చింది.

సుప్రీం కోర్టు తీర్పు తో ఈ నెల 22న శివరామకృష్ణతోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసు కొని శివరామకృష్ణ, చంద్రశేఖర్, లింగంగౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంకోర్టుకు వెళ్లిన తిరుపతన్న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో పలువురు పోలీసులు ఉన్నతాధికారులు పట్టుబడటం... వారి వెనుకున్న ప్రముఖ రాజకీయ నాయకులు పేర్లు బయటికి రావడం తీవ్ర దుమారాన్ని రేకెత్తించింది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన సీనియర్ పోలీస్ అధికారి తిరుపతన్న ప్రస్తుతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న బెయిల్ కోసం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసుకోగా... కేసు విచారణ కీలక దశలో ఉండగా, బెయిల్ ఇవ్వలేమన్న హైకోర్టు తిరుపతన్న బెయిల్ పిటీషన్ కొట్టివేసింది. హైకోర్టు ఆర్డర్స్‌ను సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# 750 ఎకరాలు కేటాయించండి

### రూ.300 కోట్ల పెట్టుబడి పెడతాం
### షూఆల్స్ కొరియా షూ కంపెనీ
### భారీ ప్రతిపాదనలు : మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మెడికల్, స్మార్ట్ బూట్ల ఉత్పత్తిలో ప్రపంచంలోని అగ్రగామిగా ఉన్న షూఆల్స్ కొరియన్ కంపెనీ తెలంగాణలో కర్మాగారం ఏర్పాటు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. 750 ఎకరాలు కేటాయిస్తే 300 కోట్ల రూపాయలతో అత్యాధునిక షూ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుతామని షూఆల్స్ ప్రతినిధులు కోరినట్లు వెల్లడించారు. కొరియా నుంచి వచ్చిన షూ ఆల్స్ చైర్మన్ చెవోంగో లీతో పాటు సంస్థ ప్రతినిధులు సచివాయలయంలో మంత్రిని కలిసి 87వేల మందికి ఉద్యోగాల అవకాశాలు దక్కే గిగా ఫ్యాక్టరీ ప్రతిపాదనలను ఆయన ముందు ఉంచారు. అడుగు భాగాన సోల్స్ మెడికల్ చిప్స్ ఉండే బూట్లు, పది వేల అడుగులు వేస్తే 25వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే షూతో పాటు డయాబెటిస్, అర్థరైటీస్ ఉన్న వారికి ఉపశమనం కలుగుతుందన్నారు. భారీ కర్మాగారం నెలకొల్పి ఇక్కడి నుంచి దేశీయ అవసరాలకు, అమెరికాతో పాటు ప్రపంచ మార్కెట్‌లకు షూ సరఫరా చేస్తామని వివరించారు. బూట్ల తయారీలో జంతువుల చర్మాన్ని ఉపయోగించడం అవసరం అవుతాయన్నారు.

# తీరం దాటుతున్న దానా తుపాను

### గంటకు 120 కిమీ వేగంతో ఈదురుగాలులు
### భారీనుంచి అతిభారీ వర్షాలు

**భువనేశ్వర్, అక్టోబరు 24:** వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానురాను తీవ్ర తుపానుగా మారింది. వాతావరణశాఖ అధికారులు ఈ తుపానుకు దానా పేరుపెట్టిన సంగతి తెలిసిందే గడచిన ఆరుగంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారంఉదయం 8.30 గంటలకు పరదీప్‌కు ఆగ్నేయంగా 210 కిలోమీటర్ల దూరంలో సాగర్ ద్వీపానికి 310 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంటుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. గురువారం అర్థరాత్రినుంచి శుక్రవారం వేకువజామున తుపాను తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. గంటకు 100నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని చెప్పింది. తుపాను ప్రభావం ఎక్కువగా ఒడిశా, పశ్చిమబెంగాల్‌పై ఉంటుందని ఐఎండి డిజి డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర అన్నారు. తుపాను తీరం దాటాక ఉత్తరవాయవ్య దిశగా కదులుతుందని, ఆప్రభావంతో దక్షిణ జార్ఖండ్‌లోకూడా వర్షాలు కురుస్తాయన్నారు. భారీనుంచి అతిభారీ వర్షాలు ఉంటాయి. గురు,శుక్రవారాల్లోజార్ఖండ్‌లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటాయని వివరించారు. ఇక తీవ్రతుపాను నేపథ్యంలో పూరీ బీచ్‌లో అలలు భారీగా ఎగిసిపడుతున్నాయి. సముద్రతీరప్రాంతంనుంచి పర్యాటకులతోపాటు స్థానికులను అధికారులు సురక్షితప్రాంతాలకు తరలించారు. భద్రక్‌జిల్లాలో బలమైనగాలులు వీస్తున్నాయి. తుపాను నేపథ్యంలో భారత నావికాదళం మానవతా దృక్పథంతో సహాయక చర్యలుచేపట్టేందుకు సిద్ధం అయింది. నౌకాదళకమాండ్ ఒడిశా, ఎపి, పశ్చిమబెంగాల్ అధికారులతో కలిసి కార్యకలాపాలు పర్యవేక్షిస్తోంది. నేవీ సహాయ కార్యక్రమాల్లో సహాయం అందిస్తున్నారు.అవసరమైతే ఆరోగ్యసేవలు కూడా అందిస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం ఉదయంనుంచే వర్షాలు కుండపోతగా కురుస్తాయన్న సమాచారంతో పశ్చిమబెంగాల్‌లోని తీరప్రాంత జిల్లాలను ప్రభుత్వం అప్రమత్తంచేసింది.

# నవంబరులో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
### సికిందరాబాద్ రైల్ నిలయంలో తెలంగాణ, కర్ణాటక ఎంపిలతో కేంద్రమంత్రి భేటీ

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 24, ప్రభాతవార్త:** వచ్చే నెల రూ. 430 కోట్ల వ్యయంతో చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఎంపిలతో సమావేశాన్ని నిర్వహించారు. మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 10 మంది ఎంపిలు, దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్ అరుణ్‌కుమార్ జైన్, రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సదర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోది లక్ష్యానికి అనుగుణంగా రైల్వేలో 90 శాతం రైల్వే విద్యుదీకరణ ప్రక్రియ పూర్తి చేసేలా ముందుకెళుతున్నామన్నారు. 40 రైల్వే స్టేషన్లను అభ్యువృద్ధి చేస్తామని, రూ. 650 కోట్లతో వరంగల్‌లో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కొత్త లైన్లు, డబుల్ లైన్లు, గేజ్ మార్పిడి వంటి పనుల కింద 415 కి.మీల అదనపు ట్రాక్‌ను జోడించిందన్నారు. రాష్ట్రంలో 40 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఎంపిక చేసి రూ. 2,635 కోట్ల వ్యయంతో భారీ ఎత్తున స్టేషన్ల పునరాభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఘట్‌కేసర్-యాదాద్రి ఎంఎంటిఎస్ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నట్లు చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కొనసాగుతున్న వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు, 15 ఫైనల్ లోకేషన్ సర్వే పనుల కోసమై సుమారు రూ. 83,000 కోట్ల వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం జిఎం అరుణ్‌కుమార్‌జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పది సంవత్సరాల్లో ఐదు ప్రతిష్టాత్మక వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో సహా జోన్ వ్యాప్తంగా 67 కొత్తరైలు సేవలను రైల్వే ప్రవేశపెట్టిందన్నారు. సుమారు 268రోడ్ అండర్ బ్రిడ్జిలు, 40 రోడ్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో 29 స్టేషన్లలో మొత్తం 64 లిఫ్టులు,8 స్టేషన్లలో 27 ఎస్కలేటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు కె.ఆర్.సురేష్‌రెడ్డి, ఎంపిలు గోదాం నగేష్, ఆర్.రఘురామ్ రెడ్డి, బలరాంనాయక్ పోరిక, డి.కె. అరుణ, ఈటల రాజేందర్, రఘు నందన్‌రావు, డా. కడియం కావ్య, సాగర్ ఈశ్వర్ ఖండ్రే, కలబురి ఎంపి రాధాకృష్ణ దొడ్డమణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో దక్షిణమధ్య రైల్వే జిఎం అరుణ్‌కుమార్‌జైన్ ఇతర ఎంపిలు



## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా మృతుల కుటుంబాలను పరామర్శించడానికి విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

### స్టీల్ ప్లాంట్ విషయమై..

## ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా స్పందిస్తాం

### ఎంపీ శ్రీభరత్



11లో

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి..

# కలిసికట్టుగా నడుద్దాం..




**జడ్పీ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత -గిరిజన ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చేయటం ద్వారా డోలీమోతల కష్టాలు తీరుస్తామని హామీ -ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా ఉంటామని ప్రజలకు సహకరిస్తామని వెల్లడి -సమావేశంలో భాగస్వామ్యమైన విశాఖ, అరుకు ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేతోపాటు మూడు జిల్లాల కలెక్టర్లు**



విశాఖపట్నం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా సర్వతోముఖాభి వృద్ధికి అందరం కలిసి కట్టుగా నడుద్దామని, సమిష్టి కృషి చేద్దామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుద్దామని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం చైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో హోంమంత్రి ముఖ్య అతిధిగా పాల్గోని మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని , క్షేత్రస్ధాయిలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. డయేరియా లాంటి మహమ్మారి దాడి చేయకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఓవర్ హెడ్ ట్యాంకులను తరుచూ శుభ్రం చేయాలని క్లోరినేషన్ ప్రక్రియను నిరంతరం చేపట్టాలని చెప్పారు. మురుగు కాలువలకు ఆనుకొని తాగునీటి పైపు లైన్లు ఏర్పాటు చేయరాదని జలజీవన్ మిగతా 11లో

### ఏపీఈపీడీసీఎల్‌కు

## జాతీయ అవార్డు

### అవార్డు అందుకున్న సీఎండీ పృధ్వీతేజ్ ఇమ్మడి





విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) మరో జాతీయ అవార్డును సొంతం చేసుకొంది. ఢీల్లీలో ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఈనెల 22నుంచి 23 వ తేదీ వరకు 18వ జాతీయ ఇందన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు లో ఇంధన రంగంలో వివిధ అంశాల్లో విశేష ప్రతిధభ కనబరచిన సంస్ధలకు 12వ ఇన్నొవేషన్ ఇంపాక్ట్ అవార్స్డు ఫర్ డిస్కమ్స్ పేరిట అవార్డులు ప్రధానం చేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందిచేందుకు ఎన్నొ ఆవిష్కరణలను రూపొందింస్తూ నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న ఏపీఈపీడీసీఎల్ కు కేటగగిరీ ఎఫ్ ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ లార్జ్ డిస్కమ్స్ కేటగిరీ లో అవార్డు లభించింది. న్యూఢీల్లీ లోని కన్నాట్ ప్లేస్ ది లలితలో బుధవారం జరిగిన అవార్డుల ప్రదానోత్స వ కార్యక్రమంలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స చైర్మన్ అనిల్‌రాజ్దన్ చేతుల మీదుగా ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ ఇమ్మడి ఈ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా సీఎండీ పృధ్వీతేజ్ మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు సిబ్బంది ఉత్తమ పనీతీరుకు నిదర్శనంగా సంస్థ జాతీయ అవార్డును సొంతం చేసుకుందని తెలిపారు. ఉద్యోగులు జవాబుదారీతనం పారదర్శకతతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలందించడం ద్వారా సంస్థ మరెన్నొ అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా సంస్థ అధికారులకు సిబ్బందికి సీఎండీ అభినందనలు తెలియజేసారు.

## అవినీతి అధికారులపై సీపి కొరడా

**ఇద్దరు ఎస్.ఐలు, హోంగార్డులు సస్పెండ్ -అవినీతి చేస్తే సహించేది లేదు. సీపీ బాగ్చి హెచ్చరిక**



విశాఖక్రైమ్, ప్రభాతవార్త

విశాఖ సిటీ పరిధిలోని విధులలో అవినీతికి పాల్పడి అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఇద్దరు ఎస్ ఐ లను ఇద్దరు హోం గార్డులను నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి సస్పెండ్ చేశారు. సస్పెండ్‌కి గల కారణాలను గురువారం వెల్లడించారు నగరంలో మహారాణి పేట ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు కు చెందిన ఒక ఎస్.ఐ , హోం గార్డు, రెండవ పట్టణ ట్రాఫిక్ పోలీసు స్టేషనుకుచెందిన ఒక ఎస్.ఐ, హోం గార్డు ఈనెల 17న బీచ్ రోడ్డు లోని ఒక ప్రముఖ హోటల్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం మత్తులో ఉన్న డ్రైవర్, రైడర్ల ను డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులు నయోదు చేస్తామని బెదిరించి ఒక ఆటో డ్రైవర్ సహాయంతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని మీడియా ద్వారా సిపి దృష్టికి వెళ్ళింది. పోలీసు కమిషనర్ బాగ్చి పై సంఘటన పై తీవ్రంగా స్పందించి సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడే విషయం వాస్తవమని తేలడంతో ఎం ఆర్‌పేట ట్రాఫిక్ ఎస్ ఐ షేక్ నజరుద్దీన్ లను హోం గార్డులు ఆర్ వెంకట త్రినాధ్, సి హెచ్ శివగణేష్ లను విదుల నుంచి సీపీ సస్పెండ్ చేశారు. ఈసందర్భంగా సీపీసిబ్బందినుద్దేశించి మాట్లాడుతూ మిగతా 11లో

### కేజీహెచ్ లేడీస్ హాస్టల్‌ను సందర్శించి

## విద్యార్థులతో మాట్లాడిన హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం,అక్టోబర్ 23, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని కేజీహెచ్ హాస్పిటల్ మెడికల్ కాలేజీ హాస్టల్‌ను రాష్ట్ర హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీ భరత్ పరిశీలించారు. విద్యార్ధుల యోగక్షేమాలు అడిగ తెలుసుకున్నారు. హాస్టల్ భద్రతా అంశాలపై కలెక్టర్, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ నేతలు



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరు కున్న ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి గురువారం వైయ స్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అనంతరం విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైఎస్ఆర్సీపీ వ్యతిరేకం అని వివరించారు. ప్రైవేటీకరణ జరగ కుండా కేంద్రాన్ని ఒప్పించడంలో చంద్రబాబు అండ్ కో విఫల మయ్యారు. స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది అని ఆక్షేపించారు. కూటమి పాలనపై 100రోజుల్లోనే వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని అన్నారు. దసపల్ల, ఎన్‌సిసి భూములతో తనకు ఎటువంటి సంబందం లేదు అని తెలిపారు. ఎలాంటి విచారణకైన నేను సిద్ధం అని సవాల్ విసిరారు.ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎటువంటి అభ్యంతరం లేదు అని తెలిపారు. డయేరియా బాధితులను వైయస్ జగన్మోహన్‌రెడ్డి పరామరి ్శస్తారు అని అన్నారు. డయేరియాతో 14మంది మరణించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాను అని వివరించారు. పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తాము అని ఆశాభావం వ్యక్తం చేశారు. దీపావళి తర్వాత రీజినల్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరిస్తాను అని అన్నారు. పార్టీ బలోపేతం కోసమే రీజనల్ కోఆర్డినేటర్లు జిల్లా అధ్యక్షులు మార్పు అని తెలిపారు.



## మామూళ్ల మత్తులో రవాణా శాఖ..

### క్వారీ యజమానులతో కుమ్మక్కు.. -తూతూ మంత్రంగా కేసులు



అనకాపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రవాణ శాఖ మామూళ్ల మత్తులో జోగుతుందనే విమర్శలు జోరుగా ఉన్నాయి. సుమారు ఇరవై గ్రామాల ప్రజలు నుంచి నిత్యం ఆరోపణలు వినిపిస్తున్న కనీసం చలించడం లేదు అచ్యుతాపురం రాంబిల్లి సేజ్‌లో పారిశ్రామిక అవసరాల కోసం నిత్యం వందలాది లారీలు అనకాపల్లి అచ్చుతాపురం, రోడ్డులో తిరుగుతున్నాయి. వాస్తవానికి ఈ రహదారిపై 30 టన్నులకు మించి వాహనాలు తిరగరాదనే నిబంధనలు ఉన్నాయి.కాని గత ఆరు నెలలుగా రోజూ వందలాది లారీలు సుమారు 60 టన్నుల లోడ్‌తో రేయింబవళ్ళు తిరుగుతున్నాయి ఆర్ అండ్ బీ అధికారులు భారీ వాహనాలు ఈరోడ్డులో ప్రయాణం నిషిద్ధం అంటూ హెచ్చరిక బోర్డులు దారి పొడువునా పెట్టారు. ఈ హెచ్చరిక నిబందనలు బేఖాతరు చేస్తూ వాహనాలు తిరుగుతున్నా దవాణా శాఖ అధికారులు అటు తొంగిచూడ దం లేదు ఇందుకు కొన్ని ఆరోపణలు ఈ శాఖపై వినిపిస్తున్నాయి. రవాణా శాఖ అధికారులు క్వారీ యజమానులతో ఒక అవగాహన కు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం అయితే పలు పత్రికల్లో దీనిపై కథనాలు రావడంతో తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ రహదారిపై నిత్యం పలు కంపెనీలకు చెందిన వందలాది బస్సులు, ద్విచక్రవాహనాలు సుమారు 20గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు విస్తరణకు నోచుకోలేదు ఈ రహదారిపై హెవీ వాహనాలు శరవేగంగా వెడుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాంబిల్లిలో జాతీయ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని హెవీ లోడ్ వాహనాలును ఆపరాదని గత జిల్లా కలెక్టర్ రవాణా శాఖ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. నిబంధనలకు విరుద్ధమైన అదేశాలను జిల్లా కలెక్టర్ జారీ చేశారు. మునగపాక బ్రిడ్జికి పొంచి ఉన్న ముప్పు ఈ రహదారిపై కాలకమైనది ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి కాలం చెల్లిన ఈ బ్రిడ్జి పై హేవీ లోడ్ తో లారీలు ప్రయాణిస్తుండడంతో ఇది కూలిపోయే ప్రమాధం ఉందని తక్షణ చర్యలు తీసుకోవాలంటూ మునగపాక మండల పరిషత్ సమావేశంలో ఈ మేరకు తీర్మినం కూడా చేశారు. అలాగే మునగపాక రైతు సంఘం, అన్ని రాజకీయ పార్టీలు, దీనిపై ఆందోళన కూడా మిగతా 11లో

## అమ్మవారిని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

యలమంచిలి,అక్టోబర్ 23, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురం మండలం మోస య్యపేట గ్రామంలో శ్రీదుర్గాంబికా అమ్మవారి పండుగ సందర్భంగా మోసయ్యపేట తెలుగుదేశంపార్టీ నాయకులు ఆహ్వానం మేరకు తెలుగు దేశంపార్టీ రాష్ట్రకార్య నిర్వాహక కార్య దర్శి కర్రి సాయికృష్ణ అమ్మవారిని దర్శించారు. ఈకార్యక్రమంలో దేవర కృష్ణ గ్రామ అధ్యక్షుడు, పుర్రెగోపి నాయుడు, పుర్రె రవిచంద్ర,పుర్రె రాజు, ఈగల గంగరాజు, కిలాడి శ్రీను, ఉరిటి హారీష్, అయ్యప్ప, విల్లూరి సాయిరాం, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో జీకేవీది కేజీబీవీ గిరి బాలిక ఎంపిక




గూడెం కొత్తవీధి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

మండలంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న గొల్లోరి తులసి అండర్ 17 రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికయింది. ఆటలలో ప్రతిభ కనబరుస్తూ జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు మండలానికి గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి అన్నారు. గురువారం తమ సిబ్బందితో విద్యార్థిని అభినందించి పుష్పగుచ్ఛం అందజేశారు. కీర్తి ప్రతిష్టలతో ఉన్నతంగా ఎదగాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది,పిఈటి పాల్గొన్నారు.

## చింతూరు సబ్‌పోస్ట్ ఆఫీస్ ఎదుట ఉద్యోగుల నిరసన

చింతూరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోస్టల్ ఉద్యోగులు గురువారం చింతూరులోని సబ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. తపాలా కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. రద్దు చేసిన ఎన్ ఎఫ్ పి ఈ, ఏఐపిడియు గ్రూప్ సి యూనియన్ గుర్తింపును తక్షణం పునరుద్ధరించాలని, పోస్టల్ యాక్ట్ కమీటిని వెంటనే నియమించాలని, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, కారుణ్య నియామకాల్లో ఉన్న నిబంధనలను తొలగించాలని, నూరు శాతం ఉద్యోగ అవకాశం కల్పించాలని, సాధ్యం కానీ టార్గెట్లను వెంటనే నిలుపుదల చేయాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలోసబ్ పోస్ట్మాస్టర్ విగ్నేష్, బిపిఎంలు పులి వెంకటనారాయణ, సూరినేని శ్రీనివాస్ బాబు, ప్రశాంత్, కుమార్, కాంతి కుమార్, ఈ రాములు, చొప్పలి శీను, ఆదినారాయణ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

### ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -

### మాజీ మంత్రి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, అక్టోబర్, 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు , మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం అరకులోయకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. అందుకే ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ తొలగించిన వారిని మళ్ళీ పెన్షన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. వేలాది మందికి వైసీపీ ప్రభుత్వం రేషన్ కార్డులు తొలగించిందన్నారు . అయితే టీడీపీ హయాంలో వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎన్నిక ల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వదేనని, కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందుతుందన్నారు. పేదవారు ఆర్థిక అభివృద్ధి చెందలంటే చంద్రబాబు నాయుడు ఆలోచన విధానమేనని, త్వరలో ప్రతి పేదవాడికి ఎన్నికలో ఇచ్చిన హామీలో భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ కూటమి ప్రభుత్వం ఇస్తుందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, పద్మపురం పంచాయతీ నాయకులు కిల్లో సాయిరాం, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నుయిక్ రమేష్,టీడీపీ నాయకులు చట్టు అప్పలరాజు, డేవిడ్, సునీల్, కామేశ్వరారావు, టీడీపీ మహిళ నాయకులు ఎల్ బి కళావతి,వంతల ద్రౌపతి, నూకరత్నం,ధినా రాణి,సౌజన్య,టీడీపీ యువ నాయకులు స్వామి, మోహన్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం- ఎండిఓ "దెందుకూరి"

నక్కపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలపై అవగాహన లేని నిరక్షరాస్యులకు అవగాహన కల్పించి వారిని ఉత్తేజపరిచే కార్యక్రమంఉల్లాస్ పథకం అని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం పై మండల స్థాయిలో ఏర్పాటు చేయబడిన కమిటీ గురువారం విజయవంతం చేసే విషయమై సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ప్రతి గ్రామంలో 10 మంది నిరక్షరాస్యులు ని గుర్తించి, వారికి చదువు చెప్పడం కొరకు ఒక వాలంటీర్ ని ఏ విధమైన పారితోషకం లేకుండా స్వచ్ఛందముగా ముందుకు వచ్చే వారిని ఒకరిని గుర్తించి, వారికి అంగన్వాడీ కేంద్రంలో సాయంత్రం 5 గంటల తరువాత చదువు చెప్పడం కొరకు నియమించాలని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వారికి ప్రభుత్వం నుండి ఒక ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందని, ఆ ధ్రువ పత్రం భవిష్యత్ లో ఎంతో ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమం రూపొందించారని ఏపీఎం శ్రీనివాసరావు అన్నారు. ఇందులో అంగన్వాడీ కేంద్రంలో ఉన్న చదువురాని ఆయాలు,మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు లో చదువురాని వారిని కూడా గుర్తించి చదువు నేర్పించాలని ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ లు నూకరాజు, నరేష్ సిడిపిఓ శ్రీవిద్య, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవితవ్యం క్రమశిక్షణతో కూడిన విద్యతోనే సాధ్యం



వి.ఆర్.పురం, అక్టోబర్, 24, ప్రభాతవార్త

విద్యార్థులు భావి భారత పౌరులని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని, వి.ఆర్.పురం ఎస్ఐ ఎం.సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రం వి.ఆర్.పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అక్టోబర్ 21, పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమాజంలో పోలీసుల పాత్ర, అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు చట్టం, న్యాయస్థానాల పై అవగాహన పెంచుకోవాలని కోరారు. విద్యార్థులు సమాజంలో జరిగే మంచి చెడులను పరిశీలిస్తూ, మంచిని అలవరుచుకోవాలని, చెడును చేధించవద్దని ఆయన పిలుపు నిచ్చారు. అది తాము ఉన్నత శిఖరాలను అధిరోహించటానికి ఉపయోగపడుతుందని ఎస్ఐ సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.రాజు, అధ్యాపకులు ఎస్. సాయిరమణ, శివ ప్రసాద్, అతిథి అధ్యాపకులు గూటాల.వెంకటేశ్వర్లు, జి. శివరాజు, వి. లక్ష్మయ్య, ఎస్. సత్యనారాయణ, ఎస్. నరసింహారావు, మురళీధర్, పోలీస్ సిబ్బంది కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వెళ్లి... ఆరోగ్యంతో తిరిగొచ్చి..!

### ఐటీడీఏ పీవో, ఏటిడబ్ల్యూఓ కృషితో పాఠశాలకు విద్యార్థి

కొయ్యూరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త




తీవ్ర అనారోగ్యానికి గురై, ఇంగ్లీషు వైద్యం చేయించుకోవడానికి కూడా సహకరించని ఓ గిరిజన విద్యార్థి ఎట్టకేలకు పాడేరు ఐటీడీఏ పీఓ అభిషేక్, కొయ్యూరు ఏటిడబ్ల్యూఓ క్రాంతికుమార్ కృషి, పట్టుదల ఫలితంతో ఆరోగ్యంతో గురువారం పాఠశాలకు తిరిగి వచ్చిన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని డౌనూరు జిటిడబ్ల్యూ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి కొర్ర సురేష్ గత నెలలో తీవ్ర అనారోగ్యం పాలవగా, పాఠశాల హెచ్ఎం ప్రభుదాస్, ఉపాధ్యాయులు జెవిగిరిబాబు, హెచ్ డబ్ల్యు ఓ హరిదేవ్ తదితరుల సమాచారం మేరకు, ఐటీడీఏ పీవో అభిషేక్ ఆదేశాలతో ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని స్థానిక ఆసుపత్రులలో వైద్యం చేయించే ప్రయత్నం చేసి, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి కూడా తరలించడం జరిగింది. అయితే చింతపల్లి మండలం, కుడిసింగి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు కలుగజేసుకొని, తమ కుమారుడికి ఇంగ్లీషు వైద్యం చేయించడం తమకు ఇష్టం లేదంటూ , నాటు వైద్యం చేయించుకుంటామంటూ మొండిపట్టు పట్టడంతో కాకుండా విద్యార్థి సురేష్ ను బలవంతంగా ఇంటికి తీసుకుపోయే ప్రయత్నం చేశారు. దీనితో ఐటీడీఏ పీవో ఆదేశాలతో ఏ టి డబ్ల్యు ఓ క్రాంతి కుమార్ పోలీస్ బందోబస్తు మధ్య విద్యార్థికి వైద్యం అందించే ప్రయత్నం చేశారు. అంతేగాక పట్టు వదలక విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు. అయితే అక్కడ చికిత్స పూర్తయిన తర్వాత విద్యార్థి కొర్ర సురేష్ ఆసుపత్రి నుండి పరారయ్యాడు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఆరోగ్యంగా ప్రత్యక్షమవడంతో హెచ్ఎం ప్రభుదాస్, ఉపాధ్యాయులు జెవి గిరిబాబు, హెచ్ డబ్ల్యు ఓ హరిదేవ్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదివాసి రైతులకు ఐరన్ ఫెన్సింగ్ పంపిణీ చేయాలి

### పర్యటకంగా అభివృద్ధి చేస్తూ యువతకు అవకాశాలు కల్పించాలి : ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు మొట్టడం రాజు బాబు

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 24, ప్రభాతవార్త



ఆదివాసి రైతాంగానికి ఐటీడీఏ ద్వారా ఐరన్ ఫెన్సింగ్ పంపిణీ చేపట్టాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు మొట్టడం రాజుబాబు, రాష్ట్ర కార్యనిర్వాహన అధ్యక్షుడు పి రామకృష్ణ కోరారు. బుధవారం పాడేరు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్లో సమావేశమై కలెక్టర్ కు ఆదివాసిల సమస్యలు స్థితిగతులపై చర్చించారు. ఆదివాసి యువతకు ప్రభుత్వం ఆర్థికపరమైన సహాయం అందించాలని రైతులు ఖరీఫ్ సీజన్లో పండించే పంటలను పశువుల బారి నుండి కాపాడుకునేందుకు ఐరన్ ఫెన్సింగ్ పంపిణీ ఐటీడీఏ ద్వారా చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. తాత్కాలిక కంచెలు ఏర్పాటుతో రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారని సంవత్సరానికి ఒకసారి కంచె ఏర్పాటుకు అధిక మొత్తం వెచ్చించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఐటీడీఏ సహకారంతో ఇనుప కంచెను రైతులకు అందించగలిగితే రైతులు అన్ని సీజన్లలో పంటలు పండించేందుకు అవకాశం ఉంటుందని తద్వారా ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు. ఆదివాసి రైతుల పంట పొలాలలో విద్యుత్ మోటర్ సదుపాయం కల్పించాలని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి గిరిజన ఆదివాసి రైతాంగాన్ని కాపాడాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలు అందాలను విరజల్లుతూ చూపరులను ఆకట్టుకుంటున్నాయని ఆ ప్రాంతాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దగలిగితే జిల్లా పర్యటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు లేక ఎంతోమంది నిరుద్యోగులు యువత తప్పుదోవ పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఉపాధి అవకాశాలు లేక అనేకమంది కుటుంబ పోషణకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రత్యేక చొరవ చూపించి యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ దినేష్ కుమార్ ను కోరారు.

## 'బోడపాటి'ని అభినందించిన రాష్ట్ర మంత్రులు

నక్కపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త



రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తును రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేషులు తోపాటు పలువురు జనసేన పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అభినందించారు. పార్టీ కోసం కష్టపడే వారికి ప్రతిఫలం ఉంటదా అనడానికి నువ్వే నిదర్శనని భవిష్యత్తు లో పార్టీ కోసం మరింతగా కష్టపడి పని చేయాలని రాష్ట్ర పౌరసరపాలక మంత్రి మనోహర్ అభినందిస్తూ శివ దత్తుకు చెప్పారు.

## గుంటూరు అథ్లెటిక్స్ పోటీలో స్వర్ణ పథకం పొందిన విద్యార్థికి సత్కారం



అరకులోయ, అక్టోబర్, 24 ప్రభాతవార్త

గుంటూరు సౌత్ జోన్ నాగార్జున యూనివర్సిటీలో జూనియర్ నేషనల్ స్థాయిలో ఇటీవల జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్లు, 400 మీటర్లు లో స్వర్ణ పథకం సాధించిన విద్యార్థి శెట్టి లోహిత్ ను గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సత్కరించి, నగదు బహుమతి అందజేశారు. ఈ మేరకు స్వర్ణ పథకాన్ని గెలుపొందిన విద్యార్థి లోహిత్ కి స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ .పట్టాసి చలపతి రావు శాలువాతో సత్కరించి, నగదు బహుమానం అందించి అభినందించారు. కాగా భువనేశ్వర్ లో త్వరలో జరగబోయే జూనియర్ నేషనల్స్ లో పాల్గొనేందుకు గాను పట్టాసి ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చలపతిరావు తెలియజేశారు. క్రీడా పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపే విద్యార్థిని, విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు.

## నూతన టౌన్ సీఐను కలిసిన ప్రజాసంఘాల నాయకులు

నర్సీపట్నం అక్టోబర్, 24 ప్రభాతవార్త



ఇటీవల నర్సీపట్నం టౌన్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీ.గోవిందరావును నర్సీపట్నం. ప్రజాసంఘాల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నర్సీపట్నంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, కాపు సంఘం నాయకులు రమణ, మోపాడ సోవేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎం డిగ్రీ కళాశాలలో విజయవంతమైన రక్తదాన శిబిరం



నర్సీపట్నం అక్టోబర్, 24 ప్రభాతవార్త

నర్సీపట్నం ఏబీఎం డిగ్రీ కళాశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరంను నర్సీపట్నం గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం సౌజన్యంతో నిర్వహించారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ మారుతీకృష్ణ సెక్రటరీ డాక్టర్ మహేష్, పూర్వ డిస్ట్రిక్ గవర్నర్లు డాక్టర్ ఎ.గోపాలరావు, డి. రాఘవేంద్రరావు, ఇతర లయన్స్ క్లబ్ సభ్యుల నేతృత్వంలో ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మెగా రక్తదాన శిబిరానికి రిషి కళాశాల కరస్పాండెంట్ కె. సతీష్, ఏబిఎం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎ. గిరిబాబు, ఏబిఎం కళాశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రామకృష్ణ, ఎ.కుమార్లు సహకరించారు. ఈ శిబిరంలో మొత్తం 70 యూనిట్ల రక్తాన్ని విద్యార్థుల సేకరించుటలో ఏబిఎం, రిషి, శ్రీసాయి, ఎంఎల్ఎఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాకేతర సిబ్బంది తోడ్పాటు అందించారు. దీంతో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది.

## పిఆర్‌టియు గోడపత్రిక ఆవిష్కరణ

నక్కపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త



నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా పిఆర్టియు ఆధ్వర్యంలో గోపీనాథ్ పర్యవేక్షణలో జరగనున్న జిల్లా స్థాయి బాలల ప్రతిభా పోటీలు గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నర్సీపట్నం వేదికగా చిత్రలేఖన%శీ% ,దేశభక్తి గీతాలు ,పద్య పఠనం,వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ ,జానపద నృత్యాలు, విచిత్ర వేషధారణ మొదలగు అంశాలపై పి ఆర్ టి యు అనకాపల్లి వారు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఎస్. రాయవరం మండలం జి. సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాలలు అన్ని అంశాలలో ముందు ఉండాలని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, ఇటువంటి మంచి కార్యక్రమాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాయవరం మండలం అధ్యక్షులు భద్ర రావు, సమన్వయకర్త సత్యనారాయణ , ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు ప్రకాష్ కొండబ్బాయి,రమేష్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

### జీకేవీది సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి



గూడెం కొత్తవీధి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

మండలంలో అనధికారికంగా గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని జీకేవీది సబ్ ఇన్స్పెక్టర్ అప్పల సూరి తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని ఆయన గురువారం పరిశీలించారు. 18 ఏళ్ల లోపు వారికి బెల్ట్ షాపులు నిర్వాహకులకు మద్యం ఇవ్వద్దని దుకాణ యజమానులకు సూచించారు. లైసెన్స్ పొందిన వారు మాత్రమే దుకాణాలు నిర్వహించాలని అనధికారికంగా బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు చేపట్టి కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం దుకాణ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత మద్యం దుకాణ యాజమాన్యంపై ఉందని ఇష్టానుసారంగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే చట్ట పరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ముఖ్యంగా జాతీయ రహదారులుగా తీర్చిదిద్దుతున్న రింతాడ పెదవలస రంపుల ప్రాంతాలలో మద్యం విక్రయాలు జరపరాదన్నారు.

# బందురు సరస్సును శుభ్రం చేసిన గ్రామస్తులు

నక్కపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక గ్రామంలో ఉన్న పవిత్ర పుణ్య సరస్సు అయినా బందరు సరస్సులో చెత్తాచెదారాన్ని నాచు నుతొలగించారు. టిడిపి మండల శాఖ నాయకులు, మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో ఇబ్బందులు సరస్సును మంగళవారం గ్రామస్తులు కలసి శుభ్రం చేశారు. శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు ఈ బంధురు సరస్సులో స్నానమాడి స్వామి వారిని దర్శించుకుంటారు. అటువంటి ఇబ్బందులు సరస్సు చుట్టూ చెత్తాచెదారం నాచు ఉండడంవల్ల గమనించిన కొప్పుశెట్టిబుజ్జి పర్యవేక్షణలో శుభ్రం చేశారు. ఆయనతోపాటు తోలేటి శ్రీను, ఎనర్జీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీను ఉన్నారు.

# భూముల మ్యుటేషన్ గిరిజనుల హక్కు

### అక్రమ వసూళ్లకు పాల్పడితే సస్పెన్సన్ తప్పదు

### గిరిజనులకు సక్రమంగా రేషన్ పంపిణీ:

### జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్:




పాడేరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో భూముల మ్యుటేషన్లు గిరిజనుల హక్కుని గిరిజన భూములను నిర్దిష్టమైన గడువులోగా మ్యుటేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్ ఆదేశించారు. గురువారం స్థానిక ప్రైవేటు కల్యాణ మండపంలో పాడేరు డివిజన్ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి మ్యుటేషన్లకు నోటరీ అఫిడవిట్లు తీసుకోవాలసిన అవసరం లేదని స్పష్టం చేసారు. నోటరీ అడుగుతున్నారని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మ్యుటేషన్ చేయడానికి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మ్యుటేషన్ సర్వేకు వెళ్లినపుడు భూ యజనులు ఎవరు ? ప్రస్తుతం భూమి పై ఎవరు సాగులో ఉన్నారని పరిశీలించాలని సూచించారు. సమాచారం పూర్తిగా సేకరించి వి.ఆర్. ఓ లాగిన్ నుండి ఆర్. ఐ. కి ఆర్ ఐ నుండి తాహశీల్దారు లాగినికి పంపించి 30 రోజులలోగా మ్యుటేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వి. ఆర్. ఓల రిపోర్టు మేరకు మ్యుటేషన్ జరగాలని స్పష్టం చేసారు. తాహశీల్దారుల లాగిన్లో 275 ముటేషన్లు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అదే విధంగా వి ఆర్ ఓల లాగిన్ లో 84 ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో పేదలకు రేషన్ చాలా ముఖ్యమని రేషన్ పంపిణీలో జాప్యం జరగకూడదన్నారు. లబ్దిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని చెప్పారు. తాహశీల్దారులు రేషన్ షాపులు, ఎం ఎల్ ఎస్ పాయింట్లను తనిఖీ చేసి రేషన్ సక్రమంగా పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ పంపిణీకి వి. ఆర్. ఓలు సమయానికి అథెంటికేషన్ వేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రేషన్ డీలర్లు ఖాళీలు ఉంటే ప్రతిపాదనలు పంపిస్తే భర్తీ చేస్తామని అన్నారు. రేషన్ బియ్యం ఎక్కడైనా పక్కదారి పడితే సంబంధిత సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఎం.డి.యు ఆపరేటర్లను తనిఖీ చేయాలని తాహశీల్దారులకు సూచించారు. భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న సర్వే ఫొటోలను సేకరించి తాహశీల్దారు గ్రూపులో పొందుపరచాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పైనే ఉందన్నారు. ప్రభుత్వ భూములు, బంజరు భూములు అన్యాకంతం జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. మీకోసంలో స్వీరించిన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. సెల్ టవర్లు నిర్మాణాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయని అన్నారు. సెల్ టవర్ల వలన రేడియేషన్ ఉండదని జియో అధికారి సత్యా తెలియ జేసారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. బి. పద్మావతి, పి. యం. యు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, 11 మండలాల తాహశీల్దారులు, డిప్యూటీ తాహశీల్దారులు, ఆర్. ఐలు, వి. ఆర్. ఓలు తదితరులు పాల్గొన్నారు.

# పాత ఆర్‌అండ్‌బి రోడ్డును దోచేస్తున్న హైవే రోడ్డు?

### ఉన్నతాధికారులకు ఫిర్యాదుకై స్థానికుల సమాయత్తం

కొయ్యూరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని కాకరపాడు నుండి కాట్రగడ్డ వరకు జరుగుతున్న ఎన్ హెచ్ 516ఇ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా పాత ఆర్ అండ్ బి రోడ్డులను నిబంధనలకు విరుద్ధంగా తవ్వేయడం పట్ల స్థానికులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. మండలంలో హైవే రోడ్డు నిర్మాణం ఆనందమే అయినప్పటికీ, ఇప్పటివరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు కొన్నిచోట్ల ప్రక్కగా అలాగే ఉండిపోయింది. ఈ రోడ్లను స్థానిక రైతులు పొలాలకు వెళ్లడానికి తదితర అవసరాలకు వినియోగించుకోవచ్చు అని భావించారు. అయితే హైవే రోడ్డు కాంట్రాక్టర్ ఈ పాత రోడ్లను తవ్వేసి ఆ గ్రావెల్ మెటల్ తదితరాలను హైవే రోడ్డు నిర్మాణానికి వినియోగించుకుంటున్నారు. దీని వలన పాత రోడ్లు స్థానే పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే మండలంలోని కాకరపాడు, పిట్టచలం మధ్య ప్రక్కనే ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును హైవే రోడ్డు కాంట్రాక్టర్ పూర్తిగా తవ్వేసి పెద్ద లోయలాగ తయారుచేసి, వదిలేయడం పట్ల స్థానికులు అభ్యంతర వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి సమాయత్తం అవుతున్నారు.

## 6వతేదీ నాటికి ఇంద్ర ధనుస్సు పూర్తి చేయాలి: డా.నాగార్జున



రాజవొమ్మంగి అక్టోబర్, 24, ప్రభాతవార్త

మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో ఇంటింటా సర్వేలో 16 సం. లోపు వయస్సువారికి వ్యాధి నిరోధక టీకాలు వేయకపోతే వెంటనే వేసి 6తేదీ లోపు పూర్తి చేయాలని జడ్డంగి పి. హెచ్.సి డా.నాగార్జున వైద్యసిబ్బంది, ఆశలకు సూచించారు. గురువారం జడ్డంగి పి. హెచ్.సి లో ఆశ వర్కర్ల సమావేశం జరిగింది. సీజనల్ వ్యాధులు, డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలపై వివరించారు. జ్వరపీడితులను గుర్తించి పి. హెచ్.సి కి తరలించాలని అన్నారు. ఈకార్యక్రమంలో డా నాగార్జున, యం.పి. హెచ్.ఇ.ఓ లక్ష్మనరావు, హెచ్.వి.చిన్నయ్యమ్మ, రమణ, యం.ఎల్. హెచ్.పిలు మురళి, సరస్వతి, లక్ష్మి, భవాని, కుమారి, హెల్త్ అసిస్టెంట్స్ శ్యామ్యూల్, పద్దరాజు, రాజబాబు, ఏ. ఎన్. యంలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం

రాజవొమ్మంగి అక్టోబర్, 24, ప్రభాతవార్త




రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం గురువారం వెలుగులోకి వచ్చింది. రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి కళాశాలలో విద్యార్థినులు మౌలిక సౌకర్యాలు పరిశీలనకు వెళ్లగా అక్కడ బియ్యం నిల్వ ఉంచిన విషయంపై ఉన్నత స్థాయి అధికారులకు తెలిపారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలతో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి కళాశాలలో విచారణ చేశారు. విద్యార్థినులు, ప్రిన్సిపాల్, సిబ్బందిని డిడి విచారించారు. కళాశాలలో గల ఒక క్వార్టర్ లో నిల్వ ఉంచిన 34 బస్తాలు (1,700 కిలోలు) బియ్యం, 10 కిలోలు చింతపండును గుర్తించారు. బియ్యం, కందిపప్పును అడ్డతీగల గోడౌన్ కు తరలించారు. తన ప్రమేయంతోనే బియ్యం నిల్వ ఉంచడం జరిగిందని ప్రిన్సిపాల్ అంగీకరించిదని విజయశాంతి తెలిపారు. విచారణ నివేదికను పి.ఓ కు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 6 ఏ కేసు మనమోదు చేసినట్లు తహసీల్దారు కె.సూర్యారావు తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.కె.కరీముల్లా, ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో సూర్యాకాంతం, యం.ఇ.ఓలు కె.వి.వి సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, సి.ఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడు ఆరు పంచాయతీల్లో విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి అక్టోబర్, 24, ప్రభాతవార్త

శుక్రవారం 11కె.వి. జడ్డంగి ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతులు, లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా అమీనాబాద్ ,చికిలింత, లోదొడ్డి ,మారేడుబాక ,వాతంగి ,వంచంగి సంబంధించిన గ్రామాలకు ఉ.08 గం. నుండి 1 గం.వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డి.ఇ.ఇ దివాకరరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరంచ వలసిందిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.దివాకర రావు కోరుతున్నారు.

# జిల్లా విద్యాశాఖాధికారుల బదిలీ

అనకాపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో విద్యాశాఖాధికారుల బదిలీ జరిగింది. విశాఖపట్నం జిల్లా విద్యా అధికారి గా .ఎన్. ప్రేమ్ కుమార్, అనకాపల్లి జిల్లా పాఠశాల విద్యా అధికారి గా జీ. అప్పారావు నాయుడు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు విశాఖపట్నం జిల్లా పాఠశాల విద్యా అధికారి గా పనిచేసిన ఎల్. చంద్రకళ పల్నాడు జిల్లా పాఠశాల విద్యా అధికారి గా బదిలీ అయ్యారు. అనకాపల్లి జిల్లా పాఠశాల విద్యా అధికారి గా పనిచేసిన ఎం. వేంకట లక్ష్మమ్మను ఏలూరు జిల్లా విద్యా అధికారి గా బదిలీపై వెళ్లారు.

## బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులు

# రెండు గంటల పైగా మెయిన్ రోడ్డుపై ధర్నా...

### తక్షణం వంట సిబ్బందిని మార్చాలంటూ పెద్ద ఎత్తున నిరసనలు...







ఎలమంచిలి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో బీసీ గర్ల్స్ హాస్టల్లో విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడం లేదని అదే విధంగా అక్కడ పనిచేస్తున్నటువంటి వర్కర్స్ విద్యార్థులను అసభ్యకరమైన మాటలు మాట్లాడుతున్నారని విద్యార్థులు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం బాలాజీ డివిజన్ సెక్రెటరీ మణికంఠ డివిజన్ ప్రెసిడెంట్ కేశవ మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులు పడుతున్నటువంటి ఇబ్బందులను పలుమార్లు ఉన్నత అధికారులకు తెలియజేసినప్పటికీ కూడా ఏ అధికారి కూడా విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కారం చేయడం లేదని అదే విధంగా ఆ హాస్టల్లో దాదాపుగా వందమంది విద్యార్థులు చదువుతున్నారని కానీ ఆ విద్యార్థులకు ఏవైతే వాష్రుమ్స్ ఉన్నాయో ఆ వాష్రుమ్స్ ఐదు మాత్రమే ఉన్నాయి అని 100 మంది విద్యార్థులకు ఏ విధంగా సరిపోతాయని అన్నారు. అదేవిధంగా అక్కడ పని చేస్తున్న వంటి వర్కర్స్ విద్యార్థులను ఎందుకు అసభ్యకరమైన మాటలు మాట్లాడాలి వాళ్లకు ఆ అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. వెంటనే ఆ వర్కర్స్ ని బదిలీ చేయాలని కొత్త వర్కర్స్ ని నియమించాలని లేకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ధర్నా సందర్భంగా పట్టణంలోని ప్రధాన రోడ్డు ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పట్టణ సీఐ ధనుంజయరావు పవన్ ఎస్సై సావిత్రి ,రూరల్ ఎస్సై ఉపేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి సంఘం నాయకులతో చర్చించారు అనంతరం విద్యార్థి సంఘ నాయకులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భవాని రేణు రవి అభి రాము లక్ష్మణ్ గణేష్ కృప రాజేష్ హాస్టల్ విద్యార్థులు తదితర నాయకులు పాల్గొన్నారు

# పరవాడ పాలెంలో పశువుల పాకలు దగ్ధం



కశింకోట అక్టోబర్, 24, ప్రభాతవార్త

మండలంలోని పరవాడపాలెం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పశువుల పాకలకు నిప్పంటించడంతో మూడు పాకలు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన గొంతిన రమణ, గొంతిన జగ్గారావు పరవాడ అప్పలనాయుడు పశువుల పాకలు పూర్తిగా దగ్ధమై, జగ్గారావు కు చెందిన ఒక ఆవు మంటల్లో కాలిపోయి మృతి చెందింది, అలాగే అప్పలనాయుడు కు చెందిన పాకలో సుమారు 50 నాటు కోళ్లు మృతి చెందాయి. అదేవిధంగా రమణకు చెందిన వరికుప్పలు కూడా పూర్తిగా కాలిపోయి దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడ చేరుకుని మంటలు ఆరిపే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల రూపాయలు నష్టం జరిగిఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. వెంటనే ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన బుద్ద



అనకాపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైన మంత్రి కొల్లు రవీంద్ర ను శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ మర్యాద పూర్వకంగా కలిసారు. అమరావతి సచివాలయంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు బీసీ నాయకులు కొల్లు రవీంద్ర ను కలుసుకొని శాలువాతో సత్కరించి శ్రీ సత్యనారాయణ మూర్తి స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. మద్యం షాపులు పారదర్శకంగా నిర్వహించడం వల్ల ప్రజల్లో మంచి వాతావరణం ఏర్పడిందని, మద్యం సేవించేవారు కూడా నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై హర్షం వ్యక్తపరుస్తున్నారని నాగ జగదీష్ రవీంద్ర కు తెలిపారు.

## వరద బాధితులకు

# జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం విరాళం

అనకాపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త



: అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు మత్తుర్తి గంగారం ఆధ్వర్యంలో విజయవాడ సీఎం క్యాంప్ కార్యాలయంలో వరద బాధితులకు సహాయార్థం1 లక్ష .1000. 116 రూపాయలు చెక్కులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు సంఘ సభ్యుల ద్వారా అందజేశారు. విశ్వబ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు గంగారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం స్టేట్ కన్వీనర్ సింహాద్రి కనకాచారి, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్ సూరిబాబు, సున్నం నాగు,శిడతురి ఈశ్వరరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### అధిక ధర తగ్గించాలని నవంబర్ 9 నుండి15 వరకు ప్రజా హోరు:

### సి.పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస పిలుపు:

పాడేరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



పాడేరు జిల్లా ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస పిలుపు నిచ్చారు. మోదపల్లి కమ్యూనిటీ హాల్ లో సి.పి.ఎం పార్టీ పాడేరు మండలం 7 వ మహాసభ ఘనంగా జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ సభ్యులు కొండమ్మ గారు పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ప్రథమ మహాసభ డిసెంబరు 2నుండి 5 వరకు పాడేరు జిల్లా కేంద్రం లో జయప్రదం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 5వందలమంది ముఖ్యమైన నాయకులకు ప్రతినిధులుగా వస్తున్నారని తెలిపారు. జిల్లా సమగ్రభివృద్ధి, జి. ఓ నెంబరు 3 రిజర్వేషన్ సాధన, కాఫీ రైతులు గిట్టుబాటు ధరలు ,కార్మికుల కూలీ రేట్లు ,పి.వి.టి.జి సమస్యలపై తీర్మానం చేసి భవిషత్ ఉద్యమ కార్యాచరణ కు ప్రణాళిక రూపొందించాలని జిల్లా మహాసభ నిర్వహణ జరుగుతుంది. నూతన గా ఏర్పడిన ప్రభుత్వం పరిపాలన గత ప్రభుత్వానికి భిన్నంగా లేదని ఇసుక ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటిందని, విద్యుత్ చార్జీలు భారం పెంచిందని అన్నారు.నూతన జిల్లా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయం నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా చేపట్టలేదని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కి నిధులు కేటాయించాలని ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. అధిక ధర తగ్గించాలని,నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రవేటు పరం చేయరాదని పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా హెూరు పేరిట నవంబర్ 9 నుండి 15 వ తేదీ వరకు ప్రచార కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పంచాయితీ, గ్రామ స్థాయి లో ముఖ్యమైన నాయకులు,కార్యకర్తలు 100 మంది పాల్గొన్నారు.

# స్వర్ణ పథకం గెలుపొందిన విద్యార్థికి నగదు బహుమానం



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 24, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బిఎస్సి కెమిస్ట్రీ చదువుతున్న చదువుకుంటున్న శెట్టి లోహిత్ గేదెలబంద గ్రామానికి చెందిన విద్యార్థి ఇటీవల గుంటూరులో జరిగిన సౌత్ జోన్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించి, గుంటూరు నాగర్జున యూనివర్సిటీ జరిగిన పరుగు పందెంలో 200, 400 పోటీల్లో స్వర్ణ పథకాన్ని గెలుపొందిన విద్యార్థికి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు, డిగ్రీ కళాశాలలో గురువారం గెలుపొందిన లోహిత్ కు శాలువాతో సత్కరించి నగదు బహుమానం అందించి అభినందించారు. ఒడిస్సా భువనేశ్వర్ లో జరగబోయే పరుగు పందెంలో పటాస్ ఫౌండేషన్ నా విద్యార్థిని ప్రోత్సహిస్తూ ఈ విధమైన పోటీల్లో ఆసక్తి చూపే విద్యార్థిని ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా ప్రోత్సాహకం ఉంటుందని చలపతి ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిత, ఫిజికల్ డైరెక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక నూతన ఎమ్మార్వోని మర్యాదపూర్వకంగా

## కలిసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు

ఎటపాక,అక్టోబర్, 24, ప్రభాతవార్త



ఎటపాక మండలానికి నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు తీసుకున్న కారం సుబ్బారావు ని ఆదివాసి సంక్షేమ పరిషత్ అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ మండలంలో గతంలో పనిచేసిన ,అనుభవం ఉన్న ఆదివాసి మండల రెవెన్యూ అధికారి రావడం ఒక శుభ పరిణామం అని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఏజెన్సీ చట్టాలకి దీటుగా పనిచేస్తారని, పీసా గ్రామసభ తీర్మానం ప్రకారం గ్రామ పంచాయతీలలో పనులు జరిపించాలి అని పేర్కొన్నారు .రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని గిరిజనేతరులు అక్రమ కట్టడాలు నిలిపి వేయాలి అని అన్నారు..ఎమ్మార్వో ని కలిసిన వారిలో పూనెం చిన్న వీరభద్రం ,సోడే రాఘవయ్య, గుండి లక్ష్మణరావు ,దుర్గా రెడ్డి, కొండ్రు నరసింహారావు తదితరులు ఉన్నారు.

# సూపర్ సిక్స్ అమలులో ప్రభుత్వం విఫలం



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 24, ప్రభాతవార్త

:ఎన్నికల ముందు టిడిపి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని స్థానిక మండల వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, వైసీపీ నాయకులు బి సింహాచలం, పి అశోక్ విమర్శించారు. గురువారం వారు ఇది విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సుమారు నాలుగు నెలలు పైబడుతున్న ఇప్పటివరకు ఒక్క పింఛన్ తప్ప మిగతా మరే పథకాలు అమలు చేయడం లేదన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అపార్టీ నాయకులు గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారులకు గుడ్డు ఫ్రై..

## విద్యార్థులకు బంగాళదుంప కూర

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 24, ప్రభాతవార్త







గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో చదివే విద్యార్థులకు సంపూర్ణ పౌష్టికాహారం అందించేందుకుగాను ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని అమలు చేయడంలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుండటంతో విద్యార్థులకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదు. విద్యార్థులకు పెట్టాల్సిన పౌష్టికాహారాన్ని కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉపయోగించుకుంటున్నారు. మండలంలోని సొవ్వా గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పెట్టాల్సిన భోజన మెనునూ సక్రమంగా పెట్టకుండా ఉపాధ్యాయులు గుడ్ ఫ్రై కూర వండుకుని , విద్యార్థులకు నాసిరకమైన బంగాళదుంప కూర తో పాటు రుచి, పచి లేని సాంబార్ తో భోజనాలు పెట్టడమే ఇందుకు నిదర్శనం. ఆ పాఠశాలలో సుమారు పదిమంది ఉపాధ్యాయులు ఉండగా విద్యార్థులకు పెట్టాల్సిన 20 గుడ్లును నాణ్యతగా ఫ్రై చేసి వంట చేసుకుని చేసుకుని తింటున్నారు. కానీ విద్యార్థులకు మంగళవారం పాలకూర పప్పు తో పాటు సామర్థ బోధనలు పెట్టాల్సి ఉండగా బంగాళదుంప బటానితో నాశరవకమైన నీల లాంటి సాంబార్ తో భోజనాలు పెట్టారు. మెనూ అమలుతీరుపై అక్కడి ప్రధానోపాధ్యాయుడు దృష్టి సారించకపోవడంతో వార్డెన్ ఈ విధంగా నాసిరకంగా భోజన మెనూ చేస్తున్నట్లు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తక్షణమే సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి సవ్వ ఆశ్రమ పాఠశాలలో భోజన మెనూ సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మంత్రి సంధ్యారాణిని కలిసిన రమేష్ నాయుడు

పాడేరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ని ఆంధ్రప్రదేశ్ టూరిజం డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గ%శీ%లో నెలకొన్న సమస్యలపై వివిధ అంశాలపై మంత్రి సంధ్యారాణితో సుదీర్ఘంగా చర్చించించినట్టు రమేష్ నాయుడు పేర్కొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా

# ఎల్. సుందర రావు ఏకగ్రీవంగా ఎన్నిక



పాడేరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త

పాడేరు మండల 7 వ మహాసభలో నూతన మండల కమిటీ మొత్తం 13 మందితో ఏర్పాటు చేసారు.ఎన్నికల పరిశీలకుడు గా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. సురేంద్ర అధ్యర్వం జరిగింది. అధ్యక్ష వర్గంగా పి లక్కు, ఎస్. చిట్టిబాబు,కె.సత్యనారాయణ,కాంతమ్మ వ్యవహరించారు. పార్టీ మండల కార్యదర్శి గా ఎల్. సుందర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రెండోవ సారి మండల కార్యదర్శి గా మల్లి సుందర రావు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు గా పాలిక లక్కు, సోమోలి చిట్టి బాబు, కీల్లో సత్యనారాయణ., దూరు బొజ్జన్నా.జె .ఆనంద్ రాజు,ఎస్.నాగరాజు, ప్రసాద్, పి.జీవన్ కృష్ణ , రాజు, కాంతమ్మసూర్యకుమారి, వరలక్ష్మి ఎన్నికయ్యారు.

# సాయిరెడ్డితో తెడబరిక సురేష్ కుమార్ భేటీ

పాడేరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల్ల రీజినల్ కోర్డినేటర్ గా నూతనంగా నియమితులైన ,రాజ్యసభ సభ్యులు వేణుబాక విజయసాయి రెడ్డి ని విశాఖపట్నం లో మర్యాద పూర్వకంగా డాక్టర్ వై ఎస్ ఆర్ టి.ఎస్.అర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబరికి సురేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా అల్లూరి జిల్లాలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు నిరంతరం కృషి చేయాలనీ సాయి రెడ్డి సూచించినట్టు సురేష్ కుమారు తెలిపారు.

# నేడు మండలంలో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం

కశింకోట అక్టోబర్, 24, ప్రభాతవార్త

కశింకోట మండలం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ నరసింగబిల్లి సబ్ స్టేషన్స్ పరిది లోని కేవి ఫీడర్స్ పిఎంఐ వర్క్ కారణంగా 25న శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు నరసింగబిల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నర్సింగ్ బిల్లి, గొబ్బూరు , చింతలపాలెం, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం,కొతపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం,ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం,ఏనుగు తుని, సోమవారం,చినఏనుగు తుని, జి.భీమవరం, అడ్డం,అచెర్ల,కొత్తఅచెర్ల , మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.కావున ఆయా గ్రామాల ఏపీ డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందని మండల ప్రజలను కోరారు.

## జర్నలిస్టుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి

# తీసుకు వెళ్తా - చింతకాయల విజయ్

మాకవరపాలెం అక్టోబర్, 24, ప్రభాతవార్త








జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. ఈ మేరకు గురువారం మాకవరపాలెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు బ్రహ్మలింగస్వామి స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతకాయల విజయ్ జర్నలిస్టుల సమస్యలపై స్పందించారు. జర్నలిస్టులు సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ విలేకరులు వారి కుటుంబాలకు సంబంధించి ఆరోగ్య విషయమై విస్మరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. విలేకరుల హెల్త్ విషయం పై తాను ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని విజయ్ తెలిపారు. తన సతీమణి జనరల్ ఫిజిషన్ డాక్టర్ కావడంతో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి జర్నలిస్టు కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని విజయ్ ప్రకటించారు. మాకవరపాలెం మండల విలేకరులకు ఎటువంటి వివాదం లేని ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా నర్సీపట్నం ఆర్డిఓ,తహశీల్దార్ చర్యలు చేపట్టాలని సమావేశంలో విజయ్ కోరారు. జర్నలిస్టుల సర్వసభ్య సమావేశానికి తాను రెండోసారి పాల్గొనడం జరిగిందని పాత్రికేయులతో కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ వి.వి.రమణ మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు తాను నర్సీపట్నం తహసిల్దార్ గా అక్కడ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. అదే క్రమంలో అర్హులను గుర్తించి మిగిలిన మండలాల్లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలోటిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లురామునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టు వృత్తిగా ఉండడం అదృష్టంగా భావించాలన్నారు. నిజాలను వెలికి తీసే క్రమంలో నిరాధారమైన వార్తలు ప్రచురించడం నష్టం కూడా జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు మాట్లాడుతూ విలేకరులు అందించే సమాచారం ద్వారా వృత్తిపరంగా తాను ఎంతో నేర్చుకున్నానని, అధికారులకు తెలియని సమాచారం పాత్రికేయుల ద్వారా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుత్తల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేలా చేయడంలో పాత్రికేయులు పాత్ర ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ నూకారపు రామారావు ఎంపీడీవో సీతామహాలక్ష్మి యూనియన్ నాయకులు బాబ్జి, కిషోర్ మాకవరపాలెం సీనియర్ పాత్రికేయులు పోతల అర్జున్ రావు చింతకాయల శ్రీనివాసరావు రుత్తల జమ్మిలు నర్సీపట్నం ప్రెస్ క్లబ్ పరిధిలోని నర్సీపట్నం నాతవరం గొలుగొండ రోలుగుంట కోటవురట్ల మాకవరపాలెం మండలాల నుంచి అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## బిసి..ఎస్సి వసతి గృహాలను సందర్శించిన..

## సీనియర్ సివిల్ జడ్జ్ పట్టన్ సైలజ్ ఖాన్

గొలుగొండ అక్టోబర్, 24 ప్రభాతవార్త



వసతి గృహాల్లో సౌకర్యాలపై హైకోర్టు ఆదేశాలతో పరిశీలించేందుకు వచ్చినట్లు నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జ్ పట్టన్ శైలజ్ ఖాన్. గురువారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జోగుంపేటలో ఉన్న ఎస్సీ హాస్టల్, గొలుగొండలో ఉన్న బీసీ హాస్టల్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలు పై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలతో హాస్టల్లో సందర్శిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ వసతి సౌకర్యాలపై నివేదిక తయారు చేసి అందించే ఆదేశాలతో వచ్చానన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులు ఏ విధంగా ఉంటున్నారు, వారు స్టడీ అవర్ భోజన, వసతి తదితర అంశాలపై వివరాలను నమోదు చేసుకున్నారు. జడ్జి వెంట ఎస్ మధుసూదన రావు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్, యం రోహిత్ అడిషనల్ సివిల్ జడ్జ్ తోపాటు చిట్ల చలపతి, వార్డెన్లు అర్జున్, రమణ, అప్పారావు ఇబ్బంది పాల్గొన్నారు.ఖ

# టిడిపి సభ్యత్వ నమోదు

### జిల్లాలో ఎలమంచిలి నియోజవర్గం ప్రథమ స్థానంలో నిలవాలి... ప్రగడ నాగేశ్వరరావు..






ఎలమంచిలి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఎలమంచిలి మండలం, ఎలమంచిలి మున్సిపాలిటీ, రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోటాని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు ఈనెల 26వ తేదీన ప్రారంభమవుతుందని, ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఈ సభ్యత్ నమోదులో పాల్గొని అత్యధిక సభ్యత నమోదు చేయించాలని, ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండదండలుగా ఉన్న ఉంటుందని, సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ప్రమాదవశాత్తు చనిపోతే ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తున్నారని, సాధారణ మరణం చెందిన కార్యకర్తకు మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నారని , ప్రతి కార్యకర్తకు విద్యా వైద్యరంగంలో అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఐకమత్యంతో పనిచేసి సభ్యత నమోదును విజయవంతం చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా సభ్యత నమోదు జరుగుతుంది కావున సంక్షేమ ఫలాలను సభ్యత నమోదును ప్రజలలోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, గొర్లి నానాజీ, వసంతవాడ దిన్ బాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, కాండ్రకోట చిరంజీవి, సేనాపతి నాగేశ్వరరావు, గున్నా బత్తుల నాగేశ్వరరావు, కొటారు సాంబ, ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, కర్రి శివ, చెల్లూరు దేవుడు, లాలం తాతబాబు, భూపతి రాజు రవిరాజు , మజ్జి రామకృష్ణ క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, వార్డు ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## ఎస్‌హెచ్‌జి సంఘాలు తయారు చేస్తున్న వస్తువులకు ఆదరణ...

ఎలమంచిలి, అక్టోబర్, 24, ప్రభాతవార్త



పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్ ను కనకమహాలక్ష్మి గుడి ప్రాంగణంలో నిర్వహించారు ప్రతి నెల చివరి గురువారం ఏర్పాటు చేస్తున్నట్లు మెప్మా అధికారులు తెలియజేశారు వివిధ రకాల ఉత్పత్తులను ఎలమంచిలి అర్బన్ పరిధిలోని ఎస్ హెచ్ జి సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులు వారు స్వయంగా వ్యాపారాలు చేస్తున్న ఉత్పత్తులను స్టాల్స్ గా ఏర్పాటు చేశారు మహిళలు స్వయంగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని వీరు తయారు చేస్తున్న ఉత్పత్తులు మట్టి బొమ్మలు జ్యూట్ బ్యాగులు డిజైన్ బ్లౌజులు వంటివి ఇప్పటికీ ఆన్లైన్ డిజిటల్ మార్కెటింగ్ ద్వారా మార్కెటింగ్ జరుగుతుందని ఆన్లైన్లో కొంతమంది ఉత్పత్తులు పరచడం జరిగిందని మెప్మా అధికారులు తెలియజేశారు . వారపు సంతల్లో కూడా అదే రోజు జరుగుతున్న విక్రయాలు జరుగుతుందని తెలియజేశారు . ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు బ్యాంక్ అధికారులు మున్సిపల్ సిబ్బంది సందర్శించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు సీఎం పద్మావతి డి ఎం సి వరలక్ష్మి, సీఈవోలు, ఆర్పీలు పాల్గొన్నారు

## లైసెన్సులు లేకుండా దీపావళి సామాన్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

రంపచోడవరం అక్టోబర్, 24, ప్రభాతవార్త





దీపావళి సామాన్లు అమ్మేవారికి లైసెన్సులు తప్పనిసరి అని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ పేర్కొన్నారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో ఏడు మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో, పోలీస్ అధికారులు, డి ఎల్ పి ఓ, ఫైర్ సర్వీసెస్ అధికారులతో దీపావళి సామాన్లు అమ్మేవారీతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఊరికి చివర ఓపెన్ ప్లేస్ లో దీపావళి షాపులు నియమ నిబంధనలపై సబ్ కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ అన్ని మండలాల పరిధిలోగల గ్రామాలలో దీపావళి సామాన్లు అమ్మేవారు తాసిల్దార్ ల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్సులు ఉన్న వారే అమ్మాలని లేనియెడల ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీపావళి సామాన్లు అమ్మే ప్రాంతం ఓపెన్ ప్రాంత స్థలములో ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రమాదాలకు తావు లేకుండా ఎక్కడికక్కడ తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. దీపావళి రోజున ఏజెన్సీలోని ఎటువంటి అగ్ని ప్రమాదాలు లేకుండా ఏప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రఘునందన్, తాసిల్దార్లు సూర్యారావు, కె. సత్యనారాయణ, ఎ వీఎస్. సత్యనారాయణ, బాలాజీ, రామకృష్ణ, ఎంపీడీవోలు యస్. శ్రీనివాసరావు. విశ్వనాథం, శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి సంధ్యారాణిని కలిసిన సురేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



రాష్ట్రమహిళ శిశు,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ని గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయ%శీ% అమరావతి లో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు.పాడేరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై ఆమెకు వివరించారు.

## ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీ



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 24, ప్రభాతవార్త

కొర్రయి పంచాయతీ జాకరగుడ గ్రామంలో తాగునీటి సౌకర్యార్థం కొరకు ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ ను గుర్తు తెలియని దుండగులు బుధవారం రాత్రి దొంగిలించినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక సర్పంచ్ పి కొములు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు, ఎస్సైకి సమాచారం అందించి అందించినట్లు తెలిపారు. ఇక్కడే కాకుండా గత మూడు వారాల క్రితం గతర జిల్లేడ గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ కూడా చోరీ జరిగినట్లు చెప్పారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల చోరిపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### ఉపాధిహామీలో పచ్చగడ్డి పెంపకానికి దరఖాస్తులు చేసుకోండి : ఏపిఓ సురేష్ కుమార్

రాజవొమ్మంగి అక్టోబర్, 24, ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం ద్వారా పాడి పశువులకు పచ్చగడ్డి పెంపకానికి దరకాస్తులు చేసుకోవాలని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏ. పి.ఓ సురేష్ కుమార్ తెలియజేస్తున్నారు. 10 సెంట్లు నుండి 50 సెంట్లు భూమి వరకూ గడ్డి పెంచుకోవచ్చునని అన్నారు. పాడిరైతులను పశువైద్యాధికారి ధ్రువీకరణ చేయాలన్నారు. గ్రామసభా తీర్మానం కూడా ఉండాలన్నారు. రెండు సంవత్సరాలు పాటు ఏడాదికి 100 రోజులు పని దినాలను పెంపకానికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ కు సంప్రదించవచ్చునని అన్నారు

## పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో.. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..

గొలుగొండ అక్టోబర్, 24 ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న వారోత్సవాల్లో కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో హై స్కూల్, ఎస్ టి అన్నాస్, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పాఠశాలలో విద్యార్థులకు గురువారం మధ్యాహ్నం ఎస్సై రైటింగ్ ద్వారా వ్యాచారచన రాయించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న దాడులు, ఆన్లైన్ మోసాలు పై విద్యార్థులకు ఎస్సై రైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. స్టేషన్ సిబ్బంది, మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామని ప్రతి స్కూల్ నుంచి ముగ్గురిని ఎంపిక చేసామని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. త్వరలోనే విజేతలకు బహుమతులు కూడా పంపిణీ జరుగుతుందని అన్నారు.

# అందరివాడు... అభినందనీయుడు..!

### బదిలీ కార్యదర్శిని ఘనంగా సన్మానించిన బూదరాళ్ల సర్పంచ్,, ప్రజలు




కొయ్యూరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అందరివాడుగా ఉంటూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆయన సేవలు మరువలేనివని బదిలీ కాబడిన బూదరాళ్ల పంచాయతీ కార్యదర్శి కె. శ్రీను ఎంతో అభినందనీయుడని బూదరాళ్ల సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ మెంబర్ సాగిన సంజీవ్, వంతమర్రి నారాయణ, ఎంపీటీసీ వంతల కుమారి కొనియాడారు. పంచాయితీ సెక్రెటరీగా విధులు నిర్వహించి, బదిలీపై వెళు తున్న సెక్రెటరీ కె శ్రీనుకు గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పంచాయితీ పరిధిలో వంతమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సభ లో పలువురు మాట్లాడుతూ– బూదరాళ్ల పంచాయితీ సెక్రెటరీగా పంచాయితీ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ కొనియాడారు. బదిలీపై వెళ్తున్న కె శ్రీనును దుశాలువాలతో సన్మానం చేసి, పూలమాలలతో ఘనంగా వీడ్కోలు పలికి, బూదరాళ్ల పంచాయితీకి నూతనంగా వచ్చిన సెక్రెటరీ కె లీలాకృష్ణ ని కూడా దుశాలవాతో సన్మానించి, పూలమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యలు: మల్లేష్,తేజ,రాజేష్,సత్యవతి. పంచాయతీ పరిధిలోని 32మంది గ్రామ వాలంటీర్లు: లక్ష్మణ్,రమేష్,గోపాల్,మల్లేష్ తదితరులు వైసీపీ నాయకులు: మాజీ సర్పంచ్, సుమర్ల సూరిబాబు, కొర్ర తిరుపతిరావు, కూటమి నాయకులు మొట్టడం శ్రీను,కొర్ర కొండబాబు,యువకులు,మహిళలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మీకోసంలో విపత్తు సంబంధిత ఫిర్యాదులకు ప్రత్యేక కౌంటర్

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



ఈనెల 25వ తేదీ శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో యధావిధిగా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులకు సంబందించి ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ గా అందే ఫిర్యాదులతో పాటు విపత్తులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా స్వీకరించడం జరుగుతుందని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. విపత్తులకు సంబంధించిన ఫిర్యాదులను ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో మాత్రమే అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు గమనించి విపత్తులకు సంబంధించిన ఫిర్యాదులను ఆ కౌంటర్ వద్దనే సమర్పించాలని సూచించారు.

## గ్రీవెన్స్ లో ఫిర్యాదు పై...

# పుత్తడిగైరంపేటలో అధికారుల విచారణ



గొలుగొండ అక్టోబర్, 24 ప్రభాతవార్త

పుత్తడిగైరంపేట పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జరిగాయని ఈ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదు పై మండల అధికారులు గురువారం విచారణ చేపట్టారు. పంచాయతీలో నిర్వహించిన ఉపాధి హామీ పనుల్లో మంజూరైన పనులు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా జరిగాయని, ఇతర ప్రాంతాల్లో ఉపాధికి పొందుతున్న వారి జాబ్ కార్డు పై మస్టర్లు నమోదు అయ్యాయని ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఎంపీడీవో మేరీ రోజ్ ఆధ్వర్యంలో ఏపీఓ సూర్య మణి, ఈ సి రాధిక సంయుక్తంగా గ్రామంలో ప్రచారం చేపట్టారు. నువ్వు విచారణలో పనులు జరగవు వాస్తమని, మంజూరైన వర్క్ ఐడి పై మరొకచోట పనులు జరిగినట్లుగా, వేరొక ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న వారి పేరు మీద మస్టర్లు నమోదు అయినట్టుగా వెల్లడయింది. ఈ వివరాలన్నిటిని నమోదు చేసుకొని విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఎంపీడీవో మేరీ రోజు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పత్తి రమణ, అధికార పార్టీ నాయకులు ఆర్పీ నాయుడు, నారాయణరావు, ఉపాధి కూలీలు, వి ఆర్ పి పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తాం

### సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి. శ్రీనివాస్ రావు




వి.ఆర్.పురం, అక్టోబర్, 24, ప్రభాతవార్త

అమరవీరుల స్ఫూర్తితో ఎజెన్సిలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామని,సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి.శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. గురువారం రేఖపల్లిలో సిపిఎం మండల కార్యాదర్శి సోయం.చిన్నబాబు అధ్యక్షతన సిపిఎం జిల్లా నాయకుడు పూనెం.సత్యనారాయణ సంతాప సభ జరిగింది. సభలో సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి. శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు,గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా.రామారావులు పాల్గొని మాట్లాడారు. సంతాప సభకు ముందుగా వారు పూనెం సత్యనారాయణ పార్థివ దేహం పై సిపిఎం జెండా కప్పి, పూల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్, జనసేన, బిజెపి, సిపిఐ, కాంగ్రెస్ నాయకులున్నారు. సంతాప సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఎజెన్సిలో జరిగిన పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక ఉద్యమాలు, భూ పోరాటాలు, పోడు భూములకు పట్టాల కొరకు జరిగిన ఉద్యమాలతోపాటు, అనేక పోరాటాల్లో సత్యనారాయణ చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. అటువంటి ఉద్యమ కెరటం అకాల మరణం సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. సిపిఎం బాధిత కుటుంభనికి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

**ప్రజా ఉద్యమకారుడు సత్యనారాయణకు కన్నీటి నివాళి.........**

గుండెపోటుతో అకాల మరణం చెందిన సిపిఎం నేత సత్యనారాయణ అంతక్రియలు ఆయన స్వగ్రామం నూతిగూడెం గ్రామంలో జరిగాయి. ఆయన నివాసం రేఖపల్లి నుండి 7.కీ.మీ దూరంలోని నూతిగూడెం వరకు అంతిమయాత్ర సాగింది. అంతిమయాత్రలో పాల్గొన్న పార్టీ శ్రేణులు తమ నేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, మహిళా సంఘం కార్యదర్శి తులసి, ఎఐటియూసి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా కార్యదర్శి సి. హెచ్.సీతామహాలక్ష్మి, సిపిఎం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ.వెంకటేశ్వర్లు ఎజె.రమేష్ ఎంబి.నర్సారెడ్డి, కారం.పుల్లయ్య భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం.స్వామి, బండారు.శరత్, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి.నాగేశ్వరరావు, మట్ల.వాణిశ్రీ, ఐవి, ఐద్వా రంపచోడవరం జిల్లా కార్యదర్శి ఐ.పద్మ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి నిర్మల, రామలక్ష్మి, సిపిఎం వి.ఆర్.పురం,చింతూరు, కూనవరం,ఎటపాక మండలాల కార్యాదర్శులు సోయం.చిన్నబాబు, సీసం సురేష్, పాయం సీతారామయ్య, ఐవి తదితరులతో పాటుగా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభానికి ముస్తాబవుతున్న శ్రీ సీతారామాలయం

### భీమిలి శ్రీ సాయిరాం స్వామీజీ చే విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు

కొయ్యూరు, అక్టోబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని చీడిపాలెం పంచాయతీ సింగవరం ఐటీడీఏ కాలనీలో భక్తులు నిర్మించుకున్న శ్రీ సీతారామాలయం ప్రారంభానికి ముస్తాబవుతోంది. ఈ మేరకు ఈనెల 27న ఆలయాన్ని ఆధ్యాత్మిక వాతావరణం మధ్య భీముని పట్నానికి చెందిన శ్రీ సాయిరాం స్వామీజీ వారిచే శ్రీ హనుమాన్ సహిత సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట గావించి, తద్వారా ఆలయాన్ని ప్రారంభించడానికి భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం గ్రామంలో భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించి, తదుపరి భజన కార్యక్రమం నిర్వహించడం ఉన్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రిటైర్డ్ మాజీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ రాయపరెడ్డి శ్రీరామమూర్తి మృతి



గొలుగొండ అక్టోబర్, 24 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా రిటైర్డ్ మాజీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాయపరెడ్డి శ్రీరామమ్మూర్తి(83) గురువారం సాయంత్రం మరణించారు. విశాఖపట్నం ఫంక్షన్ కు హాజరయ్యేందుకు వెళు తుండగా నర్సీపట్నం చేరుకునేసరికి హఠాత్తుగా మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గొలుగొండ మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన రాయిపురెడ్డి శ్రీరామమూర్తి డాక్టర్ గా 1972 –73 వ సంవత్సరంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉద్యోగం పొందారు. నాతవరం, కంతారం, గొలుగొండ మండలాల్లో వైద్య అధికారిగా పనిచేశారు. అనంత కాలంలో ఉమ్మడి విశాఖ జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ గా పదవి ఉన్నతలో జిల్లా వైద్యాధికారిగా కూడా విధులు నిర్వహించారు. 2000 సంవత్సరం లో పదవీ విరమణ చేశారు. అనంతరం మరికొన్ని సంవత్సరాలు ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేశారు. గురువారం మధ్యాహ్నం దాటాక విశాఖపట్నం వెళ్లేందుకు బయలుదేరి వెళుతుండగా మధ్యలో హఠాత్ మరణం పొందారు. మరణ సమాచారం తెలుసుకున్న నర్సీపట్నం నుండి పలువురు వైద్యులు పార్థవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శుక్రవారం శ్రీరాంపురంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## కాఫీ కార్మికుల సమస్యలపై యాజమాన్యం నిర్లక్ష్యం తగదు

### తక్షణమే పరిష్కరించకపోతే సమ్మె చేపడుతాం :సిఐటియు నాయకులు అంపురంగి బుజ్జిబాబు



గూడెం కొత్తవీధి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

కాపీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి తగదని కాపీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే నవంబర్ 1వ తేదీ నుండి సమ్మె చేపడతామని సిఐటియు జిల్లా నాయకులు అంపురంగి బుజ్జిబాబు అన్నారు. గురువారం జీకేవీధి మండలం ఆర్ వి నగర్ లో కాఫీ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు.కాపీ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడి వలే ఉన్నాయని సమస్యల పరిష్కారంలో యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని ధ్వజమెత్తారు.కాపీ యజమాన్యం తక్షణమే కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ పరిష్కరించకపోతే సమ్మె తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు మండల కార్యదర్శి గడుతురు సత్యనారాయణ, రాజారావు,రాజు మరియు కాపీ కార్మికులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న గృహాలన్నింటినీ సత్వరమే సర్వే చేయించండి

### పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సరళ వందనకు వినతి

వి.ఆర్.పురం, అక్టోబర్, 24, ప్రభాతవార్త



మండలంలోని వి.ఆర్.పురం బిసి కాలనితోపాటుగా, వడ్డిగూడెం,వి.ఆర్.పురం, రాజుపేట తదితర గ్రామాలలో సర్వేలో నమోదు కాని గృహాలన్నింటిని, సత్వరమే సర్వే చేయించాల్సిందిగా, తెలుగుదేశం పార్టీ నాయకులు పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళ వందన కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు గురువారం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో వి.ఆర్.పురం తెలుగుదేశం పార్టీ నాయకులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళ వందనను కలుసుకున్నారు. వి.ఆర్.పురం మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను వారు ఆమెకు వివరించారు. ఈ విషయమై ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా.నరేష్ కుమార్, వి.ఆర్.పురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొర్రా.నరసింహారావు, ముత్యాల సిద్ధార్థ, గ్రామీణ వైద్యులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ డే అవగాహన ర్యాలీ




నక్కపల్లి, అక్టోబర్, 24, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో గురువారం ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయుర్వేదిక్ డే అవగాహనా ర్యాలీ చేపట్టారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మూర్తి రాజు, పీఈటీ రామ్కుమార్, పలువురు విద్యార్థులు గ్రామంలో ఆయుర్వేద దినోత్సవ అవగాహనా ర్యాలీ చేపట్టారు. ఆరోగ్యానికి ఆయుర్వేదం వంటి నినాదాలు చేపట్టారు. ఈ నెల 29న ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని మెడికల్ ఆఫీసర్ చెప్పారు. కార్యక్రమంలో ఆయుష్ యోగా టీచర్లుదవరసింగి రాంబాబు, డీవన్ వీ సాయి, నరసమ్మ తదిత రులు పాల్గొన్నారు.

## 27 గ్రామాల్లో సమగ్ర భూసర్వే

రాజవొమ్మంగి అక్టోబర్, 24, ప్రభాతవార్త



ఈ నెల 24 తేదీ నుండి సమగ్ర భూసర్వే ప్రారంభమై జనవరి 31 తేదీ వరకూ జరుగుతుందని మండల తహసీల్దారు కె.సూర్యారావు తెలిపారు. ఒక్కో ప్రాంతంలో ఇద్దరు విఆర్వోలు, ముగ్గురు సర్వేయర్లు ఉంటారని అన్నారు. 24 తేదీ నుండి నవంబరు 7 తేదీ వరకూ దోనెలపాలెం, సింగంపల్లి, ఉర్లాకులపాడు, కరుదేవపాలెం, వనకరాయి గ్రామాల్లో జరుగుతుందని అన్నారు. నవంబరు 8 నుండి 21 వరకూ లాగరాయి, ముంజవరప్పాడు, మారేడుబాక, 22 నుండి డిసెంబరు 4 తేదీ వరకూ తంటికొండ, శరభవరం, గొబ్బిలమడుగు, ఓగిపాలెం గ్రామాలు, 5నుండి 18 తేదీల్లో కొండపల్లి, అనంతగిరి, చికిలింత, బలిజిపాడు గ్రామాలు, 19 నుండి నెలాఖరు వరకూ ధమనపాలెం, ఓకుర్తి, నెల్లిమెట్ల గ్రామాలు, జనవరి 2 తేదీ నుండి 18 వరకూ దూసరపాము, కేశవరం, వాతంగి, కింద్ర గ్రామాలు, 20 నుండి 31 వరకూ కొమరాపురం, అమినాబాద్, రాజవొమ్మంగి, జడ్డంగి గ్రామాలలో సర్వే ముగుస్తుందని తహసీల్దారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఎస్.కె.కరీముల్లా, ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో లు పాల్గొన్నారు.

### పద్మాపురం పంచాయతీలో వీధి దీపాలు ఏర్పాటు : సర్పంచ్ - పెట్టెలి సుష్మిత

అరకులోయ, అక్టోబర్, 24 ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోకి వచ్చే 13 గ్రామాల్లో సర్పంచ్ పెట్టెలి సుష్మిత ఆధ్వర్యంలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. గురువారం విలేకరులతో సర్పంచ్ పెట్టెలి సుష్మిత మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గత రెండు రోజులుగా 13 గ్రామాల్లో ముమురంగా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. సాధారణ నిధులతో గ్రామాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని , పాలకవర్గం, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ భగత్ రాం, వార్డ్ సభ్యుల అర్జున్, పంచాయతీ నాయకులు శుక్ర తదితరులు పాల్గొన్నారు .

# సభ్యత్వంలో దూసుకు పోతున్న బీజేపీ

గాజువాక, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నియోజకవర్గం పరిధి గొంతినవానిపాలెంలో బిజెపి సభ్యత్వ నమోదు జోరుగా జరిగింది. నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని పలువురు మహిళలు యువకులకు బిజెపి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విదంగా గాజువాకలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేసామని అన్నారు. ప్రతి రోజూ సభ్యత్వంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. గొంతినవానిపాలెంకి చెందిన రాఘవరెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత ద్వారపురెడ్డి సూర్యనారాయణరెడ్డి (సురేష్) ఆద్వర్యంలో ఒకే రోజు వంద మందికి సభ్యత్వం చేసామని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో రాష్ట్రంలో బిజెపికి ఆదరణ పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్, రంగనాయకులు, బొత్స జగదీష్, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



# 79ఏళ్ళ యుఎన్ఓ సేవలు నిరుపమానం

జగదాంబ,అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఐక్యరాజ్యసమితి (యుఎన్ఒ) 79వ ఆవిర్భావ దినత్సవం సందర్భంగా ఎంవిపి కాలనీలో గల ఎస్‌విపిపి డిగ్రీకళావాల సెమినార్ హాల్లో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ (ఐఎఆర్ఎఫ్) , బివి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రత్యేక సమావేవం నిర్వహించారు. తొలుత సర్వమత ప్రార్థన నిర్వహించారు. తర్వాత కేక్‌కట్‌చేసి అందరికిపంచారు. సమావేశానికి అధ్యక్షతవహించిన ఐఎఆర్ఎఫ్ చైర్మన్ నరవప్రకాశరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థులకు యుఎన్ఒ పనితీరు లక్ష్యాలు, సంస్కరణల అవ సరం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహణలో బాగంగా ఈ సమావేశం నిర్వహణలో భాగంగా ఈ సమా వేశం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. విశ్వశాంతి,యుఎన్ఒ పాత్రఅంశంపై వక్తలుప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీశ్వరరావు,గాంధీసెంటర్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కవిఎస్‌మూర్తి, డాక్టర్ బాబ్జి అబ్దుల్ మున్నీర్‌ముషాద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శ్శాంతి నెలకొల్పి అన్ని దేశాఅల్లో సుస్థిరతను కాపాడడంలో సమితి79ఏళ్ళు నిం డిన నేపథ్యంలో కాలానుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సి న ఆవశ్యకత ఉందని ఈ అంశంపై సభ్యదేవాల మధ్య చర్చలు జరగాలని అప్పుడు మాత్రమే మీ శక్తింతమైనదిగా పనిచేయగలదని అన్నారు. ఇండియా భద్రతా మండలిలో సభ్యత్వం విన్నపం అలాగే ఉందన్నారు. అఆగే సమితి పెద్దదేశాల అదేశాల మాత్రమే అమలు చేసుంది అనే అపవాదుందన్నారు.అయినా ప్రపంచశాంతి స్థాపనకు కృషిని చర్యల ద్వారా కొనసాగిస్తూనే ఉందని సభ్యదేశాలు ముక్యంగా భారతదేశం సమితి బలోపేతానికి కీషి కొనసాగించాలనవక్తలు అభిప్రాయపడ్డారు. సమావేశంలో విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా క్యాన్సర్ శిబిరానికి విశేష స్పందన

ఆరిలోవ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో గల ఆరిలోవ దుర్గా బజార్ ఆర్ఎస్ నాయుడు పోలీ క్లినిక్ నందు విశాఖ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ స్కానింగ్ శిబిరాన్ని గురు వారం నిర్వహించారు. రోగులు సుమారు 150 మంది హాజరై ఉచిత క్యాన్సర్ స్కానింగ్, ఈసీజి, బిపి షుగరు చెకప్ చేయించుకున్నారు. ఆరిలోవ ప్రాం తాల నుంచి రోగులు చెకప్ చేయించుకోవడంతో క్యాన్సర్ శిబిరానికి విశేష స్పందన లభించింది. నాయుడు పోలి క్లినిక్ డాక్టర్ ఆర్ఎస్ నాయుడు, మెడి కవర్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శ్రావణ్ ,డాక్టర్ జై సాయి చందు, మార్కెటింగ్ మనోజ్, వెంకట్, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి

## జర్నలిస్టులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతాం -తనకు భారీమెజార్టీ రావడంలో జర్నలిస్టులు పాత్ర మరువలేనిది : ఏపీటీడీపి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, అక్టోబర్ 24,ప్రభాతవార్త



ప్రజాస్వామ్యానికి నల్గొవ స్తంభం అయిన మీడియాకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు ఉన్నత స్థానం కల్పిస్తుందని వారి సమస్యలు పరిస్కారానికి కృషి చేస్తుందని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అన్నారు. గురువారం గాజువాకలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ గాజువాక యూనిట్ సమావేశానికి ముఖ్య అతిథిగా పల్లా శ్రీని వాసరావు పాల్గొని మాట్లాడారు. ముందుగా జాతీయ జర్నలిస్టులు సంఘం ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, విజెఎఫ్ మాజీ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పల్లా దృష్టికి తీసుకెళ్లారు. అనం తరం పల్లా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపులో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు అని అన్నారు. గాజువాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. వారి సంక్షేమానికి,అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. వారికి అవసరమైన భవనాన్ని గాజువాకలో ఏర్పాటు చేసేమనేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే గతంలో కొమ్మాదిలో కొంతమంది జర్నలిస్టులకు కేటాయించిన భూమి పై పూర్తి హక్కులు వచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని అన్నారు. అనంతరం ఏ పి డబ్ల్యు జె ఎఫ్ గాజువాక యూనిట్ అధ్యక్షులు గా ఆజాద్ దినపత్రిక ఎడిటర్ పితాని సూర్యప్రసాద్,సుమన్ టీవీ మీడియా ప్రతినిధి నాయుడు కార్యదర్శి గా రేపటి ఉదయం దిన పత్రిక ఎడిటర్ గుడబా రాంబాబు కోశాధికారిగా వార్త దిన పత్రిక గాజువాక ఇంచార్జ్ లోడగల రాజు గౌరవ సలహాదారులుగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. జర్నలిస్టులను సంఘం తరుపున గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి నారాయణ,ఐబ్బీర్ రవి, సీనియర్ జర్నలిస్టులు,గాజువాక ప్రాంత మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యుజేఎఫ్ గాజువాక యూనిట్ నూతన కార్యవర్గం

గాజువాక,అక్టోబర్ 24,ప్రభాతవార్త



ఏపీడబ్ల్యుజేఎఫ్ గాజువాక యూనిట్ సర్వ సభ్య సమావేశం గాజువాక శ్రీ కృష్ణ యాదవ కళ్యాణ మండపంలో గురువారం అత్యంత వైభవంగా జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జాతీయ జర్నలి స్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గాజువాక యూనిట్ కు గౌరవ అధ్యక్షుడుగా డి నారాయణరావు(ఆంధ్రజ్యోతి), అధ్యక్షుడిగా పితాని సూర్య ప్రసాద్(ఆజాద్), ఉపాధ్యక్షులుగా ఎం.గిరిబాబు( ఆంధ్రజ్యోతి), టి. రమణారావు (ప్రజాశక్తి) కార్య దర్శిగా ఎన్.నాయుడుబాబు(సుమన్ టీవి) ట్రెజరర్ గా జి.రాంబాబు( రేపటి ఉదయం), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బర్ల వరలక్ష్మి శిరీష(ఆంధ్ర ప్రభ), బాలు (ఆజాద్), సహాయ కార్యదర్శులుగా జి. రాజు( గ్రేటర్ న్యూస్), ఎం. డి. సిద్దిక్( మహా టీవీ), బాలు (ఎస్ డి వి) సి హెచ్ సంతోష్(బిఆర్కె ), కార్య వర్గ సభ్యులుగా గణేష్ (జ న్యూస్), సి హెచ్ శ్రీనివాస్ ( విజిట్స్), ఎం.రాజు (ఈటీవీ), ఎం. కనక రాజు, ఎల్లాజీ (కెఎన్ఆర్) సుధాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి నారాయణ్ ప్రకటించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కసిరెడ్డి వెంకట రమణను నియమిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. యూనిట్ గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు ఎస్. జగదీష్(ఈనాడు), ఎం. కామేశ్వర రావు, ఎల్.రాజు (వార్త) కె. సూర్య ప్రసాద్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సాంబ శివరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. రవి కుమార్, ఆనంద్, (ట్రెజరర్ మూర్తి, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్, గాజువాక, మల్కాపురం, పెదగంట్యాడ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఎండాడలో కన్వెన్షన్ సెంటర్ భవనాన్ని పరిశీలించిన మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఎండాడలో విఎంఆర్డిఏచే నిర్మిత మవుతున్న కన్వెన్షన్ సెంటర్ భవ నాన్ని మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ గురువారం పరిశీ లించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల ప్రగతిని ప్రధాన ఇంజనీర్ భవానీ శంకరను అడిగి తెలుసు కున్నారు. సివిల్ పనులను, శీతలీ కరణ విద్యుదీకరణ తదితర పనుల ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి కన్వెన్షన్ సెంటర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, తద్వారా సంస్థకు అదనపు ఆర్థిక వనరులు సృష్టించు విధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుత్తేదారు కాలపరిమితుల ప్రకారం సకాలంలో సంబంధిత పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కన్వెన్షన్ సెంటర్ అప్రోచ్ రహదారి డిజైన్ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీర్లు రామారావు, సుధీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్తీక్, సహాయక ఇంజనీర్ శర్మ, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు స్నాచర్లు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఒంటరిగా వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి వద్ద స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గురు వారం దువ్వాడ పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు సెప్టెంబర్ 16న అగనంపూడి బస్టాప్ వద్ద డ్యూటీ నుండి ఇంటికి వెళుతున్న స్వప్న బ్యాగ్ లాగేయాలని ఆ సమయంలో అక్కడే బైక్‌పై నున్నా ఇద్దరు నిందితులు గేదేల సూర్యనారాయణ(22), కొవిరి కొదండ రావు(26)లు ఆమె బ్యాగ్‌ను లాక్కొని అక్కడ నుండి బైక్‌పై వెళ్ళిపోయారు. గట్టిగా కేకలు వేసిన ఫలితం లేకుండా పోయింది. అప్పటికే నిందితులు పరారయ్యారు. దీంతో దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమేరాల ఆధారంగా నిందితులను ఇద్దర్ని గురువారం అరెస్ట్ చేసి బాధితురాలి బ్యాగ్, అందులో సెల్‌ఫోన్, నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

# లిఫ్ట్ ఇస్తే లెఫ్ట్ ఐపోయారు .. బైక్‌తో పరార్, నిందితుల అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సున్నితంగా లిఫ్ట్ అడుగుతారు... ఇబ్బందుల్లో వున్నారు కధా లిఫ్ట్ ఇవ్వాలని జాలి పడితే అంతే సంగతులు.. సరి గ్గా వారం రోజుల క్రిందట ఇటువంటి ఫిర్యాదే గాజు వాక పోలీస్ స్టేషన్‌లో నమోదైంది... గాజువాక పోలీ సులు తెలిపిన వివరాలు...నవేటి మహేష్ నాధ్(19), కందుపిల్లి భానుప్రకాష్(24) లు చిన్నప్పటి సరిగ్గా స్కూల్‌కి వెళ్ళకుండా చెడు అలవాట్లకు బానిసై చిన్న దొంగతనాలకు పాల్పడుతుండేవారన్నారు. ఇటీవలే గంజాయికి కూడా బానిసై ఈజి మని కి అలవాటు పడి సెప్టెంబర్ 30 వ తేదిన గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒంటరిగా వెళ్తున్న టూ వీలర్ ను లిఫ్ట్ అడిగి, జింక్ వద్దకు రాగానే బండి పక్కన ఆపమని చెప్పి మెడ వెనక్కి లాగి బెదిరించి బాధితుడ్ని బండి నుండి తోసేసి బైక్ పట్టుకొని పరారయ్యారు. దీంతో ఈ విషయాన్ని బాధితుడు తన తండ్రితో చెప్పగా గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గురువారం వడ్లపూడి వద్ద నిందితుడు సదరు బైక్ పై వెళుతున్న సమయంలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఒంటరిగా వెళుతున్నప్పుడు నిర్ధిష్టమైన ప్రదేశాలలో గుర్తు తెలియని వ్యక్తులకు లిఫ్ట్ ఇవ్వరాదని ఈ సంధర్భంగా పోలీసులు తెలిపారు...

# 27న విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలు!

## పోస్టర్‌ను విడుదల చేసిన విఎవి ఛీఫ్ పేటర్న్ కమల్ బైడ్

మాధవధార, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ఈ నెల 27న పోలీస్ బేరక్స్ గ్రౌండ్స్‌లో నిర్వ హించనున్న "విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లె టిక్ ఛాంపియన్షిప్" పోటీల పోస్టర్‌ను "వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం" చీఫ్ పేటర్న్ కమల్ భైద్, అధ్యక్షులు మంగ వరప్రసాద్, కోశాధికారి ఎం.రామారావు, జన కులం ఫౌండేషన్ ధర్మకర్త సి హెచ్.శ్రీనివాస రాజు, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్యక్షులు వంశీ చింతలపాటి, ఎస్‌విఎల్ఎన్ వాకర్స్ అధ్యక్షుడు నాగార్జున పోస్టర్‌ను ఆవిష్కరించారు.మురలీనగర్‌లో అసోసియేషన్ ప్రాంగణంలో కమల్ బేడ్ ప్రసంగిస్తూ కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా 30 సం.రాల వయసు దాటిన ఔత్సాహిక క్రీడాకారులు ఈ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి విశాఖకీర్తి ప్రతిష్టలు విశ్వ వ్యాప్తంగా చాటాలని కమల్ భైడ్ పిలుపునిచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులు మంగ వరప్రసాద్ ప్రసంగిస్తూ 5 కి.మీ. వాకింగ్,100,200,400, 800, 1500,5000 మీటర్ల పరుగు పందెం, ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, జావెలిన్ త్రో, హేమర్ త్రో తదితర పోటీలను నిర్వహిస్తామన్నారు. 30–34 వయసు నుండి ఆ పైబడి వయస్సు గల స్త్రీ, పురుషు లకు వేరు, వేరుగా పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు స్వర్ణ, కాంస్య, రజిత పతకాలను, పశంసా పత్రాలను అందించి గౌరవిస్తామన్నారు. ఉదయం 6 గం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు జరిగే ఈ పోటీలలో పాల్గొనే వారంతా పోలీస్ బేరక్స్ గ్రౌండ్‌లో నాటి ఉదయం 6గం.లకే పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోవాలనీ, క్రీడాకారులకు టిఫిన్, భోజనాది సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, వివరాలకు 97013 47311, 83091 57522 ఫోన్ నెంబర్స్‌ను సంప్రదించ వలసినదిగా కోరారు.

# తోటగురువు ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

## ముఖ్యఅతిథిగా శాంతిభద్రతల ఎస్సై వై.కృష్ణ

ఆరిలోవ , అక్టోబర్ 24, ప్రభాతవార్త



స్థానిక పదో వార్డ్ తోటగరవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గురువారం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జికే డి.భవాని, ఉపాధ్యాయులు అనురాధ ఆధ్వర్యంలో "సమాజంలో నేరాలు అరికట్టడంలో యువత పాత్ర "అనే విషయంపై వ్యాసరచన, వక్రృత్వ పోటీలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై.కృష్ణ హాజరయ్యారు. ఆరవ తరగతి నుండి పదో తరగతి చదువుతున్న సుమారు 60 మంది విద్యార్థులు ఎంత ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ మాట్లా డుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం వక్రృత్వ పోటీల్లో గెలుపొందిన ఏడో తరగతి చదువు తున్న సిహెచ్ జెస్సీ డేవిడ్, ఆరో తరగతి చదువుతున్న మొఖిత లక్ష్మి, నల్లినికు అదేవిధంగా వ్యాసరచనలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సిహెచ్ కీర్తి, బి.మంజు, ఎం.తనీషా పోటీల్లో గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానం చేయనున్నారు.

# కళాశాల స్థల రక్షణకు ప్రహరీ ఏర్పాటు

ఆనందపురం అక్టోబర్ 24, ప్రభాతవార్త



ఆనందపురం జట్లమ్మ కొండ వద్ద జూనియర్ కళాశాల కోసం నిర్దేశించిన స్థలం చుట్టూ అధికా రులు ప్రహరీని ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ స్థలం ఆక్రమణల పాలవగా గురువారం రెవెన్యూ అధికా రులు పోలీస్ బందోబస్తుతో షెడ్లు పాకలను తొల గించారు. మరలా స్థలం ఆక్రమణలకు గురి కాకుండా ఉండడానికి స్థలం చుట్టూ సిమెంట్ రేకులతో ప్రహరీని ఏర్పాటు చేస్తున్నారు. తహసి ల్దార్ శ్యామ్‌ప్రసాద్ మాట్లడుతూ ప్రభుత్వ స్థలాల ను ఆక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మామూళ్ల మత్తులో రవాణా శాఖ..

7వ పేజీ తరువాయి..

చేసాయి. కాని రాజకీయ పార్టీలుగ్రామస్తుల అభ్యర్థులను జిల్లా అధికార యంత్రాంగం కూడా పట్టించుకోవడం కోకపోవడం విశేషం కాలం చెల్లిన బ్రిడ్జి కూలిపోతే సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. ప్రత్యామ్నాయం కూడా లేదు. ఇంత కీలకమైన బ్రిడ్జి విషయంలో రవాణా శాఖ, జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుండడం పట్ల పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లా రవాణా శాఖ అధికారి మనోహార్ వివరణ..

హేవీ లోడ్ వాహనాలపై కేసులు నమోదు చేస్తున్నామని, గత ఆరు నెలల కాలంలో 184కేసులు నమోదు చేసామని చెప్పారు. తగినంత సిబ్బంది లేనందున కేసుల నమోదు చురుకుగా సాగలేదని ఇకపై వేగవంతం చేస్తామని చెప్పారు. క్వారీ యజమానులతో ఎటువంటి లాలూచీలు లేవని తెలిపారు.

# పునరావాస కాలనీలో ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి



## ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈకి లేఖ రాసిన ఎమ్మెల్యే పల్లా

అగనంపూడి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఇటీవల కూటమి ప్రభుత్వం వంద రోజులు పండుగ సందర్భంగా అగనంపూడి పునరావాస కాలనీ పినమడకలో జరిగిన సమావేశంలో ఉక్కు నిర్వాసితులు విద్యుత్‌లో వోల్టేజ్ సమస్యలపై గాజువాక ఎమ్మె ల్యే పల్లా శ్రీనివాసరావుకి విన్నవించుకొనగా ఆయన స్పందించి ఏపీఈపీడీసీఎల్ సూపెర్డెంట్ ఇంజనీర్ జి శ్యాం బాబుకి మంగలపాలెం అగనపూడి జూనియర్ కళాశాల వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ కట్టినప్పటికీ అగనంపూడి పునరావాస కాలనీలో 20గ్రామాలు సుమారు 40వేల మంది జనజీవనం సాగిస్తున్నారని ఇచ్చట బ్యాంకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పాఠశాలలు నెట్ సెంటర్స్ చిల్లర వర్తకులు విద్యుత్ వాడకం ఎక్కువడా ఉండటం వలన విద్యుత్తు ఎచ్చుతగ్గులు లో వోల్టేజ్ వలన ఫ్రిజు టీవీలు ఎయిర్‌కండిషన్లు బల్బులు పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని అర్దికంగా నష్టపోతున్నారని ఈ సమస్య చాలాకాలం నుంచి చెపుతున్నారని కావున తమరు స్పందించి అగనంపూడి పునరావాస కాలనీలో ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని లేఖ ఇవ్వడం జరిగినది. ఎస్2 జి శ్యాంబాబు మాట్లాడుతూ కాలేజీ వద్ద మంగళపాలెంలో సబ్ స్టేషన్‌లో ఏర్పా టు చేసిన ఆ ప్రాంతాలు శరవేగంగా జననివాసాలు పెరగడం వల్ల అగనంపూడి పునరావాస కాలనీలో వోల్టేజ్ సమస్య మా దృష్టికి వచ్చిందని మండగలపాలెం ఏరియాలో టిట్కో గృహాలు నిర్మాణం వల లా ప్రాంతంలో రెండు సబ్ స్టేషన్లు నిర్మాణం చేయడం జరుగుతుందని విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు నిమిత్తం సెంట్రల్ గవర్న మెంట్ స్కీమ్ ఆర్‌డిడిఎస్‌లో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్‌రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లుత తగ్గించుకోవడానికి ఈ స్కీం ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడిసి ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ 85వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందురమేష్ టిడిపి సీనియర్ నాయకులు వడ్డాది శ్రీను , 85వ వార్డు బిజేపీ అధ్యక్షురాలు పులగపూరి ఆశాలత ఎస్ ఈ ని మర్యాదపూర్వకంగా సత్కరించి అగనంపూడి ఉక్కు నిర్వాసితుల విద్యుత్ సమస్య పరిష్కారణకై చొరవ తీసుకొని ఇండోర్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కలిసికట్టుగా నడుద్దాం..

7వ పేజీ తరువాయి..

మిషన్‌లో భాగంగా చేపట్టిన పనులను నిర్ణీత కాలంలో వందశాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు.

## గిరిజన ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

గిరిజన ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, శివారు గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేదని పలువురు సభ్యులు ప్రస్తావించగా స్పందించిన హెూం మంత్రి రోడ్ల అభివృద్ధికి సభ్యుల సలహాలు, సూచనలతో సమగ్ర ప్రణాళిక రూపొందిద్దామని పేర్కొన్నారు. ఇప్పటికే దీనిపై కేంద్ర హెూం మంత్రితో చర్చించామని కేంద్ర, రాష్ట్ర నిధుల సహాయంతో గిరిజన ప్రాంతాల్లో రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఇక నుంచి డోలీమోత కష్టాలు ఉండవని హెూం మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతాల్లో కూడా రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపడతామని, తదుపరి శాశ్వత చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లోని రోడ్ల మర మ్మతులకు రూ.20 కోట్లతో పనులు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆమె గుర్తు చేశారు. రోడ్లకు ఇరు వైపులా తుప్పలను తక్షణమే తొలగించాలని ర.భ. శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాకాలం కావున కాలువగట్ల పటిష్టతకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉందని సంబంధిత అధికారులను ఉద్దేశించి పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు వల్ల ఎన్నో దుష్ప్రయోజనాలు కలుగుతున్నాయని పేర్కొంటూ ఆ పంటకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలను ప్రోత్సహిస్తామని హెూం మంత్రి తెలిపారు. పసుపు, ఇతర పళ్ల జాతి పంటల వల్ల మంచి జరుగుతుందని ఆ దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా ఉం టామని, ప్రజలకు సహకరిస్తామన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముందుగా సీఈవో పి.నారాయణమూర్తి అజెండా అంశాలను చదివి వినిపించారు. ఆయా శాఖల పరిధి లో చేపట్టిన పనులు, తీసుకున్న నిర్ణయాల గురించి సంబంధిత అధికారులు వివరించారు. సభ్యులు పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని బాగా అమలు చేయాలని, ప్రయివేటు పాఠ శాలల్లో తనిఖీలు చేపట్టాలని, పిల్లల భద్రతకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఏజెన్సీ ప్రాంతంలో భారీగా పంట నష్టం జరిగిందని, పారదర్శకంగా అంచనాలు వేసి పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని విన్నవించారు. ఉపాధి హామీ, కల్వర్టుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, జలజీవన్ మిషన్ పనులు తదితర అంశాలపై సభ్యులు మాట్లాడారు.

## స్టీల్ ప్లాంటుపై ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా స్పందిస్తాం : ఎంపీ శ్రీభరత్

సమావేశంలో భాగంగా స్టీల్ ప్లాంటు విషయంలో స్థానిక ఎంపీ పార్లమెంటులో ప్రస్తావించాలని, న్యాయం చేయాలని ఓ సభ్యుడు విన్నవించగా విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్ సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్టీల్ ప్లాంటు విషయంలో కేంద్రం నుంచి సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఈ నాలుగు నెలల కాలంలో రూ.500 కోట్లు ఒకసారి, రూ.1200 కోట్లు ఒకసారి మొత్తం రూ.1,700 కోట్ల నిధులు వేర్వేరు అవసరాల దృష్ట్యా విడుదలయ్యాయని పేర్కొన్నారు. నిధుల విడుదలను బట్టే స్టీల్ ప్లాంటు విషయంలో కూటమి ప్రభుత్వం దృక్పథం అర్థమవుతుందని ఎంపీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగానే స్థానికంగా స్పందిస్తామని ఎంపీ స్పష్టం చేశారు. కాఫీ, మిరియాలు, జీడితోటలు, ఇతర పండ్ల తోటలకు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసే విధంగా పార్లమెంటులో ప్రస్తావించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఎంపీని కోరగా తప్పకుండా ప్రస్తావిస్తామని ఎంపీ భరత్ పేర్కొన్నారు.

## పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఆహారం నాణ్యతను పెంచాలి : ఎంపీ తనూజ రాణి

ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో అందించే ఆహారం నాణ్యతను మరింత పెంచాలని అరుకు ఎంపీ తనూజ రాణి పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పరచాలన్నారు. పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా.. పిల్లలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిథిల భవనాలకు మరమ్మతులు చేయాలని, కొత్తవాటిని నిర్మించాలని, గ్రామాల్లో జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలని సూచించారు. స్థానిక సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## మార్కెట్ కమిటీ ఆదాయాన్ని ప్రజా అవసరాలకు వెచ్చించాలి : పెందుర్తి ఎమ్మెల్యే

స్థానికంగా ఉండే మార్కెటింగ్ కమిటీల ద్వారా వచ్చే ఆదాయాన్ని స్థానిక ప్రజా అవసరాల మేరకు వెచ్చిం చాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అభిప్రాయపడ్డారు. ఇతర మార్గాల్లో వచ్చే ఆదా యాలపై అధికారులు దృష్టి సారించాలని, సభ్యులకు, ప్రజలకు సహకారం అందించాలని సూచించారు. అలాగే సమావేశానికి వచ్చే సభ్యులు స్థానిక పరిస్థితులపై ముందుగానే అవగాహన కల్పించుకోవాలని, ఏయే అంశాలపై ప్రశ్నలు అడగాలో సిద్ధమై రావాలని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. అన్ని రకాల శాఖలకు సంబంధించిన ప్రజా సమస్యలు, అంశాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ప్రజలకు తోడుగా నిలవాలన్నారు.

## షట్రపల్లిలో మోడల్ కాలనీ నిర్మిస్తాం : ఏఎస్సార్ జిల్లా కలెక్టర్

ఇటీవల కురిసిన వర్షాలకు జీకే వీధి మండలంలోని షట్రపల్లిలో భారీ నష్టం జరిగిందని, అక్కడి ప్రజలు ఇళ్లు కూడా కోల్పాయరని స్థానిక జడ్పీటీసీ సభ్యులు ప్రస్తావించగా అల్లూరి సీతారాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఇటీవల ఆ ప్రాంతాన్ని సందర్శించానని, అక్కడి పరిస్థితులను పరిశీలించానని చెప్పారు. షట్రపల్లి గ్రామంలోని 37 కుటుంబాలను అనుకూలమైన ప్రాంతానికి తరలించి వారికి కోసం పీఎం ఆవాస్ యోజన పథకం కింద మోడల్ కాలనీని నిర్మిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో విశాఖపట్టణం, అరుకు ఎంపీలు శ్రీభరత్, తనూజ రాణి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, దినేష్ కుమార్, విజయ కృష్ణన్, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2, 3వ జోన్ లలో 26న పలు ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 2వ జోన్ లో 8, 9, 10, 11, 12 వార్డుల పరిధిలోని మరియు 3వ జోన్ లో 20, 22 వార్డుల పరిధిలోని 26వ తేదీన పలు ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం కలుగునని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీరు టి.యల్.సుధాకర్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జీవీఎంసీ కొమ్మాది పంపు హౌస్‌లోని పంపు సెట్లను మరమ్మతులకు గురైనందున తేదీ 26.10.2024 (శనివారం) దిగువ తెలిపిన ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందన్నారు. రెండవ జోన్ లో గల 8వ వార్డు సాగర్ నగర్, గుడ్లవాని పాలెం, ఎండాడ, వివేకానంద నగర్, రాజీవ్ నగర్, ఋషికొండ, పెద్ద ఋషికొండ, 9, 10వ వార్డుకు సంబందిం చిన మొత్తము అన్ని ప్రాంతములకు, 11వ వార్డులో గాంధీ నగర్, బాలాజీ నగర్, అన్నా నగర్ 12వ వార్డు చినగదిలి, పెదగదిలి, సూర్యతేజ నగర్, సాలిపేట తదితర ప్రాంతములు. అలాగే మూడవ జోన్ లో గల ఎం.వి.పి సెక్టార్స్ 1 నుండి 7 మరియు 9 నుండి 11 వార్డులలో మొత్తము అన్ని ప్రాంతములకు. 20వ వార్డు పోలమాంబ గుడి లైన్, ప్రశాంతి నగర్, వర్మగారి రోడ్డు, 22వ వార్డు మంగాపురం కాలనీ అప్, మంగాపురం కాలనీ డౌన్, కాగితాల వీధి అప్, కాగితాల వీధి డౌన్ తదితర ప్రాంతములకు తాగునీటికీ అంతరాయం కలుగుతుందన్నారు.కావున ప్రజలకు అత్యవసరమైన ప్రదేశాలలో తాగునీటికి అసౌకర్యం కలుగకుండా నీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందని, కావున నగర ప్రజలు తాగునీటికి కలుగు అసౌకర్యానికి సహకరించవలసిందిగా జీవీఎంసీ కమిషనర్ వారి తరపున కోరడమైనదని కార్య నిర్వాహక ఇంజనీరు తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ విషయమై..

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని స్టీల్ ప్లాంట్ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి, న్యాయం చేయాలని ఓ సభ్యుడు విన్నవించగా, విశాఖ ఎంపీ శ్రీభరత్ సానుకూలంగా స్పందించారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం నుంచి సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. గత నాలుగు నెలల కాలంలో రూ.500కోట్లు ఒకసారి రూ. 1,200కోట్లు మరోసారి మొత్తం గా రూ.1,700కోట్లు వివిధ అవసరాల నిమిత్తం విడుదలయ్యాయని తెలిపారు. ఈ నిధుల విడుదల ద్వారా కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పై తీసుకుంటున్న దృక్పథం స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా స్దానికంగా స్పందిస్తామని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు. కాఫీ మిరియాలు, జీడితోటలు, ఇతర పండ్ల తోటలను గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలన్న జడ్పీ ఛైర్ పర్సన్ విజ్ఞప్తికి ఎంపీ శ్రీభరత్ సానుకూలంగా స్పందించారు ఈ ప్రతిపాదనను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామని రైతులకు, వ్యవసాయ రంగానికి మరింత మద్దతు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, దినేష్‌కుమార్, విజయకృష్ణన్ ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వివిద, విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై సీపి కొరడా

నగర పోలీసు శాఖలో పని చేసే అధికారులు సిబ్బంది పూర్తి పారదర్శకంగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. విధులలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన అవినీతి చేసిన తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరిం చారు. నగర పోలీసు శాఖలో ఎవరైనా లంచం అడిగినా తీసు కున్నా వెంటనే 799 5095799 నంబర్‌కు తెలియజేయమని వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని సిపి భాగ్చీ తెలియజేశారు. ఇదిలా ఉండగా పోలీ సు శాఖలో సీపీ తీసు కుంటున్న సంస్క రణలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, LOCHARLA VENKATA RAMULU S/o LOCHARLA PARAYYA, previously called LOCHERLA VENKATA RAMULU R/o 3-59/9, SF-303, SRI PAVAN PARADISE, VIVEKANANDA NAGAR, YENDADA,VIZAG now changed my name from LOCHERLA VENKATA RAMULU to LOCHARLA VENKATA RAMULU Hence forth I will be called as LOCHARLA VENKATA RAMULU for all purposes.
(Ro.No.28706)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## పొగ విషవాయువులతో ఇబ్బందిగా ఉంది సారూ..



సాలూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త

సాలూరు బైపాస్ రోడ్డు పక్కన చెత్త పెరుకుపోవడంతో పదిరోజుల క్రితం మున్సిపల కార్మికులు తగలబెట్టారు. కాకపోతే ఆ మంటల్లో నుండి వచ్చిన పొగ విషవాయువులు వలన సమీపంలో ఉంటున్న వారికి ప్రాణంతకరంగా మారింది. గురువారం ఉదయం వారు మున్సిపల్ కార్యలయంకు వెళ్లి తమగోడు కమీషనర్ సత్యన్నాయ ణకు వినిపించి వినతి పత్రం అందజేసారు.తక్షణమే ప రిష్కరించాలని వేడుకన్నారు.గతపది రోజులు నుండి పొగ విషవాయువుల నుండి ఇబ్బంది పడుతున్నామని రాత్రి పూట మరిదారుణంగా ఉందని ఇళ్లలోకి పొగ చొరబడి ఇబ్బంది కరంగా ఉందని తమ ఆవేదన స్థానికి విలేకరులకు వెల్లబుచ్చారు.

## శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ చాటింపు దండోరా

సాలూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రజల కోరిన కోరికలు తీర్చే చల్లని తల్లి కొంగుబంగారం శ్రీ శ్యామలంబ అమ్మవారి పం డగను వచ్చే ఏడాది మే నెల 18,19, 20 తేదీలలో అంగరంగ వైభవంగా చేయడానికి ఉత్సవ కమిటీ నిర్ణయించడం అలాగే మంత్రి సంధ్యారాణి ప్రకటిం చడం జరిగింది. అందులో భాగంగా గురువారం ఉదయం యువ రాజ ధర్మకర్త విక్రమచంద్ర సన్యాసి రాజు ఆధ్వర్యంలో దండోరా వే యించారు. మొదటిగా యువరాజు ఇంటి వద్ద అలాగే అల్లు,జన్ని కుటుం బాలు నివసిస్తున్న ఇళ్ల దగ్గర ఇంకా అమ్మవారి గద్దె వద్ద దండోరా వేశారు. పండగ ఏర్పాట్లు చేసుకోవా లని కోరారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అ క్యాన.అప్పారావు, నిమ్మాది.చిట్టి, కొనిసి.చిన్ని, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సందర్శనతోనే గ్రామాల అభివృద్ధి

దత్తిరాజేరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త



దత్తిరాజేరు పంచాయతీలో ఉన్న సమస్యలు తెలుసుకుని గ్రామాల అభివృద్ధి పరిశ్రమ గ్రామ సందర్శన ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తాసిల్దార్ విజయభాస్కర్ అన్నారు మండలంలోని గోభ్యాం గ్రామంలో సర్పంచ్ వంగపండు లక్ష్మణనాయుడు నాయుడు ఎంపీటీసీ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం చేపట్టారు ముందుగా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి పిల్లల హాజరు సరుకులు రికార్డులు తనిఖీ చేశారు పిల్లలకు చదువు చెప్పి క్రమం తప్పకుండా గుడ్డు పాలు భోజనం పెట్టాలన్నారు గర్భిణీ బాలింతలకు సకాలంలో సరుకులు అందించాలని తెలిపారు పాఠశాలను రేషన్ డిపోను పరిశీలించారు గ్రామంలో పారిశుధ్య పనులను చేసి కాలువలు చెత్త లేకుండా పరిశుభ్రం చేయాలని బీచింగ్ క్లోరినేషన్ చేయించాలని వాటర్ ట్యాంక్ శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శి కిఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి వాణిశ్రీ. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కార్తీక్ పశువైద్యాధికారి దినేష్ అన్ని శాఖా అధికారులు పాల్గొన్నారు.

## విజయనగరం (జెఎన్‌టీయుజివి) టేక్వాండో జట్టు ఎంపికలు

విజయనగరం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ఎంజివీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన జవహర్లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడ, విజయనగరం (జెఎన్‌టీయుజివి) టేక్వాండో జట్టు ఎంపికలు మరియు ట్రయల్స్ను విజయ వంతంగా నిర్వహించింది. జెఎన్‌టీయుజివి అనుబంధ కళాశాలల నుండి అనేక మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొని పురుషుల, మహిళల యూనివర్సిటీ టేక్వాండో జట్టులో చోటు సంపాదించడానికి ప్రయత్నిం చారు. ఈ ఎంపికల కార్యాచరణను క్రింది ప్రతిష్టాత్మక కమిటీ పర్యవేక్షించింది. డా.జి.చి.సి.ఎస్.రాజు, రఘు ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ (యూనివర్సిటీ పరిశీలకుడు) చి.వేణుగోపాల్ రావు, టేక్వాండో అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ (బాహ్య సభ్యుడు) వి.ఎన్.డి.ప్రవీణ్, టేక్వాండో అసోసియేషన్ విశాఖపట్నం సభ్యుడు (బాహ్య సభ్యుడు) ప్రారంభ సదస్సులో డా.ఆర్. రమేష్, ఎంజివీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్, డా.డి.రామాదేవి, స్టూడెంట్స్ ఎక్స్టెండెడ్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. డా.రమేష్, ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలియజేసి ఎంపికల ట్రయల్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రఘు, ఫిజికల్ డైరెక్టర్,ఎన్. గోపి చంద్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎంజివీఆర్ కాలేజ్ నుండి కూడా పాల్గొని సహకారం అందించారు. ఈ కార్యక్రమం జెఎన్‌టీయుజివి తరపున ఒక బలమైన టేక్వాండో జట్టును నిర్మించడానికి, క్రీడా స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడానికి ఒక కీలకమైన అడుగు అన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఇంపాక్ట్ బృందం

పాచిపెంట,హా అక్టోబర్ 24, ప్రభాతవార్త



మండలంలో పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గల పనుకోవలస పంచాయతీలో గల పనుకోవలస కోష్టువలస పింద్రింగివలస మడవలస గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను టాటా ట్రస్ట్ ఇంపాక్ట్ బృందం వారు గురువారం సందర్శించారు. గర్భిణీలు, బాలింతలు తో వారికి అందుతున్న సేవలు గురించి, వారు ఇంట్లో తీసుకుంటున్న ఆహారం గురించి,, ఐసిడిఎస్ ద్వారా ఇచ్చిన పౌష్టికాహారం పదార్థాలను ఏవిధంగా వాడుతున్నారు, ఇస్తున్న క్వాంటిటీ సరిపోతుందా, లేదా, ఇంకా ఏమైనా అవసరమాహాఅనే అంశాల పైన అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీకి వచ్చిన పిల్లలు 3-6 సంవత్సరంల పిల్లలకి, రోజు వారీగా పెడుతున్న ఆహార పదార్థాలను వంట చెయ్యక ముందు అన్నిహా కొలతలు తీసుకొని,, వంట అయ్యాక పిల్లలు కి, ప్లేట్‌లో పెట్టిన ఆహారాన్ని కొలత వేసి, పిల్లలు తిన్నకా పిల్లలు వదలివేసిన ఆహారమునిహా కూడా కొలత వేశారు. అంటే పిల్లలు కి పెట్టాకే రోజువారీ క్వాంటిటీ ప్రకారం సరిపోతుందా? లేదా? పెట్టిన ఆహారంలో పిల్లలు ఎంతవరకు తినగలుగుతున్నారు.. ఇంకా అదనంగాహా ఏమైనా కావాలా? అదేవిదంగా తల్లులకి వాళ్ళ పిల్లలకు వాళ్ళ ఇంట్లో ఏవిధమైన ఆహారాన్ని పెడుతున్నారు అనే వాటిపైన అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్‌లో పరిధిలో5 కేంద్రాలను సందర్శించారు. ఈ బృందంతో పాటు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి అనంతలక్ష్మి పాల్గొన్నారు.హా

## పాచిపెంట పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల

పాచిపెంట, అక్టోబర్ 24, ప్రభాతవార్త

పాచిపెంట విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీ డిసిఎల్‌హాడి. ఈ గోపాల్ నాయుడు మరియు ఏ.ఈ సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ గురువారం సాయంత్రం విలేకరులతో మాట్లా డుతూ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు లైన్ మీద ఉన్న మొక్కలు చెట్లు కొమ్మలను తొలగించినందునహాశుక్రవారం ఉదయం ఎనిమిది గంటలు నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకువిద్యుత్ సరఫరా నిలిపి వేయి నున్నట్లు ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరుచున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు వినియోగ దారులందరూ ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పత్తి పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలి

కురుపాం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



గిరిజమాలలో పండే పత్తి పంటకు గిట్టుబాటు ధర లభించక గిరిజనులు నష్టపోతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అన్నారు. గురువారం సీపీఎం పార్టీ నాయకులు కురుపాం మండలం గిరిజన ప్రాంతంలో పత్తి పంటను పరిశీలించారు. పత్తికి గిట్టుబాటు ధర కల్పిం చాలి, కాటన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, కొనుగోలులో మధ్య దళాలను అరికట్టాలని డిమాండు చేశారు. సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభలు సందర్భంగా కురుపాం మండలంలో మామిడి మాను కూడా, గుజ్జివాయి పంచాయతీలో డి భారామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే అవినాష్ పర్యటించి సమావేశాల్లో పాల్గొన్నారు. పత్తి, పంట వరి పంట పరిశీలించారు. గుజ్జువాయి పంచాయతీ గిరిజన రైతులు 300 మంది వరకు సుమారు వెయ్యి ఎకరాలు విత్తనాలు పురుగు మందులు పెట్టుబడి ఖర్చులకి అప్పులు తెచ్చి పండిస్తున్నారున్నారు. డిబారామనిలో 30మంది గిరిజన రైతులు వేసుకుని పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు గిట్టుబాటు ధర మార్కెట్ సక్రంగా లేకపోతే రైతులు దివాలా తీస్తామని పత్తి పంటలు పరిశీలిస్తూ పరిశీలించగా సిపిఎం నాయకులతో రైతులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్యం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పెట్టుబడి ఖర్చులు పెరిగినందున పత్తికి క్వింటాలకు 16000 గిట్టుబాటు ధర కల్పించాలని, మధ్య దళారులు లేకుండా రైతు భరోసాల ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని నాయకుడు డిమాండ్ చేశారు. రైతులు, స్థానిక పార్టీ నాయకులు వైకుంఠ రావు అంగధ, జోగులు, వాసు, రాము, జ్యోతితదితరులు పాల్గొన్నారు.

## నాటుసారాతో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్



మక్కువ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల చర్చి సెంటర్ వద్ద గురు వారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఒడిస్సా రాష్ట్రం బర్లబంద గ్రామానికి చెందిన కేంద్రుక నరేష్ నుంచి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు హెచ్ సి పైడయ్య తెలిపారు. నాటు సారాతో పట్టుబడ్డ వ్యక్తితో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం సాలూరు కోర్టుకు తరలించినట్లు హెచ్సి తెలిపారు.

## సాగు నీటి సంఘాల ఎన్నికలకు సిద్ధంకండి : తెదేపా రాష్ట్ర కార్యదర్శి చింతల



రామభద్రపురం,అక్టోబర్ 24, ప్రభాతవార్త

వచ్చే నెలలో జరగబోవు సాగు నీటి సంఘాల ఎన్నికలకు రైతులు సిద్ధం కావాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు.ఈ మేరకు స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం ఇరిగేషన్ ఏఈ హరి, పెద్దగెడ్డ ప్రాజెక్టు ఏఈ వెంకట రావులు ఆయనను కలిసి సాగునీటి సంఘాల ఎన్నికల విధి,విధానాలను వివరించారు. నవంబర్ 5,6 తేదీలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం,నెలలోపు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నామని,సవరణలు, చేర్పులు రెవిన్యూ అధికారుల సహకారంతో చేస్తామని తెలిపారు.మండల పరిధిలో పెద్దగెడ్డ ఎడమ కాలువ మీడియం ఇరిగేషన్ పరిధిలో 3టిసిలకు, మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఏడువంపుల గెడ్డ,కొట్టక్కి ఎత్తిపోతల పథకం కింద 18టిసిలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నించడం, అందులో భాగంగానే రైతుల సంక్షేమం కోసం సాగునీటి సంఘాల, సహకార సంఘాల ఎన్నికల నిర్వహణ కు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.మండల పరిధిలో ఉన్న అన్ని టిసిలలో శాసనసభ్యుడు ఆర్ వి యస్ యస్ కే రంగారావు బేబినాయన ఆధ్వర్యంలో విజయం సాధించి,సమర్థులైన వారిని ఛైర్మన్లుగా ఎన్నుకొన డానికి రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## జగన్నాథపురంలో కొనసాగుతున్న మెడికల్ క్యాంప్- అదుపులో డయేరియా

గరివిడి అక్టోబర్,24 ప్రభాతవార్త



మండలంలోని రేగటి అగ్రహారం పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో వైద్య శిబిరం కొన సాగుతోంది. వైద్యాధికారి రాజ్యలక్ష్మి పర్యవేక్షణ లో డయేరియా బారిన పడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.పరిస్థితి అదుపు లో ఉంది.చీపురుపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యం కోసం జాయిన్ అయిన నాసరి రేవతి, నాసరి రాములమ్మలు కూడా డిశ్చార్జ్ అయ్యారు. జగన్నాథపురం శిబిరం లో కూడా డయేరియా బారిన పడ్డవారు సైతం ఆరోగ్యంగానే ఉన్నారు. శిబిరంలో చికిత్స పొందిన అతిసార గ్రస్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకున్నారు కాగా వైద్య శిబిరాన్ని శుక్రవారం కూడా కొనసాగిస్తామని వైద్యాధికారులు తెలిపారు.వైద్యాధికారి రాజ్యలక్ష్మి, సత్యం నాయుడు తదితర వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన, మేలైన వైద్యం అందివ్వడంలో సఫలీకృతం అయ్యారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



మక్కువ అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని చెముదు గ్రామంలో గురువారం ఉదయం విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన కోట శంకర్రావు(49) విద్యుత్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం ఓ ఇంటి మరమ్మత్తు నిమిత్తం విద్యుత్ స్తంభానికి నిచ్చెన వేసి మరమ్మతు చేస్తుండగా స్తంభం నుండి కింద జారి తల వెనుక బాగాన గాయం అయింది. దీంతో స్థానికులు కుటుంభ సభ్యులు మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ పరిశీలించిన వైద్యులు పార్వతీపురం ఏరియా హాస్పిటల్‌కి తీసుకువెళ్లాలని సిఫార్సు చేశారు. ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మధ్యలోనే మృతి చెందాడు. మృతుడు శంకర్రావు కు భార్య పార్వతి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న ఎస్ ఐ వెంకటరమణ మృతుని భార్య ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

## కుక్కలు బాబోయ్ కుక్కలు.. చీపురుపల్లిలో భయాందోళనలు..



చీపురుపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

కుక్కల బాబోయ్ కుక్కలు అంటూ చీపురుపల్లిలో ప్రజలు భయం గుప్పెట్లో పరుగులు తీస్తున్నారు. ఎక్కడి నుంచి వచ్చాయో ఎలా వచ్చాయో తెలియదు కానీ ఒక్కసారిగా చీపురుపల్లిలో కుక్కల దండు సామాన్యుని పైన దాడికి విరుచుకుపడుతూ ఒక్కరోజే 60 మందికి కాట్లు వేశాయి. ఊహించని రీతిలో ఒకేసారిగా కుక్కలు స్వారీ విహారం చేయడంతోచీపురుపల్లిలోని ప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. గురువారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి అగ్రహారం సంత మార్కెట్, రామాంజనేయ కాలనీ మెయిన్ రోడ్డు శివరాం రోడ్, లావేరు రోడ్డు తదితర ప్రాంతాల్లో పిచ్చి కుక్కలు మూకుమ్మడిగా స్వైర విహారం చేయడంతో కుక్కల దాడి నుంచి తప్పించుకోవడానికి ప్రజలు పరుగులు తీశారు. వేరువేరు ప్రాంతాల్లో కుక్కలు పలువుపై దాడి చేయడంతో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఒక్కసారిగా కుక్క వాటికి గురైన వారితో కిటకిటలాడింది. చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిల్వ ఉంచిన సమీపంలోని కర్లం పి హెచ్ నుంచి, విజయనగరం కేంద్రం నుంచి రాబిస్ వ్యాక్సిన్ తీసుకువచ్చే నిల్వ ఉంచాలనిచీపురుపల్లి శాసనసభ్యులుకిమిడి కళా వెంకట్రావు సైతం అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కుక్క కాటు క్షతగాత్రులతో చీపురుపల్లి ఆసుపత్రి ఒక్కసారిగా కిటకిటలాడడంతో స్థానిక ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పిటిసి వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాని వంశీ, తదితరులు ఆసుపత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం వైద్యులకు సూచించారు. చీపురుపల్లి పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న కుక్కల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న భయాందోళన పైన స్థానిక పంచాయతీ పాలకుల అధికారులు జోక్యం చేసుకొని కుక్కలను నివారించాలని కోరుతున్నారు.

## మంత్రిని కలిసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సంఘ నాయకులు

పార్వతీపురం, అక్టోబర్24, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సంఘం సభ్యులు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ గారిని విజయవాడ లో కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రివర్యులతో ముఖ్యంగా, సమ్మె కాలానికి సం బంధించి నిలిపివేసిన వేతనాల విడుదల, నోషనల్ ఇన్‌క్రిమెంట్లు, టైం బౌండ్ ప్రమోషన్లు, గిరిజన ప్రాంతాల్లో ఇన్సెంటివ్, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ భత్యాలపై చర్చించామని వాటిపై మంత్రి వారి వద్ద నుండి సానుకూల హామీలు లభించాయి అని తెలిపారు. ఈ చర్చలో డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ రాహుల్, డాక్టర్ యూనుస్, డాక్టర్ శ్యామ్ పాల్గొన్నారు.

## గిరిజన మత్స్య తోరణం కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం శాసనసభ్యురాలు



గరుగుబిల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలంలో తోటపల్లి ప్రాజెక్టు జిల్లా మత్స్యశాఖ అధికారి తిరుపతయ్య ఆధ్వర్యంలో భద్రగిరి (దుమ్మంగి) మత్స్య క్షేత్రం నుండి తోటపల్లి రిజర్వాయర్‌లో ఆరు లక్షలు చేప పిల్లలను కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన మత్య శాఖను, మత్స్యకారుల సంక్షేమాన్ని చంద్ర బాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భవిష్యత్తులో మరిన్ని పరికరాలు అందజేసి మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భంగా తోటపల్లి రిజర్వాయర్ లో బోటు షికారు చేసి చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన. మధుసూదన్ రావు, మర్రపు పురుషోత్తమ నాయుడు, అంబటి రాంబాబు, ఎం సింహాచలం, ఎం. బి. విజయ అంకుశం. ఎం నారాయణస్వామి, మత్స్యకార సంఘం అధ్యక్షులు డి లక్ష్మణరావు మత్స్యకార సంఘం అధ్యక్షులు మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సమావేశంహా



పార్వతిపురం, అక్టోబర్24, ప్రభాతవార్త

హా డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశంహా ఆదివారం స్థానిక పశుపతి నాథ్ కల్యాణ మండపం నారాయణ స్కూల్ వద్ద విజయ నగరం, శ్రీకాకుళం, పార్వతిపురం మన్యం జిల్లాలహా వాకర్స్‌హా 102 వ డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశం జరుగుతుంది అని వాకార్ గవర్నర్ జామి నారాయణ స్వామి, వాకర్స్ ఇంటర్నేషనల్ చీప్ కో-ఆర్డినేటర్ పార్వతి పురం మునిసిపల్ వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరావు తెలిపారు. ఈ సమావేశం లో 2025 సంవత్సరానికి ఎన్నికోబడిన వాకర్స్‌హా ఇంటర్నేషనల్ అధ్యక్షులు ప్రభావతి మరియు 3జిల్లాల విశ్రాంతి గవర్నర్ లు, ఏరియా వైస్ ప్రెసిడెంట్‌హా అభిమన్యు నాయక్ ,హా పార్వతి పురం, విశాఖపట్నం, శ్రీకాకుళం వాకర్స్ పెద్దలు మెంబెర్స్ అభిమానులు అందరూ కార్యక్రమం పాల్గొనున్నారు. 2024 సంవత్సరము లోహా చేసిన కార్యక్రమంలను,హా అన్ని క్లబ్‌ల గుర్తింపు గూర్చిహా హాచర్చ ఉంటుంది అని తెలిపారు. కావున అందరూ వాకర్స్ కార్యక్రమంలో పాల్గొనాలనిహా కోరారు

## అశోక్ గజపతి రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన వంగలపూడి అనిత

విజయనగరం, అక్టోబర్24, ప్రభాతవార్త



రాష్ట్ర హెూమ్ శాఖామాత్యులు వంగలపూడి అనిత జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమిం పబడిన తరువాత మొదటిసారి విజయనగరం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజుని మర్యాద పూర్వకంగా కలిశారు.

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనితకు ఘన స్వాగతం పలికిన వనజాక్షి, రవిశేఖర్



నెల్లిమర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త

జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రిగా నియమితులై జిల్లాకు తొలిసారిగా గురువారం విచ్చేసిన హోమ్ మంత్రి వంగలపూడి అనితకు జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనజాక్షి, రవిశేఖర్ విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకురాలు రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత సమర్థవంతమైన నాయకురాలు అని, ఆమె హయాంలో జిల్లాలో సమస్యలు పరిష్కారమై అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : డిఐజి

బొబ్బిలి, అక్టోబర్24ప్రభాతవార్త:



జిల్లాలోఇటీవల జరుగుతున్న సైబర్‌నేరాలపై అప్రమత్తత అవసరమని విశాఖ రేంజి డిఐజి గోపీనాథ్ జట్టీ అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సందర్శించడానికి విచ్చేసిన విలేకరల్లతో మాట్లాడుతూ జిల్లాలో సైబర్‌నేరాలు ఎక్కవ అవుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.ఎక్కడైనా సైబర్‌నేరాలు జరిగితే జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలుతీసు కొని వాటిపై చర్యలుతీసుకొని నష్టాన్ని నివారించుకొవడం జరుగుతుందని అన్నారు.ఓటిపిపేరుతో ఉద్యోగులను టార్గెట్ చేసి మీకు మీపిల్లు డేటా గేదర్‌చేసి విదేశాల నుంచి మీపిల్లలు యొక్క అకౌంటో హవాలా మణి వస్తుందిచెప్పి, మేము సిఐడి ,ఎన్ఐఎ విభాగంకు చెందినవాడం మీపిల్లు ఎప్పుడునా అరెస్టు కావచ్చు అని ఒటిపి ద్వారా మన అకౌంట్ దొంగిలించి మన అకౌంటులో డబ్బులాగేస్తారని అన్నిరు. ఈపనులఅన్ని ఒక పథకం ప్రకారం చేస్తారని అన్నారు .ఫేక్ ఫోన్‌కాల్స్ వచ్చేటప్పుడు ఓటిపి చెప్పవద్దుఅన్నారు.విశాఖ రేంజిపరిదిలో మహిలలు పిల్లలు సంరక్షన, గాంజయ్ మాధకద్రవ్యాలుపై మా సిబ్బంది పగడ్బందీతో ఉన్నారని అన్నారు.అనంతరం పోలీస్‌స్టేసిన్‌లో సచివాలయ మహిళా పోలీసులుతో సమావేశం ఏర్పాటు చేసారు. బొబ్బిలి రూరల్ ,టౌన్‌స్టేషిన్‌లో రికార్డులను పరిశీలించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీవకుల్‌జిందాల్, ఎడిసినల్ ఎస్పీసౌమ్యలత, డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ కె సతీస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టింది

### భవిష్యత్తులో డయేరియా మరణాలు సంభవించకుండా చర్యలు -గ్రామ పంచాయతీలకు గత ఐదేళ్లలో నిధులు ఇవ్వకపోవడం వల్లే ఈ దుస్థితి : జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, హోం మంత్రి వంగలపూడి అనిత

విజయనగరం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



గుర్లలో డయేరియా వ్యాధి కేసులు బయటపడిన వెంటనే వైద్య ఆరోగ్య యంత్రాంగం అప్రమత్తమై తక్షణ వైద్య సహాయం అందించడం జరిగిందని రాష్ట్ర హోం మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. జిల్లా యంత్రాంగం ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ డయేరియా వ్యాప్తి చెందిన తర్వాత గ్రామంలో వివిధ కారణాలతో పలువురు మృతి చెందడం విచారకరమని పేర్కొన్నారు. గుర్లలో డయేరియా ఘటన జరిగిన తర్వాత గ్రామంలోని తాగునీటి శాంపిల్‌లను సేకరించి ల్యాబ్‌లకు పంపించామని, ఆయా శాంపిళ్లలో తాగునీరు కలుషితం అయినట్లు నిర్ధారణ జరిగిందన్నారు. ఈ గ్రామంలో గత మూడు, నాలుగు రోజులుగా డయేరియా కేసులు పూర్తిగా అదుపులో ఉన్నట్లు చెప్పారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన హోంమత్రి గురువారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన సమావేశం అనంతరం పత్రికా, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు, ట్యాంకుల క్లోరినేషన్ వంటి పనులకు కనీస స్థాయిలో కూడా నిధులు విడుదల చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు కూడా సరిగా నిర్వహించలేదని, డ్రైనేజీల్లో తాగునీటి పైపులైన్లు వేసిన పరిస్థితి వుందన్నారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోయి దోమలకు ఆలవాలంగా మారాయని, దీని ద్వారా పలు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోనే రూ.126 కోట్లు గ్రామ పంచాయతీల వద్ద పారిశుధ్యం, తాగునీటి సరఫరా కోసం నిధులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. గత ఐదేళ్లలో జిల్లాకు 1300 కోట్లు రూపాయల జల్‌జీవన్ మిషన్ పనులు మంజూరైతే అందులో రూ.260 కోట్లు మేరకు మాత్రమే పనులు చేస్తే గత ప్రభుత్వ హయాంలో రూ.185 కోట్లు బిల్లుఉ మాత్రమే చెల్లించారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికైన సర్పంచ్‌లే తమ పంచాయతీలకు రావల్సిన నిధులు విడుదల చేయాలంటూ కోర్టులకు వెళ్లిన సంగతిని గుర్తు చేశారు. గుర్ల గ్రామస్తులు తమకు తమ గ్రామంలోనే వైద్యం అందించాలని కోరిన మీదటే గ్రామంలోని పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో వైద్య ఆరోగ్యశాఖ లోపం ఏమీ లేదని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. గత ఐదేళ్లలో ట్యాంకులను శుభ్రం చేయడం గానీ, క్లోరినేషన్ గానీ సక్రమంగా చేయకపోవడం వేల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. మీడియా సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యులు అదితి గజపతి, లోకం నాగమాధవి, కోళ్ల లలితకుమారి, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త



డయేరియా పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ ప్రోజెక్టు డైరెక్టర్ పి.కూర్మినాయుడు అన్నారు. వర్షాకాలం రీత్యా సీజనల వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అలాగే తాగు నీటి వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. మండలంలోని గొర్లెపేట గ్రామంలో గురువారం జరిగిన గ్రామ సందర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను శర వేగంగా పూర్తిచేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు సురక్షిత మైన తాగు నీరు అందించాలని అన్నారు. ఎంపీడీఓ రామకృష్ణరాజు, తహసీల్దార్ బి.సుదర్శనరావు, ఇఓపి ఆర్‌డి శంకర్ జగన్నాదం,మండల ఇంజనీరింగ్ అధికారి పాలూరి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ నదుపూరు గౌరి,ప్రధానోపాధ్యాయురాలు కొండల పద్మావతి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## రామతీర్థం హుండీ ఆదాయం రూ.28.08లక్షలు



నెల్లిమర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త

ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో గురువారం నిర్వహించిన హుండీ లెక్కింపు లో 28 లక్షల 8వేల 291 రూపాయిల ఆదాయం లభించింది. మే 29వ తేదీ నుంచి సుమారు 5 నెలల కాలానికి గాను గురువారం హుండీలను అధికారులు తెరిచి లెక్కించారు. విజయనగరం పైడితల్లమ్మవారి దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు పర్యవేక్షణలో రామతీర్థం దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో ఈ లెక్కింపు జరిగింది. పోలీసులు, ఎపిజివిబి బ్యాంకు సిబ్బంది, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవా ప్రతినిధులు ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

## కంబర, చలివేంద్రి గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**వీరఘట్టం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది రా కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కంబర, చలివేంద్రి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి జక్కు సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పొలం పిలుస్తోంది రా కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం సాధించవచ్చునని ఆమె తెలిపారు. రసాయనాలు, పురుగు మందులు వినియోగం తగ్గించాలని, వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులోనే పంటలకు రసాయన ఎరువులు వాడాలని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని, మట్టి నాణ్యత పెరుగుతుందని ఆమె తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఉత్పత్తితో పాటు రైతులకు ఆదాయం పెరుగుదలకు అనుసరించవల్సిన పద్ధతులను గూర్చి వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంచే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. నూతన విధానాలను రైతులందరూ ఆచరించాలని, తద్వారా వారి ఆదాయం పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి అండగా శ్రీచింతామణి అమ్మవారి ట్రస్ట్

**కవిటి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



కవిటి మండల కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికునిగా పని చేస్తున్న మద్ది దుదిష్టి మీనా కుమారుడైన మద్ది జానకిరావు గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నిరుపేద విద్యార్థికి మూడవ విడతగా 40వేల రూపాయలు పెద్దలు మరియు అభివృద్ధి కమిటీ సమక్షంలో తల్లి అయిన మీనాకు ఇవ్వడమైంది. అదే విధంగా కవిటి మండల కేంద్రంలో ఉన్న నిరుపేద విద్యార్థిని ఇంటర్మీడియెట్ చదువుతున్న సురకాసుల హాసిని విద్యార్థిని తల్లి అయిన ప్రభావతికి 20వేలు రూపాయలు పెద్దలు మరియు కమిటీ సభ్యుల సమక్షంలో ఇవ్వడమైంది. ఈ విద్యార్థిని విద్యార్థుల పూర్తి బాధ్యత హైదరాబాద్‌కు చెందిన శ్రీచింతామణ ట్రస్ట్‌దే. ఈ కార్యక్రమంలో పూడి లక్ష్మణరావు, బెందాళం రమేష్, పాండవ శేఖర్, ఆరంగ మధు, బెందాళం కామరాజు, బెందాళం వెంకటేశ్వరరావు,పొల్లాయ లక్ష్మణమూర్తి, బెందాళం రమణమూర్తి, ఆరంగి రాజు, పొల్లాయి ఉమామహేష్, భావన రవి, మొగలిపురి సీతారాం, మొర్రి గోపి, మొగిలిపురి నాగేశ్వరరావు, పొల్లాయి వాసు టీచర్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రీసర్వే ద్వారా భూసమస్యలు పరిష్కారం



**కంచిలి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రీ సర్వేలో తప్పులు జరిగి ఉన్నాయని వాటిని సరిదిద్దడానికి కూటమి ప్రభుత్వం భూరీసర్వే కార్యక్రమం చేపట్టిందని మండల తెలుగుదేశం పార్టీకార్యదర్శి మాదిన రామారావు అన్నారు. గురువారం కంచిలి మండలం జాడుపూడి గ్రామంలో భూరీసర్వేపై రైతులతో తహశీల్దార్ ఎన్.రమేష్‌కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, పిలక చిన్నబాబు, డిప్యూటీ తహశీల్దార్ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వం నిర్ణయంపై జిల్లా నాయీబ్రాహ్మణులు హర్షం

**కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



తెలుగుదేశం ప్రభుత్వం నాయీబ్రాహ్మణులు అభివృద్ధి, సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయంపై జిల్లా నాయీ బ్రాహ్మణుల సంఘం ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఆయన గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులకు టీడీపీ ఇచ్చిన హామీలలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలు మేరకు ప్రభుత్వం వాటిని దశల వారీగా హామీలు అమలు చేయడంతో ఎంతో ఆనందంగా ఉందని, దీంతో నాయీబ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందని నాగరాజు తెలిపారు. నాయీబ్రాహ్మణులకు దేవాలయ పాలక మండలిలో సభ్యత్వం కల్పించడంతో మా ఉన్నత స్థితికి గుర్తింపు తీసుకు వచ్చారని ఆయన పేర్కొన్నారు. అలాగే గతంలో ఇచ్చిన హామీలన్నీ త్వరలో అమలు చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో దుర్భరజీవితాన్ని అనుభవిస్తున్న నాయీబ్రాహ్మణులకు ఇది ఒక మార్గదర్శకంగా ఉంటుందన్నారు. నాయీబ్రాహ్మణులకు ఇంతటి గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుకు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు నాయీబ్రాహ్మణులంతా రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయనతో పాటు చిగురువలస సూర్యనారాయణ, కనకరాజు, నరేష్, శంకరరావు, బొమ్మాళి కృష్ణారావు, కూర్మాపు శిమ్మయ్య, వింజంపాడు అప్పారావు, హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**శ్రీకాకుళం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

శ్రీకాకుళం ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు అరికట్టుటలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సైబర్ నేరాలు అరికట్టుటలో యువత పాత్ర అనే అంశాలపై క్రమశిక్షణతో రాయడం జరిగింది. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు.

## రైతులు పంట బీమా పథకాన్ని వినియోగించుకోవాలి

**శ్రీకాకుళం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**




రానున్న రబీ పంటకు సంబంధించి పంటల బీమా పథకాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని వ్యవసాయశాఖ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ తెలిపారు. పంటల బీమాపై గురువారం జిల్లా కలెక్టర్లు, వ్యవసాయశాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, వ్యవసాయాధికారులు జిల్లా నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పంటల బీమాకు సంబంధించి ఇతరుల ప్రమేయం లేకుండా రైతులే నేరుగా నేషనల్ క్రాప్ ఇన్సురెన్స్ పోర్టల్ ద్వారా ప్రీమియం కట్టుకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. లేదా సమీపంలోని గ్రామ సచివాలయంలో కూడా ప్రీమియం చెల్లించవచ్చు న్నారు. రాష్ట్రంలో ప్రతి రైతుకు, కౌలురైతులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారని తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది లక్షల మంది కౌలు రైతులుండగా రెండు లక్షల మందికి మాత్రమే బ్యాంకు రుణాలు అందాయని, మిగిలిన వారిపేర్లు లిస్టులకు దగ్గరలో గల బ్యాంకులకు లింకు చేసి వారికి కూడా రుణాలు అందించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంటల బీమా చేసుకోవడం వలన కలిగే ఉపయోగాలను రైతులకు తెలియజేసి వారికి అవ గాహన కల్పించాలన్నారు. గడువులోగా పంటల బీమా ప్రీమియం చెల్లించే విధంగా రైతులను అప్ర మత్తం చేయాలని తెలిపారు. రబీకి సంబంధించి జీడి పంటకు నవంబరు 15వ తేదీ ఇతర పంటలకు డిశంబర్ 15వ తేదీ ఆఖరు తేదీగా నిర్ణయించడం జరిగిందని, గడువులోగా ప్రీమియం చెల్లించినట్లయితే భవిష్యత్తులో పంటనష్టం జరిగితే పరిహారం పొందవచ్చని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జీడి, మామిడి విస్తీర్ణం ఎక్కువగా ఉంది కాబట్టి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లకు తగు శిక్షణ అందజేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి త్రినాధస్వామిని ఆదేశించారు. సమావేశంలో సీపీఓ ప్రసన్నలక్ష్మి, డీసీసీ బ్యాంకు సీఈఓ వరప్రసాద్, పలు బీమా కంపెనీల ప్రతినిధులు, తదితర అధికారులు హాజరయ్యారు.

## జిల్లా విద్యాశాఖాధికారిగా తిరుపతినాయుడు

**వీరఘట్టం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారిగా డాక్టర్ నల్ల తిరుపతినాయుడుని నియమిస్తూ గురువారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ప్రస్తుతం విజయనగరం జిల్లా డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు.

## కళాశాల రోడ్డు పనులకు భూమిపూజ



**కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డు వరకు ఉన్న మట్టిరోడ్డుకు సిమెంట్ రోడ్డు వేసేందుకు కళాశాల ప్రిన్సిపాల్ టి.సంతోషి గురువారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కళాశాలకు వెళ్లే ఈ రహదారి చిన్నచిన్న వర్షాలకు సైతం బురదగా మారుతుందని దీంతో విద్యార్థులు రాకపోకల కోసం చాలి ఇబ్బందులు పడేవారని, ఈ విషయం ఇటీవల రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు వివరించగా ఆయన వెంటనే స్పందించి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ రహదారిని సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. అందులో భాగంగా ఈ రహదారి పనులు ప్రారంభించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉనాధ్యాయులు పి.రాజసురేష్, సూర్యనారాయణ, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## అనారోగ్య బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**నరసన్నపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



నరసన్నపేట మండలం నడగాం గ్రామానికి చెందిన పొట్నూరు ప్రసాదరావు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకుంటున్నారు. చికిత్స ఖర్చుల నిమిత్తం బాధితునికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి 70వేలు రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండలం చిట్టేవలస పంచాయతీ భగీరథపురం గ్రామానికి చెందిన మెట్ట అప్పారావు (71) పురుగుల మందు త్రాగి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే అప్పారావు ఇంటిలో గొడవపడి బుధవారం సాయంత్రం పురుగుల మందు పట్టుకుని కొండలవైపు వెళ్లి ఓ చెట్టు కిందకు తీసుకువెళ్లిన పురుగుల మందు తాగాడు. సమీపంలో ఉన్న గ్రామస్తులు చూసి పరుగున వెళ్లి ఇంటికి తీసుకు వచ్చి సబ్బు నీళ్లు తాగించినా అప్పటికే అపస్మారక స్థితికి వెళ్లిపోవడంతో హుటాహుటిన శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పారావు అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ మేరకు స్థానిక ఎస్సై సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతునికి భార్య శాంతమ్మ, వివాహితులైన కుమారులు విఘ్నేశ్వరరావు, దుర్గారావు, కుమార్తె పుష్పలతలు ఉన్నారు.

## స్మశానవాటికకు రహదారి సౌకర్యం కల్పించకపోతే పోరుటబాట తప్పదు

**కొత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండల కేంద్రం కొత్తూరుకు కూతవేటు దూరంలో ఉన్న పారాపురం గ్రామంలో నివశిస్తున్న సుమారు 150 దళిత కుటుంబాలకు అంతిమయాత్ర కోసం స్మశానవాటికకు వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ అన్నారు. గురువారం పారాపురం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాదరావు, గ్రామపెద్దలు, దళిత నాయకులు, యువతతో ఏర్పాటు చేసిన సమాలోచన సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల తరబడి దళితులు పోరాడుతున్నా సమస్య సమస్యగానే ఉంది తప్ప పరిష్కారం కాలేదని అధికారులు, ప్రజాప్రతినిదులు తీరు పట్ల ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్మశాన వాటికకు రహదారి సమస్య దళిత కుటుంబాల పాలిట శాపంగా మారిందన్నారు. ఇదే విషయమై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా సమ్య పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘ కాలికంగా ఉన్న స్మశానవాటిక రహదారి నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని లేని పక్షంలో పోరుబాట తప్పదని సిర్ల ప్రసాద్ హెచ్చరించారు. దళిత నాయకులు పారాపురం మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, కింజరాపు సింహాచలం, రేసి రామకృష్ణ, రేగేటి భాస్కరరావు, యందవ రవికుమార్, రేసి శివశంకరరావు, కొర్ర రవి, ఉర్జాన రాజీవ్, జర్జాన వికాస్, రేసి చిరంజీవులు, యజ్జల రాములు, కుప్పిలి రాజారావు, ముళ్ల రామారావు, రాకోటి జోగారావు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుపాన్ సహాయక చర్యల్లో అలసత్వం వద్దు

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



తుపాన్ సహాయక చర్యల్లో అలసత్వం ప్రదర్శించవద్దని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలాస ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ ఎం.కృష్ణమూర్తి, తుపాన్ స్పెషల్ ఆఫీసర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, ఎగ్రికల్చర్ ఏడీ జగన్మోహన్‌రావు పర్యవేక్షణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 16 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని తహశీల్దార్ ఎం.వెంకటరావు చెప్పారు. ఒడిశాలో తుపాన్ తీరం దాటినా గత తుపాన్ల అనుభవం నేపథ్యంలో ఇచ్ఛాపురం నియోజకవర్గంపైనే ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కంచిలి మినహా సముద్రతీర ప్రాంతమంతా దాన తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అన్నారు. పునరావాస కేంద్రాలు పాఠశాలల్లో ఏర్పాటు చేయడం వల్ల మధ్యాహ్న భోజన నిర్వాహకులు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. ఆర్అండి అధికారులు జేసీబీలు, ప్రోక్లయినర్లు, రంపాలతో కేంద్రంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉద్యానవన అధికారులు గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సిబ్బంది గర్భిణీలను, బాలింతలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందుగా చర్యలు తీసుకోవాలని అందరికీ ఆహారం అందుబాటులో ఉండాలని చెప్పారు. మండలానికి 5లక్షల రూపాయలు చొప్పున ముందస్తుగా నిధులు విడుదల చేసినట్లు తహశీల్దార్ వెంకటరావు చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక్క ప్రాణానికి కూడా నష్టం వాటిల్లినా ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని అధికారులు ఇటువంటి విపత్కర సమయంలో చేసిన పనులను ప్రజలు గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ రామారావు, కమిషనర్ రమేష్, ఎలక్ట్రికల్ ఏఈ గోవిందరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విష్ణుమూర్తి, సీఐ చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై చిన్నంనాయుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రేగిడి, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

రాజాం మండలం శ్యాంపురం తెదేపా క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కెంబూరు వాసుదేవ నాయుడు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందడంతో సీఎం రిలీఫ్ ఫండ్ లక్ష రూపాయల చెక్కును తన భార్య కెంబూరు స్వప్నకు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పెన్నిధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న స్వప్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తొగిరి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన ధర్మాన తేజ



**సారవకోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

సారవకోట మండలం తొగిరి ఎత్తిపోతల పథకాన్ని మండల టీడీపీ నాయకుడు ధర్మాన తేజ్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఈ పథకం ట్రాన్స్‌ఫార్మర్ పాడవ్వడంతో గతంలో అద్దెకు విశాఖపట్నం నుంచి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ తీసుకు వచ్చి ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయించారు. అయితే పురాతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతు చేయించి ఈ ఎత్తిపోతల పథకానికి ఏర్పాటు చేయించారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ పనితీరును ఆయన పరిశీలించారు. అంతరాయం లేకుండా రైతులకు సాగునీరు అందజేయాలనే ఉద్దేశంతో ఆయన ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని అందజేయిస్తున్నారు. ఈయన ఈ ఎత్తిపోతల పథకం కోసం చేసిన కృషిని రైతులు అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త

## ఐటిఐలో మిగులు సీట్లుకు ఐదో విడతలో భాగంగా ధరఖాస్తులాహ్వానం

**రాజాం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలో మిగులు సీట్లుకు ఐదో విడతలో భాగంగా ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 26లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అనంతరం ఈ నెల 27న 3 గంటల్లోపు సమీప ప్రభుత్వ ఐటిఐలో ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ నెల 28న స్థానిక ప్రభుత్వ ఐటిఐలో జరుగు కౌన్సిలింగ్‌కు పదవ తరగతి టీసీ, స్టడీ సర్టిఫికేట్స్, కుల ధృవీకరణపత్రం, ఆధార్‌కార్డు, ఫోటోలు, అన్ని అసలు ధృవపత్రాలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9000096048, 8409438446 సంప్రదించాలని తెలిపారు.

## హైవే విస్తరణకు రూ.252.42 కోట్లు

**-జిల్లాలో మౌళిక వసతుల కల్పనకు భారీగా నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం -ఫలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు చొరవ -రణస్థలం వద్ద 6లైన్లతో జాతీయ రహదారి నిర్మాణానికి నిధుల కేటాయింపు**

**శ్రీకాకుళం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**




జిల్లా అభివృద్ధిలో కీలకమైన జాతీయ రహదారి విస్తరణకు మార్గం సుగమమైంది. నరసన్నపేట–శ్రీకాకుళం–విశాఖపట్నం మధ్య కీలకంగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతూ కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కేంద్రంపై తీసుకొచ్చిన ఒత్తిడి ఫలించింది. ఈ మేరకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారి 16 మార్గంలోని రణస్థలం వద్ద హైవే విస్తరణకు కేంద్ర ప్రభుత్వం రూ.252.42 కోట్లు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి కార్యాలయం గురువారం విడుదల చేసింది. ప్రధానమంత్రి నరరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనపై పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఇందులో రాజధాని నగరం అమరావతి నుంచి రూ.2,245 కోట్లుతో రైల్వేలైన్ నిర్మాణానికి ఆమోదం తెలపగా జిల్లాలోని రణస్థలం వద్ద హైవే విస్తరణకు సవరణలతో కూడిన కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీనిలో భాగంగా రూ.252.42 కోట్లు కేటాయిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది.

### తొలగిన అడ్డంకులు..

జాతీయ రహదారి–16 లోని విశాఖపట్నం–శ్రీకాకుళం–నరసన్నపేట మధ్య 6 లైన్లతో 100 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు నిధులు కేటాయించాలని అప్పట్లో ఎంపీగా ఉన్న ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖామంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిసి ప్రతిపాదనలు అందించారు. దీంతో రూ.3వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం రణస్థలం మినహా మిగతా మార్గంలో నిర్మాణాలు పూర్తి చేసింది. 2014లో చేపట్టిన సర్వే ప్రకారమే భూములు, ఆస్తులు కోల్పోయిన వారికి పరిహారం ఇస్తామని చెప్పడంతో రైతులు దీనికి అంగీకరించలేదు. సమస్యను సవాల్‌గా స్వీకరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు స్వీకరిచనప్పటి నుంచి కేబినేట్‌లో పలుమార్లు ప్రస్తావిస్తూ వస్తున్నారు. తాజాగా కేంద్ర మంత్రిమండలి ఆమోదంతో ఏళ్లుగా పెండింగ్‌లో ఉండిపోయిన ఈ నిర్మాణాలు మళ్లీ పట్టాలెక్కనున్నాయి. దీనిపై ఢిల్లీ నుంచి రామ్మోహన్‌నాయుడు స్పందించారు. జిల్లా ప్రగతిలో భాగమైన హైవేల విస్తరణకు ఆమోదం తెలిపిన ప్రధాని నరేంద్రమోడీతో పాటు రోడ్డు, కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీకి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అమరావతిలో రూ.2,245 కోట్లతో రైల్వే లైన్ ఏర్పాటుకు పచ్చజెండా ఊపడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధిని ఈ సందర్భంగా ఆయన ప్రసంశించారు.

## బ్రహ్మాస్త్రసం తయారీ విధానం, ఉపయోగాలపై మహిళా రైతులకు అవగాహన



**కొత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

కొత్తూరు మండలంలోని మారుమూల గ్రామం మాకవరంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పవన్‌ల ఆధ్వర్యంలో గురువారం పలువురు రైతులకు మరియు మహిళలకు బ్రహ్మాస్త్రం తయారీ విధానం, వాటి ఉపయోగాలు గురించి యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ అవగాహన కల్పించారు. అవగాహనలో భాగంగా రైతులతో బ్రహ్మాస్త్రం కషాయం తయారు చేయించడం జరిగింది. పలు పంటల్లో వచ్చే పెద్ద పెద్ద పురుగుల నివారణకు ఈ బ్రహ్మాస్త్రం ఎంతో ఉపయోగపడుతుందని జగన్ తెలిపారు. ముఖ్యంగా వరి పంటలో శనగపచ్చ పురుగు, వంలో తలనత్తపురుగు, వంట, టమాటా, మిర్చి వంటి పంటలలో కాయ తొలిచే పరుగులు నివారణకు బ్రహ్మాస్త్రం ఎంతగానో ఉపయోగపడుతుందని జగన్ రైతులకు తెలిపారు. అలాగే బ్రహ్మాస్త్రం తయారీకి కావల్సిన పదార్థాలు గురించి వివరించారు. ప్రధానంగా వేపాకులు 3 కేజీలు, అత్తా కోడల్లాకు 2 కేజీలు, బొప్పాయి 2 కేజీలు, జామి 2 కేజీలు, దేశవాళి ఆవు మూత్రం 10 లీటర్లు, నీరు 10 లీటర్లు సమకూర్చుకోవాలని తెలియజేశారు. బ్రహ్మాస్త్రం తయారీ విధానం గురించి తెలుపుతూ పైన వివరించిన వాటిలో ఏవైనా ఐదు రకాల ఆకులను మెత్తగా నూరి 10 లీటర్ల నీటిలో ఐదు పొంగులు వచ్చేంత వరకు ఉడికించాలన్నారు. తయారీ విధానంతో పాటు బ్రహ్మాస్త్రం ఉపయోగించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. 6 లీటర్లు తయారైన ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి అందులో 10 లీటర్ల దేశవాళీ ఆవు మూ త్రం కలిపి పంట పైన పిచికారి చేయాలి. ఈ విధంగా చేసినట్లయితే అన్ని పంటలలో వచ్చే పెద్ద పెద్ద పురుగుల నివారణకు ఇది దోహదపడుతుందని యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ తెలిపారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు ఎస్ వెంకటరావు, ఆర్.ధనలక్ష్మిలతో పాటు పలువురు మహిళా రైతులు హాజరయ్యారు.



**మండలంలోని నదీ పరివాహక ప్రాంతాల్లో ముంపునకు గురౌతున్న ఏరియాని డ్రోన్ కెమెరాతో ఫోటోలు తీశారు. ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో జే.రామారావు, ఆర్ఐ కిరణ్, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభాతవార్త-జలుమూరు**

25-10pg10.qxd:25-10pg10.qxd 1/1/02 6:30 AM Page 1






# పాక్ టూర్‌పై వీడని సస్పెన్స్

## అందరి దృష్టి భారత్‌పైనే
## ఛాంపియన్ ట్రోఫీకి చురుకుగా ఏర్పాట్లు

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఎడిషన్ నిర్వహణపై ఇంకా సస్పెన్స్ వీడటం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం టీమిండియా పాకిస్థాన్ పర్యటనకు వెళుతుందా లేదా అనేదానిపై ఉత్కంఠత నెలకొంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ కోసం పాకిస్థాన్‌లో జరుగుతున్న ఏర్పాట్లపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సంతృప్తి వ్యక్తం చేసింది. టోర్నీకి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని పాకిస్థాన్‌ను విజ్ఞప్తి చేసింది. ఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ దుబాయ్ వెళ్లారు. ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి పాకిస్థాన్ కరాచీ, లాహోర్, రావల్పిండి లోని స్టేడియంలను మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు అభివృద్ధి వివరాలను సైతం ఐసీసీకి పిసిబి సమర్పించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)పైనే ఉంది. ప్రపంచ అగ్రశ్రేణి క్రికెట్ జట్టు అయిన భారత్ లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీ విజయ వంతం కాదనేది అన్ని దేశాలకు తెలిసిందే. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) చీఫ్ రిచర్డ్ గౌల్డ్ స్పందిస్తూ భారత్ లేకుండానే ఐసీసీ టోర్నీ ముందుకు సాగదని ఇప్పటికే ప్రకటించారు. ఇదేసమయంలో టీమిండియాను పాకిస్థాన్ పంపే విషయంలో బీసీసీఐ ఇంకా ఎలాంటి ధృవీకరణ ఇవ్వ లేదు. కేంద్ర ప్రభుత్వ అనుమతి తర్వాతే జట్టును పంపే నిర్ణయం తీసుకుంటామని బోర్డు చెబుతోంది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ ఐసీసీ టోర్నీకి భారత్ వెళ్లడం దాదాపు కష్టమనే చెప్పాలి. మరోవైపు పాక్ మాత్రం తమ దేశంలోనే ఛాంపియన్స్ నిర్వహిస్తామని ధీమాగా చెబుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీని తమ దేశంలో నిర్వహించడమే తమ తొలి ప్రాధాన్యత అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అంటోంది. భారత్ ప్రభుత్వం టీమిండియాను పాక్‌లో ఆడడానికి అనుమతి ఇవ్వకపోవడంతో పాటు, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు మొగ్గు చూపుతోందని పేర్కొంటోంది. కానీ పాకిస్థాన్‌లో భారత్ ఆడకపోయినా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మాత్రం లాహోర్‌లోనే గడాఫీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేస్తోంది. కాగా భారత్ క్రికెట్ జట్టు 16 ఏళ్లుగా పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది, 2008లో ముంబయి ఉగ్రదాడి జరిగినప్పటి నుండి పాకిస్తాన్‌లో భారత్ జట్టు పర్యటించడం లేదు. ఇరు జట్లూ ఐసీసీ టోర్నీల్లో మాత్రమే మ్యాచ్‌లు ఆడుతున్నాయి. అది కూడా తటస్థ వేదికలపైనే కావడం విశేషం. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఫిబ్రవరి 23న భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఇక ఫైనల్‌కు లాహోర్‌లని గడాఫీ స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. మరోవైపు ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని టీమిండియా చెబుతోంది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్‌లో కాకుండా తటస్థ వేదికల్లో నిర్వహించడమే హైబ్రీడ్ మోడల్ లక్ష్యంగా ఉంది. అయితే దీనికి పాకిస్థాన్ మాత్రం ముందుకు వచ్చే పరిస్థితి లేదు. అయితే హైబ్రీడ్ మ్యాచ్‌ల నిర్వహణ కోసం శ్రీలంక, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తదితర దేశాల క్రికెట్ బోర్డులు ముందుకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అసలు ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ పాల్గొనే విషయమై సందిగ్ధత కొనసాగుతోంది.

ఆట







## వన్డే సిరీస్ శ్రీలంక కైవసం

### 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**ఢిల్లీ:** స్వదేశంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లలో శ్రీలంక జోరు కొనసాగుతోంది. 2-1 తేడాతో ఇప్పటికే టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకున్న లంకేయులు తాజాగా వన్డే సిరీస్‌ను కూడా సొంతం చేసుకున్నారు. తాజాగా జరిగిన రెండో వన్డేలో అసలంక సేన 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2'0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వర్షం కారణంగా 44 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 36 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌట్ అయింది. షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ 80 పరుగులు, గుడకశ్ మోటీ 50 పరుగులతో నాటౌట్‌గా హాఫ్ సెంచరీలు చేయడంతో వెస్టిండీస్ ఈ మాత్రం స్కోరు అయినా చేయగలిగింది. 58 పరుగుకు 8 వికెట్లు కోల్పోయిన విండీస్‌ను వీరిద్దరూ ఆదుకున్నారు. తీక్షణ 3/25, అషిత ఫెర్నాండో 3/35, హసరంగ 4/40 విండీస్‌ను దెబ్బకొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక బ్యాటర్ అసలంక 62 పరుగులతో అర్ధసెంచరీతో రాణించి నాటౌట్‌గా 38.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో నిషన్ మధుష్క 38 పరుగు, సమర విక్రమ 38 పరుగులతో ఓ మోస్తరు స్కోర్లు చేశారు. విండీస్ బౌలర్లలో అల్జారీ జోసఫ్ 2 వికెట్ల, మోటీ, ఛేజ్ తలో వికెట్ పడగొట్టారు. ఇక నామ మాత్రమైన మూడో వన్డే ఈ నెల 26వ తేదీన జరగనుంది.

## రెండో టెస్టు: తొలి ఇన్నింగ్స్
# 259కే కివీస్ ఆలౌట్

### అదరగొట్టిన యంగ్ స్పిన్నర్ సుందర్.. కెప్టెన్ రోహిత్ 0కి ఔట్

**ఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండోటెస్టులో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. పూనే వేదికగా గురువారం ప్రారంభమైన రెంటో టెస్టు తొలిఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 259 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ డేవాన్ కాన్వే 141 బంతుల్లో 76 పరుగులు, 11 ఫోర్లు, రచిన్ రవీంద్ర 105 బంతుల్లో 65 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్ చేసి హాఫ్ సెంచరీలు సాధించారు. స్పిన్ ఆలౌ రౌండర్ వాషింగ్టన్ సుందర్ అదరగొట్టి కివీస్ పతనాన్ని శాసించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లతో కివీస్ బ్యాటర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాడు. మరోవైపు సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు దక్కించుకున్నాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ 7వ ఓవర్లోనే ఓపెనర్ టామ్ లేథమ్ 15 పరుగులతో పెవిలియన్ చేరాడు. అశ్విన్ అతడిని ఎల్బిడబ్ల్యూగా వెనక్కి పంపాడు. మరో ఓపెనర్ కాన్వే, యంగ్ బ్యాటర్‌రచిన్ రవీంద్రతో మంచి పార్టనర్‌షిప్ కొనసాగించాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 196 పరుగులతో పటిష్ట స్థితిలోనే నిలిచింది. ఇక మరోసారి న్యూజిలాండ్ భారీ స్కోర్ సాధించే దిశగా వెళుతున్న సమయంలో సుందర్ మ్యాజిక్ చేశాడు. 65 వ్యకిగత పరుగుల వద్ద రచిన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. అలాగే కొద్ది సేపటికే వికెట్ కీపర్‌టామ్ బ్లండెల్ 3పరుగులు చేసేటప్పటికీ అతడిని కూడా సుందర్ పెవిలియన్ చేర్చాడు దీంతో న్యూజిలాండ్ 5వికెట్ల నష్టానికి 201 పరుగులుకు చేరింది. ఇక స్పిన్‌కు సహకరిస్తున్న పిచ్‌పై సుందర్ ఆ తర్వాత కూడా అదిరే ప్రదర్శనతో టపటపా వికెట్లు కూల్చాడు. సుందర్ దెబ్బకు కివీస్ 62 పరుగుల వ్యవధిలో చివరి 7వికెట్లు కోల్పోయింది. కాగా ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు స్పిన్నర్లు సుందర్, అశ్విన్‌కు దక్కడం విశేషం. ఇక ఫస్ట్ ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్‌గా పెవిలియన్ చేరాడు. పేసర్ టిమ్ సౌథీ ఇన్‌స్వింగర్‌కు రోహిత్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతోభారత్ 1 పరుగుకే తొలి వికెట్‌కోల్పోయింది. ఆట ముగిసే సమయానికి ప్రస్తుతం టీమిండియా ఒక వికెట్ కోల్పోయి 16 పరుగుల స్కోరుతోఉంది. యశస్వీ జైస్వాల్ 6 పరుగులు, శుభ్‌మన్ గిల్ 10 పరుగులతో క్రీజులో ఉన్నారు.















## దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ

### సొంతగడ్డపై పోరాడి ఓడిన బంగ్లాదేశ్

**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పర్యాటక దక్షిణాఫ్రికా సూపర్ విక్టరీ సాధించింది. హోరాహోరీగా జరిగిన పోరులో 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. చివరి దశలో పోరాడినా సొంత గడ్డపై బాంగ్లాదేశ్ జట్టుకు ఓటమి తప్ప లేదు. ఢాకా వేదిక జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 307 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులు, ఛదనలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. దక్షిణాఫ్రికా పేసర్ రబాడ మ్యాచ్ మొత్తంలో 9 వికెట్లు తీసి బాంగ్లాదేశ్ ఓటమికి ప్రధాన కారకుడయ్యాడు. కైల్ వెర్రిన్ తొలి ఇన్నింగ్స్‌లో 114 పరుగులతో సూపర్ సెంచరీ చేసి తమ జట్టు గెలుపునకు పునాది వేశాడు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగలకు ఆలౌట్ అయింది. రబాడ, వియన్ ముల్డర్, కేశవ్ మహారాజ్ తలో మూడు వికెట్ల, డీన్ పైడిట్ ఒక వికెట్ తీసి బాంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బాంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హస్ 30 పరుగులు, తైజుల్ ఇస్లాం 16 పరుగులు, మెహిది హసన్ మిరాజ్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీం 11 పరుగలతో రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్‌సలో 308 పరుగులకు ఆలౌట్ అయింది. కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో 114 పరుగులు చేసి తన జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. ముల్డర్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు, హసన్ మహమూద్ 3 వికెట్లు, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు. ఇక 202 పరుగులు వెనుకబడి రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బాంగ్లాదేశ్ ఈ ఇన్నింగ్స్‌లో 307 పరుగులకు ఆలౌట్ అయింది. తద్వారా దక్షిణాఫ్రికా ముందు 106 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. బాంగ్లా బ్యాటర్ మెహిది హసన్ మిరాజ్ 97 పరుగులు చేసి తృటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. రబాడ 6 వికెట్లు తీసి బాంగ్లా పతనాన్ని శాసించాడు. కేశ్ మహారాజ్ 3 వికెట్లు, ముల్లర్ ఒక వికెట్ పడగొట్టారు.

## మైక్రోసాఫ్ట్‌ను వీడుతున్న మహిళా ఉద్యోగులు!

**ముంబై, అక్టోబరు 24:** సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో వైవిధ్యాన్ని కాపాడేందుకు అవస్థలు పడుతోంది. ఆ సంస్థకు రాజీనామా చేసి వెళ్లిపోయే ఆరిలో కొన్ని వర్గాల సంఖ్య పెరుగుతున్నట్లు గుర్తించింది. ముఖ్యంగా మహిళలు, నల్లజాతీయులు, లాటినిక్స్‌లు కంపెనీని వీడడం ఎక్కువైంది. కంపెనీకి చెందిన డైవర్సిటీ అండ్ ఇంక్లూజన్ రిపోర్ట్ విడుదలైంది. దీనిలో ఈ విషయాలు బయటపడ్డాయి. వీటిల్లో స్వచ్ఛంద రాజీనామాలు, కంపెనీ నుంచి తొలగింపులు ఉన్నాయి. ఈ యేడాది జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మొత్తం రాజీనామాల్లో 32.7శాతం మహిళలే ఉన్నట్లు తేలింది. గతేడాది 31శాతంతో పోలిస్తే ఇది స్వల్పంగా పెరిగింది. నల్లజాతీయుల రాజీనామాలు 8.7శాతం నుంచి 10శాతానికి, లాటినిక్స్ 8శాతం నుంచి 9.8శాతంకు పెరిగినట్లు తేలింది. ప్రత్యర్థి సంస్థలు తమ ఉద్యోగులను లాక్కోవడం, ఆన్‌లైన్ రిటైల్ వ్యాపారంలోకి మారడం వంటి కారణాలుగా భావిస్తోంది. ప్రాతినిధ్యం లేని వివిధ వర్గాల ప్రజలను నియమించుకోవడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తుందని సంస్థ డైవర్సిటీ అధికారి లిండ్సే రే మైక్‌ఇంటైర్ వెల్లడించారు. అలా నియమించుకొన్న వారిని మెంటార్లను ఏర్పాటు చేసి కెరీర్ ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. అప్పుడే వారు నమ్మకముంచి మైక్రోసాఫ్ట్‌లో కొనసాగుతారన్నారు. ఇప్పటికే క్లౌడ్ రంగంలో సంస్థ వేగంగా అభివృద్ధి చెందుతుండడంతో ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో విస్తరిస్తోంది. దీంతో వివిధ వర్గాల ప్రజలను నియమించుకొనే అవకాశం లభిస్తోందని లిండ్సే పేర్కొన్నారు. ఉద్యోగుల్లో వైవిధ్యం సంస్థ చేపట్టే కృత్రిమ మేధ ప్రాజెక్టులకు చాలా ముఖ్యం. వీటిని జాతి,లింగవివక్ష లేకుండా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది. అతి తక్కువ కంపెనీలు మాత్రమే ఉద్యోగుల జాతి, లింగ గణాంకాలను బహిర్గతం చేస్తాయి.




# మేకర్ ఎన్వీడియాతో రిలయన్స్ ఇండస్ట్రీస్ డీల్

**ముంబై, అక్టోబరు 24:** రిలయన్స్-ఎన్వీడియా కలిసి దేశంలో ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించడానికి భాగస్వామ్యం కలిగి ఉన్నాయని ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్ ప్రకటించారు. ప్రస్తుతం ఏఐ అభివృద్ధిలో అతిపెద్ద చిప్ తయారీదారుల్లో ఒకటిగా ఉన్న ఎన్వీడియా కీలక ఆటగాడిగా మారిన విషయం విదితమే. అత్యధిక జనాభా కలిగి, అధిక సంఖ్యలో కంప్యూటర్ ఇంజినీర్లను కలిగి ఉండడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశంగా హువాంగ్ అంబానీతో అన్నారు. దీనికోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో భాగస్వామిగా మారడం తనకు గౌరవంగా, విశేషంగా అందని ఎన్వీడియా సిఇఒ పేర్కొన్నారు. ముంబైలో జెన్సన్ హువాంగ్‌తో సంభాషణ సందర్భంగా ఈ విషయం బయటకు వెల్లడైంది. యుఎస్, చైనాతో పాటు, భారతదేశంలో ఉత్తమ డిజిటల్ కనెక్టివిటీ మౌలిక సదుపాయాలు ఉన్నాయని ముఖేష్ పేర్కొన్నారు. టెలికం రంగంలో జియో సేవల మాదిరిగానే ఎన్వీడియాతో భాగస్వామ్యం ద్వారా క్వాలిటీతో కూడిన ఏఐ ఇన్‌ఫ్రా అందుబాటులోకి తీసుకురాగలమని అంబానీ బలమైన నమ్మకాన్ని ప్రదర్శించారు. దీనికి ముందు సెప్టెంబరు 2023లో రిలయన్స్-ఎన్వీడియా భారతదేశంలో ఏఐ సూపర్ కంప్యూటర్‌లను అభివృద్ధి చేస్తామని ప్రకటించాయి. దాని భాషలపై శిక్షణ పొందిన పెద్ద భాషా నమూనాలను నిర్మిస్తామని చెప్పాయి. అయితే తర్వాతి కాలంలో టాటా గ్రూప్‌తో ఇదే విధమైన భాగస్వామ్యాన్ని చిప్ మేకర్ ఆవిష్కరించింది. అయితే ఎన్వీడియా దేశీయంగా టెక్ మహీంద్రా వంటి ఇతర భారతీయ సంస్థలతో కూడా ఒప్పం దాలను కుదుర్చుకుంది. ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో కస్టమర్‌సేవలను అందించేందుకు, ఆరోగ్య రంగంలో వైద్య, పేషెంట్ కేర్ సేవలను అందించడానికి ఏఐని వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. దీనికి ముందు కొన్ని నెలల కిందట రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత అంబానీ జియో బ్రెయిన్,ఏఐ టూల్స్ గురించి వార్షిక సర్వసభ్య సమావేశంలో స్టేక్ హోల్డర్లకు వెల్లడించిన విషయం విదితమే. తాజా పరిణామాలతో రానున్న రోజుల్లో రిలయన్స్ స్టాక్ లాభపడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాలు అంచనాలను అందుకోలేకపోవడంతో వరుస నష్టాలతో ట్రేడవుతున్న సూచీలు, గురువారం కూడా స్వల్ప నష్టాలతో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 80,098.30 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమై చివరికి 16.82 పాయింట్లు నష్టపోయి 80,065 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36 పాయింట్లు నష్టపోయి 24,399 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, ఐటిసి, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.49 డాలర్లుగా ఉండగా, బంగారం ఔన్సు 2,749 డాలర్ల వద్ద కొనసాగింది.




# భారత్ నుంచి ఏఐ ఎగుమతులు: ఎన్వీడియా సిఇఒ

**ముంబై, అక్టోబరు 24:** కంప్యూటర్ రంగంలో ప్రపంచానికి సుపరిచితమైన భారత్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయంలోనూ సత్తా చాటబోతోందని ఎన్విడియా వ్యవస్థాపకుడు, సిఇఒ జెన్సన్ హువాంగ్ అన్నారు. భవిష్యత్‌లో ప్రభావవంతమైన ఏఐ సొల్యూషన్స్‌ను ప్రపంచానికి ఎగుమతి చేయబోతోందని చెప్పారు. ఈ మేరకు ముంబైలో నిర్వహించిన ఎన్విడియా ఏఐ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. భారత్‌లో తమ ఎకోసిస్టమ్ విస్తరణకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కంప్యూటర్ రంగంలో ప్రపంచానికి భారత్ చాలా సుపరిచితమని, ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఎగుమతులకు హబ్‌గా ఉందని కొనియాడారు. భవిష్యత్‌లో ఏఐ ఎగుమతుల్లోనూ లీడర్‌గా మారనుందని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ తరహాలోనే ఏఐని భారత్ ప్రపంచదేశాలకు ఎగుమతి చేయనుందన్నారు. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అడ్డాగా ఉన్న భారత్, ఏఐ అభివృద్ధి సరఫరాలో పవర్‌హౌస్‌గా మారనుందని చెప్పారు. భవిష్యత్‌లో ప్రతి వ్యక్తికీ ఓ ఏఐ కో-పైలట్లు ఉండబోతున్నాయని చెప్పారు. ఏఐ వల్ల ఉద్యోగాలు హరించుకుపోతాయన్న ఆందోళనల పైనా హువాంగ్ స్పందించారు. ఏఐ పూర్తిగా ఉద్యోగాలు తుడిచిపెట్టబోదని, దాని స్వరూపాన్ని మారుస్తుందని పేర్కొన్నారు. వ్యక్తి కంటే ఏఐ మెరుగ్గా పని చేయగలదని భావించినప్పుడు మాత్రమే ఆ ఉద్యోగం పోతుందని చెప్పారు. భారత్‌లో ఏఐ మౌలిక సదుపాయాల కల్పనకు రిలయన్స్‌తో ఎన్వీడియా భాగస్వామ్యం కుదుర్చుకుంటున్నట్లు ఆ కంపెనీ సిఇఒ హువాంగ్ ప్రకటించారు. సమ్మిట్‌లో భాగంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీతో భేటీ అయిన సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ భాగస్వామ్యం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు ముఖేష్ అంబానీ పేర్కొన్నారు. అమెరికా, చైనా తర్వాత పెద్ద డిజిటల్ కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారత్ కలిగి ఉందని ముఖేష్ పేర్కొన్నారు. ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్‌ను బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ కలిశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మార్షల్ ఆర్ట్స్ వంటి విషయాల గురించి చర్చించుకున్నారు. ఈ విషయాన్ని తెలియచేస్తూ అక్షయ్ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



# పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి చీఫ్ డుమ్మా

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబి చీఫ్ మాధబి పురీ బచ్ డుమ్మా కొట్టారు. దేశంలోని నియంత్రణ సంస్థల పనితీరును సమీక్షించేందుకు సెబి చీఫ్‌కు పార్లమెంటరీ కమిటీ (పిఎసి) సమన్లు జారీ చేసిన విషయం విదితమే. దీంతో అక్టోబరు 24 గురువారం ఆమె కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల రీత్యా తాను హాజరుకాలేనని కమిటీకి తెలియచేశారు. దీంతో రివ్యూ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సెబి చీఫ్ గైర్హాజరుపై ప్యానెల్‌కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ స్పందించారు. 'మొదటి కమిటీ సమావేశంలో రెగ్యులేటరీ పనితీరుపై సమీక్షించాలని భావించాం. మీటింగ్ కోసం సంబంధిత వ్యక్తులకు నోటీసులు పంపాం. వారు సమావేశం నుంచి మినహాయింపు కోరారు. కానీ మేం దాన్ని తిరస్కరించాం. ఆ తర్వాత తాను, తన బృందంతో కలిసి మీటింగ్‌కు హాజరవుతామని తెలిపారు. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల వల్ల ఆమె ఢిల్లీకి వచ్చే పరిస్థితి లేదని గురువారం ఉదయం 9:30 గంటలకు మాకు సమాచారం అందింది. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని సమావేశాన్ని వాయిదా వేశాం' అని తెలిపారు. బచ్‌కు పిఏసి కమిటీ సమన్లు పంపడం ఇది రెండోసారి.




## వాణిజ్యం

### చైనా వస్తువుల దిగుమతులకు చెక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** కేంద్ర ప్రభుత్వం తాజాగా చైనా నుంచి దిగుమతయ్యే ఐదు వస్తువులపై ఐదేళ్లపాటు అమలయ్యేలా యాంటీ డంపింగ్ డ్యూటీకి తెరతీసింది. వీటిలో గ్లాస్ మిర్రర్, సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట్ ఫిల్మ్ తదితరాలున్నాయి. తద్వారా పొరుగు దేశం నుంచి భారీగా దిగుమతవుతున్న వస్తువులకు చెక్ పెట్టింది. దీంతో చౌక దిగుమతుల నుంచి దేశీయ తయారీదారులకు రక్షణ లభించనుంది. యాంటీడంపింగ్ డ్యూటీ విధించిన చైనా వస్తువుల జాబితాలో ఐసోప్రొపిల్ ఆల్కహాల్, సల్ఫర్ బ్లాక్, సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట ఫిల్మ్, థెర్మోప్లాస్టిక్ పాలీయురెథేన్, అన్‌ఫ్రేమ్డ్ గ్లాస్ మిర్రర్ చేరాయి. సాధారణ ధరల కంటే తక్కువ ధరల్లో ఈ వస్తువులు చైనా నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్నాయి. రెవెన్యూ శాఖ, పరోక్ష పన్నులు, కస్టమ్స్ సెంట్రల్ బోర్డ్ విడిగా జారీ చేసిన ఐదు నోటిఫికేషన్ల ద్వారా డ్యూటీలు ఐదేళ్లపాటు అమల్లో ఉంటాయని వెల్లడించింది. మెడికల్, పారిశ్రామిక అవసరాలకు వినియోగించే ఐసోప్రొపిల్ ఆల్కహాల్‌పై టన్నుకి 82 డాలర్ల నుంచి 217 డాలర్ల మధ్య వివిధ కంపెనీలపై సుంకాన్ని విధించింది. చర్మంపై యాంటీసెప్టిక్, హ్యాండ్ శానిటైజర్ గానూ ఈ ప్రొడక్ట్ వినియోగమవుతోంది. టెక్స్‌టైల్ డయింగ్, పేపర్, లెదర్ తయారీలో వినియోగించే సల్ఫర్‌బ్లాక్‌పై టన్నుకి 389 డాలర్ల సుంకాన్ని ప్రకటించింది. ఈ బాటలో ఆటోమోటివ్, మెడికల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో వినియోగించే థెర్మోప్లాస్టిక్ పాలీయురెథేన్‌పై కేజీకి 0.93 డాలర్ల నుంచి 1.58 డాలర్లు, ప్యాకేజింగ్ మెటీరియల్‌గా వినియోగించే సెల్‌ఫోన్ ట్రాన్స్‌పరెంట్ ఫిల్మ్‌పై కేజీకి 1.34 డాలర్లు చొప్పున డ్యూటీ విధించింది. అన్‌ఫ్రేమ్డ్ గ్లాస్ మిర్రర్‌లపై టన్నుకి 234 డాలర్ల యాంటీ డంపింగ్ సుంకాన్ని ప్రకటించింది. వాణిజ్య శాఖ పరిశోధన విభాగం డిజిటిఆర్ సూచనల మేరకు ప్రభుత్వం తాజా చర్యలను చేపట్టింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.